RNI No. APTEL/2006/17880 www.bharathasakthi.com



# భారత శక్తి ®

తెలుగు దినపత్రిక
VOICE OF INDIAN
Published from Hyderabad, Kadapa, Guntur, Kurnool, Khammam, Vijayawada & Warangal



సంపుటి: 20 సంచిక:7 హైదరాబాద్, శనివారం, 14 జూన్ 2025 పేజీలు: 12 వెల: 1.00

## ఎయిరిండియా విమాన ప్రమాదం..
# ఘటనాస్థలాన్ని పరిశీలించిన ప్రధాని మోదీ

అహ్మదాబాద్ నుంచి లండన్‌కు బయలుదేరిన ఎయిరిండియా (విమానం గురువారం ఘోర ప్రమాదానికి గురైన



సంగతి తెలిసిందే (. టేకాఫ్ అయిన కొన్ని నిమిషాలకే ఆ విమానం కుప్పకూలింది. ఈ ఘటనలో మొత్తం 265 మంది ప్రాణాలు కోల్పోయారు. ఈ ప్రమాదంపై తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేసిన ప్రధానమంత్రి నరేంద్రమోదీ శుక్రవారం అహ్మదాబాద్ చేరుకున్నారు. ఘటనాస్థలానికి వెళ్లి అక్కడి పరిస్థితిని పరిశీలించారు. ప్రమాద వివరాలను అధికారుల నుంచి అడిగి తెలుసుకున్నారు.



అక్కడి నుంచి నేరుగా అహ్మదాబాద్ సివిల్ ఆసుపత్రికి చేరుకున్నారు. ప్రమాదం నుంచి ప్రాణాలతో బయటపడిన ఏకైక విమాన ప్రయాణికుడు విశ్వాస్ కుమార్‌ను ప్రధాని పరామర్శించారు. గాయపడిన ఇతర మెడికోలతోనూ మోదీ మాట్లాడి ధైర్యం చెప్పారు. ఆయన వెంట గుజరాత్ సీఎం భూపేంద్ర పటేల్, కేంద్ర పౌరవిమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు, రాష్ట్ర హోంమంత్రి హర్ష్ సంఘవి తదితరులు ఉన్నారు.

అనంతరం ఈ ప్రమాదంపై మోదీ స్పందించారు. ఇది ఊహించని పెను విషాదమని, బాధిత కుటుంబాల బాధను తాను అర్థం చేసుకోగలననంటూ విచారం వ్యక్తం చేశారు. ఆప్తులను కోల్పోయిన బాధ దీర్ఘకాలం ఉంటుందని, ఆ వేదనను మాటల్లోనే చెప్పలేమని అన్నారు. ఈ విషాద సమయంలో తన ఆలోచనంతా బాధిత కుటుంబాల గురించేనని తెలిపారు. ఘటనాస్థలాన్ని పరిశీలించిన తర్వాత మోదీ అహ్మదాబాద్ ఎయిర్‌పోర్టులో ప్రమాదంపై సమీక్ష నిర్వహించారు.

ఘటనాస్థలానికి ఎయిరిండియా ఎండీ..

మరోవైపు ఎయిరిండియా ఎండీ, సీఈఓ క్యాంప్‌బెల్ విల్సన్ కూడా ప్రమాదం జరిగిన ప్రాంతానికి వెళ్లి ఘటన జరిగిన తీరును పరిశీలించారు. ఆసుపత్రిలో క్షతగాత్రులను పరామర్శించారు. బ్రిటిష్ హైకమిషన్ అధికారులు కూడా నేడు అహ్మదాబాద్‌కు చేరుకున్నారు. ప్రమాద స్థలంలో సహాయక చర్యలు కొనసాగుతున్నాయి. జాగిలాల సాయంతో మృతదేహాల కోసం శిథిలాల కింద గాలిస్తున్నారు.

ఈ ప్రమాద సమయంలో విమానంలో మొత్తం 242 మంది ప్రయాణికులు, సిబ్బంది ఉన్నారు. వీరిలో 241 మంది ప్రాణాలు కోల్పోయారు. ఒకే ఒక్క ప్రయాణికుడు మృత్యుంజయుడిగా బయటపడ్డారు. గుజరాత్ మాజీ సీఎం, భాజపా నేత విజయ్ రూపాణీ కూడా ఈ ప్రమాదంలో మృతి చెందారు. ఇక, ఈ విమానం బీజే వైద్య కళాశాల మెడికోల వసతి గృహ సముదాయంపై కూలిన సంగతి తెలిసిందే. దీంతో అందులోని 24 మంది మృత్యువాత పడ్డారు. విమానంలో 169 మంది భారత పౌరులు కాగా.. 53 మంది బ్రిటన్‌వాసులు, ఇతర విదేశీయులు ఉన్నారు.

## కేటీఆర్‌కు మరోసారి ఏసీబీ నోటీసులు.. స్పందించిన ఎమ్మెల్సీ కవిత



హైదరాబాద్: ఫార్ములా–ఈ కేసులో మాజీ మంత్రి కేటీఆర్‌కు ఏసీబీ అధికారులు మరోసారి నోటీసులు జారీ చేయడాన్ని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ కవిత ఖండించారు. "రాజకీయ కక్ష సాధింపులో భాగంగానే మా వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌కు నోటీసులు ఇచ్చారు. కాంగ్రెస్ సర్కార్ మళ్లీ నోటీసులు జారీ చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నాం. మీరు ఎన్ని కుట్రలు పన్నినా మీ వైఫల్యాలను ప్రజా క్షేత్రంలో ఎండగడతాం" అని పేర్కొన్నారు.ఫార్ములా ఈ కేసులో ఈనెల 16న విచారణకు రావాలని అవినీతి నిరోధక శాఖ(ఏసీబీ) మరోసారి కేటీఆర్‌కు నోటీసులు జారీ చేసింది. మే 26నే ఈ కేసులో విచారణకు హాజరు కావాలని గతంలో ఏసీబీ నోటీసులు ఇచ్చింది. విదేశీ పర్యటన షెడ్యూల్ ఉందని.. తిరిగి వచ్చాక హాజరవుతానని కేటీఆర్ సమాధానం ఇచ్చారు.

## ఎయిర్ ఇండియా క్రాష్ గురించి
# టాటా సన్స్ చైర్మన్ కీలక హామీ

%అహ్మదాబాద్: ఎయిర్ ఇండియా విమాన ప్రమాదం గురించి టాటా సన్స్ చైర్మన్ ఎన్.చంద్రశేఖరన్ మరోసారి స్పందించారు. టాటా గ్రూప్ చరిత్రలో ఇది అత్యంత అంధకారమైన రోజుల్లో ఒకటని అభిప్రాయం వ్యక్తం చేశారు. శుక్రవారం నాడు




ఉద్యోగులకు పంపిన భావోద్వేగమైన లేఖలో, చంద్రశేఖరన్ తన బాధను వ్యక్తం చేశారు. ఈ ఘటనతో తాము షాక్‌లో ఉన్నామని, ప్రాణాలు కోల్పోయిన వారి కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.

%ఇప్పటికే విచారణ బృందాలు..

దీంతోపాటు ఈ ఘటనపై తాము పూర్తి పారదర్శకంగా ఉంటామని హామీ ఇచ్చారు. ప్రస్తుతం మాటలతో సాంత్వన ఇవ్వలేమని, కానీ ఈ ప్రమాదంలో మరణించిన, గాయపడిన వారి కుటుంబాలకు అండగా ఉంటామని లేఖలో పేర్కొన్నారు. చంద్రశేఖరన్ తన సందేశంలో ఏమి తప్పు జరిగిందో అర్థం చేసుకోవడానికి ప్రయత్నాలు జరుగుతున్నాయని చెప్పారు. భారతదేశం, యునైటెడ్ కింగ్‌డమ్, యునైటెడ్ స్టేట్స్ నుంచి విచారణా బృందాలు అహ్మదాబాద్‌కు చేరుకున్నాయన్నారు. ఈ క్రమంలో టాటా గ్రూప్ పూర్తి సహకారం వారికి అందిస్తుందని ఆయన వెల్లడించారు.

శిక్షణ పొందిన వారే

మేము వాస్తవాలను నిర్ధారించిన తర్వాత, ఈ దుర్ఘటన ఎలా జరిగిందో పారదర్శకంగా చెబుతామని ఆయన తెలిపారు. ఈ క్రమంలో ఊహాగానాల విషయంలో సహనం వహించాలని కోరారు. ఒక సాధారణ విమానం ఎందుకు ఇంత పెద్ద విపత్తుగా మారిందో తెలుసుకోవడానికి శిక్షణ పొందిన పరిశోధకులే నిర్ణయించగలరని పేర్కొన్నారు. ఎయిర్ ఇండియా.. టాటా గ్రూప్‌నకు చెందింది. ఈ విమానయానాన్ని 2022 జనవరి 27న అధికారికంగా టాటా గ్రూప్ స్వాధీనం చేసుకుంది. ఇది 69 సంవత్సరాల తర్వాత జరిగింది. ఎయిర్ ఇండియా 1932లో %జే=ఆ% టాటాచే స్థాపించబడింది.

ప్రమాదం ఇలా..

అహ్మదాబాద్ నుంచి లండన్‌కు వెళ్లే బోయింగ్ 787 డ్రీమ్‌లైనర్ జూన్ 12న మధ్యాహ్నం సర్దార్ వల్లభాయ్ పటేల్ అంతర్జాతీయ విమానాశ్రయం నుంచి టేకాఫ్ అయిన వెంటనే క్రాష్ అయింది. ఈ ప్రమాదంలో 242 మందిలో 241 మంది ప్రాణాలు కోల్పోయారు. అందులో 12 సిబ్బంది ఉన్నారు. టాటా గ్రూప్, ఇప్పటికే ఈ ప్రమాదంలో ప్రాణాలు కోల్పోయిన ప్రతి వ్యక్తి కుటుంబానికి రూ.1 కోటి పరిహారం ప్రకటించింది.

# సీఎం రేవంత్‌రెడ్డికి కేటీఆర్ సవాల్.!



ఫార్ములా–ఇ కేసులో తెలంగాణ ఏసీబీ నోటీసులివ్వడంపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ స్పందించారు. ఫార్ములా–ఇ కేసులో సోమవారం ఉదయం 10 గంటలకు 'దర్యాప్తు'కు హాజరవుతానన్నారు. 44 కోట్ల రూపాయలు బ్యాంకు నుండి బ్యాంకుకు బదిలీ చేయబడ్డాయని, చట్టాన్ని గౌరవించే పౌరుడిగా తాను విచారణకు హాజరవుతానని కేటీఆర్ అన్నారు. %ూజదీ% అధికారులకు పూర్తిగా సహకరిస్తానని చెప్పారు. 'నేను నగదు బ్యాగ్‌లతో దొరకిన దొంగను కాదు..

నాతో పాటు న్యాయమూర్తి, మీడియా సమక్షంలో 'లై డిటెక్టర్' పరీక్షలో పాల్గొనే ధైర్యం రేవంత్‌కు ఉందా? అంటూ సవాల్ విసిరారు కేటీఆర్. పదేపదే విచారణలతో ప్రజా డబ్బును ఎందుకు వృధా చేస్తారు? అంటూ తన సోషల్ మీడియా ఎక్స్ ఖాతాలో ప్రశ్నించారు. కాగా, మాజీ మంత్రి కేటీఆర్‌కు ఏసీబీ నోటీసులు ఇచ్చిన సంగతి తెలిసిందే. ఫార్ములా ఈ రేసు కేసుకు సంబంధించి ఈనెల 16న (సోమవారం) ఉదయం పది గంటలకు విచారణకు హాజరుకావాల్సిందిగా ఏసీబీ నోటీసుల్లో పేర్కొంది. అయితే ఈ కేసుకు సంబంధించి గత నెల మే 28న విచారణకు హాజరుకావాల్సిందిగా మే 26వ తేదీన కేటీఆర్‌కు ఏసీబీ నోటీసులు పంపింది. అయితే ఆ సమయంలో కేటీఆర్ అమెరికా పర్యటనలో ఉన్నారు. ఈ నేపథ్యంలో విదేశీ పర్యటన ముగిసిన తర్వాత విచారణకు హాజరవుతానని ఏసీబీకి మాజీ మంత్రి సమాచారం ఇచ్చారు. దానికి అంగీకారం తెలిపిన ఏసీబీ.. తాజాగా మరోసారి కేటీఆర్‌కు నోటీసులు జారీ చేసింది.

కాగా.. ఫార్ములా ఈ రేస్ కేసుకు సంబంధించి గతంలో ఒకసారి కేటీఆర్ ఏసీబీ, ఈడీ ముందు విచారణకు హాజరైన విషయం తెలిసిందే. జనవరి 6న లాయర్లతో కలిసి ఏసీబీ విచారణకు వెళ్లిన కేటీఆర్‌ను అధికారులు అనుమతించకపోవడం తిరిగి వెళ్లిపోయారు. తిరిగి మరోసారి జనవరి 8న ఏసీబీ విచారణ హాజరయ్యారు. దీంతో దాదాపు 7 గంటల పాటు ఆయనను ఏసీబీ విచారించింది. జనవరి 9న మరోసారి విచారణకు పిలవగా.. కేటీఆర్ సమయం కోరారు. ఇంకా ఈ కేసులో మున్సిపల్ శాఖ కార్యదర్శి అర్వింద్ కుమార్, హెచ్ఎండీఏ మాజీ చీఫ్ ఇంజనీర్ బీఎల్ఎన్ రెడ్డిలను ఏసీబీ విచారించింది.

కేసీఆర్ సర్కారు హయాంలో హైదరాబాద్ వేదికగా ఫార్ములా ఈ రేస్ నిర్వహించారు. అయితే ఇందులో రూ.55 కోట్లు దుర్వినియోగం జరిగినట్లు ఏసీబీ కేసు నమోదు చేసింది. ఈ కేసులో ముగ్గురు పేర్లను ఏసీబీ ఎఫ్ఐఆర్‌లో నమోదు చేసింది. ఏ1గా మాజీ మంత్రి కేటీఆర్, ఏ2గా సీనియర్ ఐఏఎస్ అధికారి అర్వింద్ కుమార్, ఏ3గా హెచ్ఎండీఏ మాజీ ఇంజినీర్ బీఎల్ఎన్ రెడ్డిల పేర్లను ఎఫ్ఐఆర్‌లో చేర్చింది ఏసీబీ. ఆ తరువాత జనవరిలో ముగ్గురిని వివిధ తేదీల్లో విచారించిన ఏసీబీ.. ఫార్ములా ఈ రేస్ కేసుకు సంబంధించి కొంత సమాచారాన్ని సేకరించింది. మరోసారి విచారణకు హాజరుకావాల్సి ఉంటుందని కూడా ఏసీబీ చెప్పింది. అలాగే గ్రీన్‌కో ఏస్ నెక్స్ట్‌జెన్ ఎండీ చలమలశెట్టి అనిల్‌కుమార్‌కు కూడా ప్రశ్నించింది. అయితే వీరి ముగ్గురిని విచారించి మూడు నెలలు గడిచిపోయింది కూడా. ఇప్పుడు తాజాగా రెండో సారి కేటీఆర్‌ను విచారించాలని ఏసీబీ నిర్ణయించింది.

# గ్రేటర్ హైదరాబాద్‌లో పలు ప్రాంతాల్లో భారీ వర్షం.. లోతట్టు ప్రాంతాలు జలమయం

హైదరాబాద్: భాగ్యనగరంలో వర్షం దంచికొడుతోంది. గ్రేటర్ హైదరాబాద్‌లోని పలు ప్రాంతాల్లో భారీ వర్షం ( కురుస్తోంది. వాన పడుతుండటంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. భాగ్యనగరంలోని నాంపల్లి, లక్డీకపూల్, ఖైరతాబాద్, పంజాగుట్ట, ట్యాంక్‌బండ్, హిమాయత్‌నగర్, నారాయణగూడ, ముషీరాబాద్,



ఆర్టీసీ క్రాస్ రోడ్, అబిడ్స్, కోటి, గోషామహల్, చార్మినార్, మలక్‌పేట్, చాదర్ ఘాట్‌లలో కుండపోతగా వర్షం పడుతోంది. వర్షం ధాటికి లోతట్టు ప్రాంతాలు జలమయమవడంతో పాటు డ్రైనేజీలు పొంగిపొర్లుతున్నాయి. ఉరుములు, మెరుపులతో కూడిన వాన కురుస్తోండటంతో ప్రజలు ఇళ్లల్లో నుంచి బయటకు రాలేకపోతున్నారు. కాలనీలను వర్షపు నీరు ముంచెత్తడంతో స్థానికులు అవస్థలు పడుతున్నారు. హైదరాబాద్ నగరంలో ఒక్కసారిగా భారీ వర్షం కురుస్తోండటంతో ప్రజల కార్యకలాపాలు నిలిచిపోయాయి.

పలు ప్రాంతాల్లో ట్రాఫిక్ జాం నెలకొంది. ఈదురు గాలులతో చెట్ల కొమ్మలు విరిగి పడ్డాయి. చాలా కాలనీల్లో కరెంట్ సరఫరా నిలిచిపోవడంతో అంధకారం నెలకొంది. వర్షం కురుస్తోండటంతో జీహెచ్ఎంసీ అధికారులు సహాయక చర్యలు చేపట్టారు. హైదరాబాద్ , మేడ్చల్, మల్కాజిగిరి, రంగారెడ్డి జిల్లాల్లో నిన్న(గురువారం) పడిన వర్షానికి అధికారులు ఆరెంజ్ అలర్ట్ జారీ చేశారు. ఉరుములు మెరుపులతో పాటు ఈదురుగాలులు గంటకు 40 నుంచి 60 కిలోమీటర్ల వేగంతో వీచే అవకాశం ఉందని వాతావరణ శాఖ అధికారులు తెలిపారు. పిడుగులు పడే అవకాశం ఉందంటూ వాతావరణ శాఖ హెచ్చరిక జారీ చేసింది. జీహెచ్ఎంసీ మన్సూన్ ఎమర్జెన్సీ టీమ్స్‌తో పాటు డీఆర్ఎఫ్ బృందాలను ప్రభుత్వం అప్రమత్తం చేసింది.

# దొరికిన బ్లాక్ బాక్స్.. విమాన ప్రమాదానికి కారణం అదేనా..?

అహ్మదాబాద్: ఎయిర్ ఇండియా బోయింగ్ 787-8 విమానం ఘోర ప్రమాద ఘటనలో కీలక పరిణామం చోటుచేసుకుంది. ప్రమాదానికి సంబంధించిన కీలక సమాచారాన్ని వెల్లడించే బ్లాక్‌బాక్స్ శుక్రవారం నాడు లభ్యమైంది. విమానం



ఢీకొట్టిన డాక్టర్స్ హాస్టల్ పైకప్పుపై ఈ బ్లాక్ బాక్స్ దొరికినట్టు ఎయిర్‌క్రాఫ్ట్ యాక్సిడెంట్ ఇన్వెస్టిగేషన్ బ్యూరో ) తెలిపింది. గుజరాత్ ప్రభుత్వానికి చెందిన 40 మంది సిబ్బంది సాయంతో ఏఏఐబీ టీమ్ జరిపిన గాలింపు చర్యల్లో ఇది దొరికింది. పేరుకే బ్లాక్ బాక్స్ కానీ మెరిసే ఆరంజ్ కలర్‌లో ఈ బాక్స్ ఉంటుంది. శిథిలాల్లోనూ, నీటిలోనూ సులభంగా దీన్ని గుర్తించే వీలుంటుంది.

విమానం వేగం, ఎంత ఎత్తులో ఎగురుతోంది, ఇంజన్ పనితీరు, కాక్‌పిట్ ఆడియో వంటి కీలక సమాచారం ఈ బ్లాక్‌బాక్స్‌లో ఉంటుంది. పైలట్లు, ఎయిర్ ట్రాఫిక్ కంట్రోల్ మధ్య సంభాషణలు రికార్డవుతాయి. ఎలాంటి విపత్తులు ఎదురైనా డేటా చెక్కుచెదరకుండా ఉండేలా బ్లాక్ బ్యాక్‌ను రూపొందిస్తారు. తీవ్ర ఉష్ణోగ్రతను, నీటిలో పడినా తట్టుకుని ఇది నిలబడుతుంది. స్టీల్, టైటానియం వంటి మెటీరియల్‌తో రూపొందిస్తారు. ప్రమాదం వాటిల్లినప్పుడు 'మేడే' అంటూ సమీపంలోని ఏటీసీకి పైలట్ సందేశం పంపుతారు. పైలట్–కోపైలట్ సంభాషణలు డిజిటల్ ఫ్లైట్ డేటా రికార్డర్‌లో నమోదవుతాయి. ఈ డీఎఫ్‌డీఆర్‌నే బ్లాక్‌బ్లాక్‌గా పిలుస్తారు.

భారత శక్తి
VOICE OF INDIAN

## అంతులేని విషాదం వెనుక.....

అహ్మదాబాద్ నుంచి లండన్ గాత్విక్ వెళుతున్న ఎయిర్ ఇండియా విమానం గురువారం మధ్యాహ్నం కుప్పకూలింది.ప్రమాదానికి గల కారణాలపై ఇప్పటివరకు అధికారికంగా ఎలాంటి ప్రకటనా రాలేదు. అయితే, విమానం టేకాఫ్ సమయంలో వింగ్ ఫ్లాప్‌లు సమస్యగా ఉండొచ్చని విమానయాన నిపుణులు చెప్పారు. విమానం దిగుతున్నట్లు, అది నేలను తాకినప్పుడు పెద్ద పేలుడు సంభవించినట్లు చూపిస్తుంది.విమానయాన నిపుణుడు జెఫ్రీ థామస్ మాట్లాడుతూ "నేను వీడియోను చూసినప్పుడు, చక్రాలు ఇంకా బయట ఉన్నాయి, కానీ ఫ్లాప్‌లు లోపలికి వెళ్లాయి" అని అన్నారు."ఇది వింతగా ఉంది. ఎందుకంటే విమానం పైకి లేవడానికి సాయం కోసం ఫ్లాప్‌లను సాధారణంగా టేకాఫ్ తర్వాత కొంత సమయం పాటు బయట ఉంచుతారు'' అని జెఫ్రీ అన్నారు.చక్రాలు సాధారణంగా 10?15 సెకన్ల తర్వాత లోపలికి వెళ్తాయి. తర్వాత 10?15 నిమిషాలలో ఫ్లాప్‌లను నెమ్మదిగా లోపలికి లాగుతారు" అని ఆయన అన్నారు.మరో నిపుణుడు టెర్రీ టోజర్ మాట్లాడుతూ "వీడియోను చూసి చెప్పడం కష్టం, కానీ ఫ్లాప్‌లు విచ్చుకుని ఉన్నట్లు కనిపించడం లేదు. విమానం సరిగ్గా టేకాఫ్ కాలేకపోవడానికి అదే కారణం కావచ్చు'' అని అన్నారు."ఫ్లాప్‌లను సరిగ్గా సెట్ చేయకపోతే, అది మానవ తప్పిదం కావచ్చు. కానీ, వీడియో దానిని నిరూపించేంత స్పష్టంగా లేదు" అని మాజీ పైలట్, బకింగ్‌హామ్‌షైర్ న్యూ యూనివర్సిటీలో సీనియర్ లెక్చరర్ అయిన మార్కో అన్నారు.లండన్‌కు టేకాఫ్ అయిన ఎయిర్ ఇండియా విమానం రెండు ఇంజిన్లు పనిచేయకపోవడంతో మేడే కాల్ చేశారు. వెంటనే అది నియంత్రణ కోల్పోయిన మెడికల్ కాలేజీ హాస్టల్ బిల్డింగ్ మీద కూలింది. ఈ ప్రమాదంలో విమానంలో ఉన్న 242 మందిలో ఒక్క ప్రయాణికులు ప్రాణాలతో బయటపడ్డాడు. మెడికల్ కాలేజీలో లంచ్ టైం కావడంతో చాలా మంది మెడికోలు తినడానికి వచ్చారు. అదే సమయంలో విమానం కూలడంతో మంటలు చెలరేగి దట్టమైన పొగ ఆ ప్రాంతాన్ని కమ్మేసింది. ఈ ప్రమాదంలో మెడికల్ కాలేజీ హాస్టల్లోని 24 మంది మెడికోలు సైతం ప్రాణాలు కోల్పోయారు. మృతుల వివరాలపై అధికారిక ప్రకటన రావాల్సి ఉంది. ప్రమాదానికి సంబంధించిన వీడియోలు, ఫోటోలు సోషల్ మీడియాలో వైరల్ అయ్యాయి.ఈ సంఘటనపై ఎయిర్ ఇండియా తీవ్ర విచారం వ్యక్తం చేసింది మరియు మృతుల కుటుంబాలకు అన్ని విధాలుగా సహాయం చేస్తామని హామీ ఇచ్చింది. అహ్మదాబాద్‌లోని సివిల్ హాస్పిటల్ పక్కన ఉన్న బిజె మెడికల్ కాలేజీ హాస్టల్‌పై విమానం కూలిపోయింది. భోజన సమయంలో ఈ సంఘటన జరిగింది, ఆ సమయంలో హాస్టల్‌లోని మెస్ ఏరియా వైద్య విద్యార్థులతో నిండి ఉంది. శిథిలాల ఫోటోలు మరియు వీడియోలు మరియు హాస్టల్‌పై ప్రమాదం యొక్క ప్రభావం సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి, ఇది దేశవ్యాప్తంగా షాక్ మరియు దుఃఖాన్ని రేకెత్తిస్తోంది.మరోవైపు విమానయాన శాఖ తన దర్యాప్తును వేగంగా ప్రారంభించింది. విమాన ప్రమాదంపై దర్యాప్తుకు రంగంలోకి ఎయిర్‌క్రాఫ్ట్ యాక్సిడెంట్ ఇన్వెస్టిగేషన్ బ్యూరో దిగింది. ఇంటర్నేషనల్ సివిల్ ఏవియేషన్ ఆర్గనైజేషన్ ప్రొటోకాల్స్ ప్రకారం ప్రమాద ఘటనపై దర్యాప్తు ప్రారంభించింది. మరోవైపు వివిధ విభాగాల్లోని నిపుణులతో హై-లెవెల్ కమిటీ ఏర్పాటు చేసింది. భవిష్యత్తులో ఇలాంటి ప్రమాదాలు జరగకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై కమిటీ అధ్యయనం చేయనుంది.అహ్మదాబాద్ విమాన ప్రమాదంపై దర్యాప్తులో సహాయం చేయడానికి యూకే నుంచి అధికారులు భారత్ వస్తున్నారు.ఇండియాలోని ఎయిర్‌క్రాఫ్ట్ యాక్సిడెంట్ ఇన్వెస్టిగేషన్ బ్యూరోకు సాయం చేయడానికి సిద్ధమని తాము అధికారికంగా చెప్పినట్లు యూకే ఎయిర్ యాక్సిడెంట్స్ ఇన్వెస్టిగేషన్ బ్రాంచ్ తెలిపింది.విమానంలో బ్రిటిష్ పౌరులు ఉన్నందున, యూకే బృందానికి దర్యాప్తులో నిపుణుల హోదా ఇవ్వనున్నారు."మేం నిపుణుల బృందాన్ని ఇండియాకు పంపుతున్నాం. ఈ విషాద సమయంలో ఈ ఘటనతో ప్రభావితమైన ప్రతి ఒక్కరి గురించి వేం బాధపడుతున్నాం" అని ఏఏఐబీ తెలిపిందిఅమెరికా దర్యాప్తు అధికారులు కూడా భారత్ రానున్నారు.యూఎస్ బృందానికి నాయకత్వం వహించనున్నట్లు, క్రాష్ దర్యాప్తుకు సహాయం చేయనున్నట్లు నేషనల్ ట్రాన్స్‌పోర్టేషన్ సేఫ్టీ బోర్డ్ (ఎన్‌టీఎస్‌బీ) ఎక్స్‌లో తెలిపింది.ఇంటర్నేషనల్ సివిల్ ఏవియేషన్ ఆర్గనైజేషన్ (ఐసీఏవో) అంతర్జాతీయ ప్రోటోకాల్‌లకు అనుగుణంగా భారత ప్రభుత్వం అవసరమైన సమాచారాన్ని అందిస్తుందని పేర్కొంది.కూలిపోయిన విమానం బోయింగ్ 787-8 డ్రీమ్‌లైనర్. ఇది అమెరికాలో తయారైంది. మరో వైపు ఈ ప్రమాదం 37 సంవత్సరాల క్రితం జరిగిన విమాన ప్రమాద జ్ఞాపకాలను తిరిగి తెచ్చింది. ఆ ప్రమాదంలో మొత్తం 137 మంది మరణించారు. ఈ ప్రమాదంలో బోయింగ్ 737-200 విమానం వాతావరణ పరిస్థితులు సరిగా లేకపోవడం వల్ల కూలిపోయింది. ఈ ప్రమాదంలో, విమానం నోబుల్ నగర్‌లోని ఒక పొలంలో కూలిపోయింది. ఈ ప్రమాదం భారత చరిత్రలో అత్యంత దారుణమైన విమాన ప్రమాదంగా భావిస్తారు.అది 1988 సంవత్సరం. నవంబర్ 19న, బోయింగ్ 737-200 విమానం అహ్మదాబాద్ విమానాశ్రయంలో ల్యాండ్ కావడానికి ప్రయత్నిస్తోంది. ఈ సమయంలో, వాతావరణం సరిగా లేకపోవడటం వల్ల, విమానం ల్యాండింగ్‌లో ఇబ్బందిని ఎదుర్కొంది. ఈ సమయంలో, ల్యాండ్ కావడానికి ప్రయత్నిస్తుండగా, విమానం విమానాశ్రయానికి సమీపంలోని నోబుల్ నగర్ సమీపంలోని వరి పొలంలో పడిపోయింది. ఇక్కడ విమానం నేలను ఢీకొట్టి కూలిపోయింది. ఈ ప్రమాదంలో, విమానంలో ఉన్న 135 మందిలో 133 మంది మరణించారు. 2 మంది ప్రాణాలతో బయటపడ్డారు. అహ్మదాబాద్ విమానాశ్రయం సమీపంలో జరిగిన ప్రమాదంలో చాలా మంది మరణించారు. ఈ ప్రమాదం 1988లో జరిగిన ప్రమాదాన్ని గుర్తు చేసింది. ఆ సంవత్సరం విమానం కూలిపోయినప్పుడు, విమానంలో 135 మంది ప్రయాణికులు ఉన్నారు. ఈ ప్రమాదంలో 133 మంది మరణించగా, అదృష్టంగా ఇద్దరు వ్యక్తులు ప్రాణాలతో బయటపడ్డారు

# షర్మిళకు సొంత పార్టీలోనే సెగ

కడప, జూన్ 13,

ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ చీఫ్ వైఎస్ షర్మిలకు సొంత పార్టీ నేతల నుంచి సెగ పుడుతుంది. వైఎస్ షర్మిల వ్యవహారశైలి నేతలకు ఎవరికీ నచ్చడం లేదు. ప్రాంతీయ పార్టీ తరహాలో జాతీయ పార్టీ అయిన కాంగ్రెస్ లోనూ అంతా తాను చెప్పినట్లే నడుచుకోవాలనుకోవడమే ఆమెకు సొంత పార్టీలో శత్రువుల సంఖ్య పెంచేలా చేస్తుంది. వైఎస్ షర్మిల కేవలం ఒక అజెండాతోనే కాంగ్రెస్ పార్టీలో చేరినట్లు స్పష్టంగా అర్థమవుతుందని నేతలు అభిప్రాయపడుతున్నారు. కేవలం జగన్ తో పాటు ఆ పార్టీ నేతలపై నిత్యం విమర్శలు చేస్తూ కాలంగడిపేస్తున్నారన్న కామెంట్స్ వినపడుతున్నాయి. కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేయడం వదిలేసి అధికారంలోని లేని పార్టీపై విమర్శలు చేయడం చూస్తుంటే కాంగ్రెస్ పార్టీ మరింత ఓటు బ్యాంకు కోల్పోయే ప్రమాదముందని ఇప్పటికే హైకమాండ్ కు ఫిర్యాదులు వెళ్లారు, అధికార పార్టీని ఏమనకుండా... వైఎస్ జగన్ అధికారంలో ఉన్నప్పుడు విమ్శలు చేస్తే ఎవరూ పట్టించుకోరు. కానీ అధికారంలో లేనప్పుడు కూడా విమర్శలు చేయడం, ప్రస్తుత ప్రభుత్వానికి అనుకూలంగా మారుతున్నట్లు కాదా? అని కాంగ్రెస్ నేతలు ప్రశ్నిస్తున్నారు. కూటమితో అధికారంలోకి వచ్చిన తెలుగుదేశం పార్టీ ఎవరితో పొత్తు పెట్టుకున్నారన్నవిషయాన్ని వైఎస్ షర్మిల గమనిస్తున్నారా? అని నిలదీస్తున్నారు. జగన్ ను ఇప్పుడు తిట్టిపోసినంత మాత్రాన ప్రయోజనం ఏముంటుందని, బీజేపీతో కలసి నడుస్తున్న టీడీపీపై విమర్శలు చేయాల్సిన పరిస్థితుల్లో కేవలం జగన్ ను ఆ పార్టీ నేతలను టార్గెట్ చేయడం వైఎస్ షర్మిల అజెండా ఏంటో స్పష్టంగా తెలుస్తుందని సీనియర్ కాంగ్రెస్ నేతలు కూడా అంటున్నారువిడుదల చేసిన మార్గదర్శకాలివే అంతంత మాత్రంగా ఉన్న... ఇప్పటికే అంతంత మాత్రంగా ఉన్న కాంగ్రెస్ ఓటు బ్యాంకు వైఎస్ షర్మిల వ్యవహారశైలితో మరింత దిగజారిపోయే అవకాశముందన్న హెచ్చరికలు చేస్తున్నారు. గతంలో రాష్ట్ర విభజన జరిగిన తర్వాత ఎందరో పీసీసీ చీఫ్ లు ఉన్నప్పటికీ ఇలా వ్యవహరించలేదని, వైఎస్ బిడ్డగా జనంలోకి వచ్చిన షర్మిల రాజకీయం చేయడం మానేసి కుటుంబ సభ్యులపై కసి తీర్చుకోవడానికి పదవిని అడ్డంపెట్టుకునేందుకు ప్రయత్నిస్తున్నారన్న విమర్శలు హస్తం పార్టీ నుంచి వినిపిస్తున్నాయి. అయితే కాంగ్రెస్ పార్టీ హైకమాండ్ కూడా ఏమీ లేని చోట ఏం చర్యలు తీసుకుంటామన్న ధోరణిలో ఉన్నారు. ఇటీవల షర్మిలపై సుంకర పద్మశ్రీ సమరాన్ని చేపట్టారు. షర్మిలకు కుటుంబ తగాదాలే తప్ప పార్టీ పట్టలేదని జిల్లాలు తిరిగి ఆరోపిస్తున్నారు.. ఏఐసీసీ మెంబర్ గా ఉన్న సుంకర పద్మశ్రీ జిల్లాల్లో పర్యటిస్తూ వైఎస్ షర్మిల కు వ్యతిరేకంగా కాంగ్రెస్ నేతలు, కార్యకర్తల నుంచి సంతకాలను కూడా సేకరిస్తున్నారు. కూటమి అందించిన స్క్రిప్టు ను చదువుతూ షర్మిల విమర్శలు చేస్తున్నారని, అధికార



పార్టీని ప్రశ్నిచకుండా ప్రతి పక్ష పార్టీని ప్రశ్నించడమేంటని సుంకర పద్మశ్రీ నిలదీస్తున్నారు. అయితే వైఎస్ షర్మిల మాత్రం వీటిని కూడా లెక్క చేసే పరిస్థితుల్లో లేరు. తాను అనుకున్నట్లుగానే పార్టీని నడపాలన్న ఉద్దేశ్యం ఆమెలో కనిపిస్తున్నట్లుంది. కాంగ్రెస్ అధినాయకత్వం కూడా పెద్దగా ఏపీ రాజకీయాలపై దృష్టి పెట్టకపోవడం, ఏపీకి ఎవరినీ పార్టీ వ్యవహారాల ఇన్ ఛార్జిని నియమించకపోవడం బట్టి చూస్తుంటే షర్మిల విషయంలో చర్యలు ఉండకపోవచ్చంటున్నారు. కానీ అదే జరిగితే పార్టీకి మరింతనష్టం చేకూరుతుందన్న విశ్లేషణలు బలంగా వినిపిస్తున్నాయి.

===============

# రైతుల అకౌంట్ లో ఏడు వేలు

విజయవాడ జూన్ 13,

రైతులకు వ్యవసాయ శాఖ మంత్రి అచ్చెన్నాయుడు శుభవార్త తెలిపారు. అన్నదాత సుఖీభవ సాయాన్ని మూడు విడతల్లో అందిస్తామని, మొదటి విడతగా రూ.7 వేలు ఈ నెల 20న రైతుల ఖాతాల్లో జమ చేస్తామని ఆయన ప్రకటించారు. అంతేకాకుండా, పొగాకు రైతులకు గిట్టుబాటు ధర కల్పించేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందని, ఈ మేరకు కంపెనీలతో ఒప్పందాలు కుదుర్చుకున్నామని తెలిపారు. గత ప్రభుత్వం రైతులకు వ్యవసాయ పరికరాలు ఇవ్వలేదని, ప్రస్తుతం కూటమి ప్రభుత్వం వాటిని అందిస్తోందని ఆయన పేర్కొన్నారు.ఆంధ్రప్రదేశ్‌లో రైతులకు ఎదురుచూస్తున్న సమయం రానే వచ్చేసింది.. అన్నదాత సుఖీభవ పథకంపై క్లారిటీ వచ్చేసింది. రైతులకు వ్యవసాయ శాఖ మంత్రి అచ్చెన్నాయుడు శుభవార్త చెప్పారు. అన్నదాత సుఖీభవ సాయాన్ని మూడు విడతల్లో ఇస్తామని.. పీఎం కిసాన్ పథకం కింద కేంద్రం ఇచ్చే రూ.2 వేలతో పాటుగా రాష్ట్రం వాటా రూ.5 వేలు కలిపి మొత్తం రూ.7 వేలు ఈ నెల 20న అన్నదాత సుఖీభవ పథకం కింద మొదటి విడతగా రైతుల ఖాతాల్లో జమ చేస్తామని చెప్పారు. మంత్రి ఏలూరు జిల్లా పెదవేగి మండలం వంగూరులో ఏరువాక పౌర్ణమి కార్యక్రమంలో పాల్గొన్నారు. గత ప్రభుత్వంలో రైతులకి వ్యవసాయ పరికరాలు ఇవ్వలేదని.. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే పరికరాలు ఇస్తున్నామన్నారు.దెందులూరు నియోజకవర్గం వంగూరులో స్థానిక శాసనసభ్యులు చింతమనేని ప్రభాకర్ గారు,ఎన్డీయే కూటమి నాయకులు, ప్రజా ప్రతినిధులతో కలిసి ఏరువాక పౌర్ణమి కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది. రైతుల సంక్షేమమమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం అడుగులు వేస్తుంది రైతులకు అత్యంత ముఖ్యమైన పౌర్ణమి ఏరువాక పౌర్ణమి. రాబోవు ఖరీఫ్ లో రైతులకు అన్ని విధాలుగా అండగా ఉంటాం. సన్న బియ్యం రకాలను ఎక్కువగా పండించాలి. కౌలు రైతులకు బ్యాంకర్ల నుండి ఇబ్బందులు రాకుండా చర్యలు చేపడుతున్నాం. వ్యవసాయంలో యాంత్రికరణ అవసరం , రాష్ట్ర ప్రభుత్వం ఆర్థికపరమైనటువంటి ఇబ్బందులను ఎదుర్కొంటుంది అయినా కూడా రైతులకు 24 గంటల్లోనే ధాన్యం కొలుగోలు డబ్బులను వేస్తున్నాం. జూన్ 20న అన్నదాత సుఖీభవ తొలి పెడుతూ డబ్బులను రైతుల ఖాతాలో వేస్తాం' అంటూ ట్వీట్ చేశారు.మంత్రి అచ్చెన్నాయుడు పెదవేగిలో కోకో, పామాయిల్ పంటలను పరిశీలించారు. రైతులు, కంపెనీల ప్రతినిధులతో మాట్లాడారు. పామాయిల్ తరహాలోనే కోకో గింజల కొనుగోలుకు ఒక విధానం తీసుకుంటామన్నారు అచ్చెన్నాయుడు. పంట నాణ్యంగా ఉంటేనే మంచి ధర వస్తుందని.. కంపెనీలు చెప్పే మాటలు ఆచరణలో ఉండటం లేదని రైతులు మంత్రికి వివరించారు. ఉద్యాన పంటలు సాగు చేసే రైతులకు రాయితీపై పరికరాలు ఇవ్వాలని ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ కోరారు. ఏలూరు మార్కెట్ యార్డులో ఏర్పాటు చేసిన 50 కిలోవాట్ల సోలార్ రూఫ్‌టాప్ ప్లాంట్‌ను మంత్రి ప్రారంభించారు.చివరి ఆకు వరకు పొగాకు కొనుగోలు చేసేందుకు ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటోందన్నారు మంత్రి అచ్చెన్నాయుడు. పొగాకు పంటకు బీమా పథకాన్ని మళ్లీ మొదలు పెట్టామన్నారు. అలాగే ప్రమాద బీమాను రూ.7 లక్షలకు పెంచామని, ప్రత్యేక నిధులతో వెంటనే పరిహారం అందేలా చూస్తామన్నారు. గ్రేడ్-ఏ రకం క్వింటాకు రూ.12 వేలు, గ్రేడ్-బీ రకం రూ.5,400 ధర నిర్ణయించామన్నారు. ఎఅ, ఏఖఎ సంస్థలతో 20 వేల మిలియన్ కిలోల పొగాకు కొనుగోలుకు ఒప్పందం కుదుర్చుకున్నామని.. మార్క్‌ఫెడ్ ద్వారా 75 మిలియన్ కిలోల పొగాకు కొనుగోలు చేస్తామన్నారు. రాష్ట్రంలో పొగాకు రైతులకు గిట్టుబాటు ధరకు కంపెనీలతో కొనుగోలు చేయించేందుకు ప్రభుత్వం కృషి చేస్తుంటే.. జగన్ విష ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. పొగాకు రైతుల మధ్య పొగ పెట్టాలని చూస్తున్నారని.. రైతులు నాణ్యమైన పంటలు పండించి మంచి ధర పొందాలన్నారు.

## రైల్వే జోన్, స్టేషన్ కు మహర్దశ

విశాఖపట్టణం, జూన్ 13, (న్యూస్ పల్స్)

విశాఖపట్నం రైల్వే స్టేషన్ రూపురేఖలు మారనున్నాయి.. స్టేషన్ పునర్నిర్మాణ పనులకు అడ్డంకులు తొలగిపోయాయి. కాంట్రాక్టర్ కోర్టు వివాదం పరిష్కారం కావడంతో లైన్ క్లియర్ అయ్యింది. రైల్వే స్టేషన్‌లో పనులు చేపట్టేందుకు కొత్త కాంట్రాక్టర్‌కు బాధ్యతలు అప్పగించగా.. అక్టోబరు నుంచి పనులు ప్రారంభించనున్నారు. 2027 మే నాటికి పనులు పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. విశాఖపట్నం రైల్వే స్టేషన్‌ను అభివృద్ధి చేయాలని 2022లో రైల్వే మంత్రిత్వ శాఖ ఈ నిర్ణయం తీసుకుంది. ఈ బాధ్యతను ఆర్ఎల్‌డీఏకు అప్పగించారు.. అదే ఏడాది జూన్‌లో బిడ్డర్లతో సమావేశం కూడా నిర్వహించారు. ఈమేరకు అభివృద్ధి ఎలా చేయాలనే దానిపై ఆర్ఎల్‌డీఏ వివరించింది. ఆ తర్వాత ఆగస్టులో రూ.456 కోట్లతో బిడ్డింగ్ ఖరారు అయ్యింది. ప్రధాని నరేంద్రమోదీ మోదు చేతుల మీదుగా నవంబరు 2న వర్చువల్‌గా శంకుస్థాపన జరిగింది.రైల్వేస్టేషన్ పనుల్ని 36 నెలల్లో పూర్తి చేయాలని భావించారు.. ఈ ఏడాది నవంబరుకు ప్రాజెక్టు పూర్తి కావాల్సి ఉంది. ఇంతలో కాంట్రాక్టర్‌కు, ఆర్ఎల్‌డీఏకు మధ్య కొన్ని సమస్యలు వచ్చాయి.. ఆ వెంటనే పంచాయితీ కోర్టుకు చేరడంతో పనులు ఆగిపోయాయి. ముంబై నుంచి వచ్చిన డీఆర్ఎం సౌరభ్ ప్రసాద్ ఈ కోర్టు కేసును పరిష్కరించడానికి ప్రయత్నించారు. ఈ క్రమంలో కొత్త కాంట్రాక్టర్‌కు బాధ్యతలు అప్పగించారు. అదనపు పనులతో కొత్త డీపీఆర్ తయారు చేసి ఢిల్లీకి పంపించారు. అక్కడ ఆమోదం ఆమోదం రాగానే అక్టోబరులో పనులు మొదలు పెట్టి 18 నెలల్లో పూర్తి చేయాలని భావిస్తున్నారు. ముందు రైల్వే స్టేషన్‌లోని ఎనిమిది ప్లాట్‌ఫారాలు పదికి పెంచాలని నిర్ణయించారు.తాజా ప్రతిపాదనల్లో వాటిని 14కి పెంచాలని నిర్ణయం తీసుకున్నారు. కొత్తగా పెంచిన ప్లాట్‌ఫారాల కోసం జ్ఞానాపురం వైపు చెట్లను తొలగించారు. విశాఖపట్నం రైల్వే స్టేషన్ పునర్నిర్మాణ పనులు 2027 మే నాటికి పూర్తయిపోతాయనే నమ్మకం ఉందన్నారు విశాఖపట్నం ఎంపీ భరత్. కొత్త కాంట్రాక్టర్ వచ్చారని.. డీపీఆర్‌కు ఆమోదం వచ్చిన వెంటనే పనులు మొదలవుతాయన్నారు. ఈ పనుల్ని వేగంగా పూర్తిచేయాలని టార్గెట్ పెట్టుకున్నామన్నారు. ఇంజనీరింగ్, ప్రొక్యూర్‌మెంట్ అండ్ కన్‌స్ట్రక్షన్ (ఈపీసీ) పద్ధతిలో ఈ కాంట్రాక్టును ఇచ్చారన్నారు భరత్.

# ఫ్లాట్లు, ప్లాట్లు కొనేవారికి జరాభద్రం

నెల్లూరు, జూన్ 13, (న్యూస్ పల్స్)

ఆంధ్రప్రదేశ్‌లో ప్లాట్లు, అపార్టుమెంట్లు కొనుగోలు చేయాలనే ఆలోచనలో ఉన్నారా.. అయితే అలాంటి వారికో ముఖ్య గమనిక. అలాంటి వారికి ఆంధ్రప్రదేశ్ రియల్ ఎస్టేట్ అండ్ రెగ్యులేటరీ అథారిటీ అధికారులు ముఖ్య సూచనలు చేశారు. ఆంధ్రప్రదేశ్ రియల్ ఎస్టేట్ అండ్ రెగ్యులేటరీ అథారిటీలో రిజిస్టర్ కాని ప్లాట్‌లు, అపార్ట్‌మెంట్‌లు కొనుగోలు చేయొద్దని సూచించారు. ఏపీ రెరా ఛైర్మన్ సురేష్ కుమార్ ఈ మేరకు కొనుగోలుదారులకు సూచించారు. ఆంధ్రప్రదేశ్ రియల్ ఎస్టేట్ రెగ్యులేటరీ అథారిటీలో నమోదు కాకుండా కస్టమర్ల నుంచి డిపాజిట్లు సేకరించడం చట్ట విరుద్ధమని స్పష్టం చేశారు.కొన్నిచోట్ల ప్రీ లాంచ్ పేరుతో కస్టమర్ల నుంచి డెవలపర్లు, బిల్డర్లు, ప్రమోటర్లు డిపాజిట్లు సేకరిస్తున్న విషయం తమ దృష్టికి వచ్చిందని ఏపీ రెరా ఛైర్మన్ సురేష్ కుమార్ తెలిపారు. ఆంధ్రప్రదేశ్ రియల్ ఎస్టేట్ అండ్ రెగ్యులేటరీ అథారిటీ అమోదం పొందకుండానే డిపాజిట్లు సేకరిస్తే చట్టపరమైన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. అలాగే ఎలాంటి బుకింగ్‌లు, ప్రకటనలు, మార్కెటింగ్ చేయకూడదని క్లారిటీ ఇచ్చారు.మరోవైపు రియల్ ఎస్టేట్ (రెగ్యులేషన్ అండ్ డెవలప్‌మెంట్) యాక్ట్, 2016 ప్రకారం.. భారత ప్రభుత్వం రియల్ ఎస్టేట్ రంగాన్ని నియంత్రించడానికి, పారదర్శకతను పెంచడానికి, కొనుగోలుదారుల హక్కులను రక్షించడానికి రియల్ ఎస్టేట్ అండ్ రెగ్యులేటరీ అథారిటీలను ఏర్పాటు చేసింది. బిల్డర్లు, డెవలపర్లు కొనుగోలుదారులను మోసం చేయకుండా, ప్రాజెక్టులను సకాలంలో పూర్తి చేసేలా పనిచేయడమే రెరా ఉద్దేశం. అలాగే రియల్ ఎస్టేట్ ప్రాజెక్టులకు సంబంధించిన ప్లాన్‌లు, అనుమతులు, టైమ్‌లైన్ వంటి సమాచారాన్ని కొనుగోలుదారులకు అందుబాటులో ఉంచడం కూడా రెరా పని.అలాగే అన్ని రియల్ ఎస్టేట్ ప్రాజెక్టులు రెరాలో నమోదు చేయడం తప్పనిసరి. దీని ద్వారా బిల్డర్లు, డెవలపర్లు చట్టవిరుద్ధంగా డిపాజిట్ల సేకరణ చేయకుండా.. మోసాలను నివారించడమే లక్ష్యంగా రెరా పనిచేస్తుంది. అలాగే ఏదైనా రియల్ ఎస్టేట్ ప్రాజెక్టులో ఆలస్యం అయినా, లేదంటే నాణ్యతాపరమైన సమస్యలు ఉన్నా, ఒప్పంద ఉల్లంఘనలపై కొనుగోలుదారులు రెరాకు ఫిర్యాదు చేయవచ్చు. ఇలాంటి ఫిర్యాదులను వేగంగా పరిష్కరించడం రెరా ఉద్దేశం. అలాగే నియమ నిబంధనలను అమలు చేసి, విశ్వసనీయతను పెంచడం ద్వారా రియల్ ఎస్టేట్ రంగాన్ని అభివృద్ధి చేసే దిశగా రెరా చర్యలు తీసుకుంటూ ఉంటుంది.అలాగే కొనుగోలుదారులకు ప్రాజెక్టు వివరాలు, రిజిస్ట్రేషన్ స్థితి, చట్టపరమైన అనుమతుల గురించి స్పష్టమైన సమాచారం అందిస్తూ ఉంటుంది. రియల్ ఎస్టేట్ రంగంలో ఒక నిర్దిష్ట ప్రమాణాన్ని నెలకొల్పడం, మార్కెట్‌లో విశ్వాసాన్ని పెంచడం రెరా ప్రధాన ఉద్దేశం.

ప్రాజెక్ట్‌ను ఖీఇఖీంలో నమోదు చేయకముందే డిపాజిట్లు తీసుకోవడం పూర్తిగా నిషేధం. ఇదే తరహాలో ప్రమోషన్, ప్రకటనలు, బుకింగ్‌లు కూడా చట్టానికి వ్యతిరేకం." ? ంఖ ఖీఇఖీం చైర్మన్, సురేష్ కుమార్

ఇదే కాకుండా, వినియోగదారుల ఫిర్యాదులను ఖీఇఖీం స్వయంగా పరిశీలించి చర్యలు తీసుకునే అధికారం కలిగి ఉంది. ఇలాంటి మోసాల నుంచి మీరు ఎలా కాపాడుకోగలరు?

1. ఖీఇఖీం వెబ్‌సైట్ (ష్ట్రబిబిజూబ:// లిలిలి.తీవతీజీ.జీజూ.ఐనీల.తిని) ద్వారా ప్రాజెక్ట్ ఖీఇఖీం నంబర్, లైసెన్స్ వివరాలు చెక్ చేయండి.

2. "ప్రి-లాంచ్" పేరుతో అడిగే డిపాజిట్లను ఎట్టి పరిస్థితుల్లోనూ చెల్లించవద్దు.

3. పత్రపూర్వక ఒప్పందాలు లేకుండా ఏ డాక్యుమెంట్‌పై సంతకం పెట్టవద్దు.

4. ఒకసారి డబ్బు ఇచ్చాక సమస్యలు వస్తే ఖీఇఖీం అధికారికంగా ఫిర్యాదు చేయండి.

వినియోగదారులకు సూచన

మీ డబ్బు, మీ భవిష్యత్తు ? అవి మీ చేతిలోనే ఉంటాయి. సొంతింటి కలను నెరవేర్చాలంటే కచ్చితంగా బాధ్యతతో నిర్ణయాలు తీసుకోవాలి. నమ్మకమైన, ఖీఇఖీంలో నమోదైన డెవలపర్లను మాత్రమే ఎంచుకోవాలి. తక్కువ ధర, ఫాన్సీ ప్రకటనలు, ప్రీ లాంచ్ ఆఫర్లకు ఆకర్షితులవ్వకండి. అది మీ గడచిన శ్రమ ఫలితాన్ని పోగొట్టే ప్రమాదం కలిగించవచ్చు.కొత్త ఇంటి కలను నెరవేర్చాలంటే ముందు అడుగు సరైనదిగా ఉండాలి. ఖీఇఖీం లాంటి చట్టాలను పట్టించుకోకుండా ముందుకు వెళ్లే నిర్ణయాలు చివరకు పశ్చాత్తాపానికి దారితీస్తాయి. కనుక, మీ ఇంటి కలకు భద్రత కలిగించేలా, చట్టబద్ధంగా ముందుకు సాగండి. ఎందుకంటే? చిన్న తప్పు? గొప్ప నష్టానికి దారి తీస్తుంది!

# అస్ట్రో శర్మిష్ట ..

హైదరాబాబ్, జూన్ 13,

అహ్మదాబాద్ ఎయిర్‌పోర్టు నుంచి 242 మందితో లండన్‌లోని గాత్విక్ ఎయిర్‌పోర్ట్‌కు బయలుదేరింది ఎయిరిండియా విమానం. మధ్యాహ్నం 1.17 నిమిషాలకు టేకాఫ్ తీసుకుని 2 నిమిషాల్లోనే మేఘానిలోని గుజ్‌సెల్ విమానాశ్రయ సమీపంలో కుప్పకూలింది. భారీ పేలుడు కారణంగా దట్టమైన పొగలు వ్యాపించాయి. గురువారం మధ్యాహ్నం సంభవించిన ఈ ఘోర విమాన దృశ్యాలు అందరి హృదయాలను కలచివేస్తున్నాయి. అయితే ఈ విమాన ప్రమాదంపై ఓ మహిళ ఆరు నెలల ముందే ట్వీట్ చేసింది. ప్రస్తుతం ఇంటర్నెట్‌లో ఆ ట్వీట్ వైరల్ అవుతోంది.ఈ ప్రమాదాన్ని 'ఆస్ట్రో షర్మిష్టా' అనే మహిళ డిసెంబర్ 29, 2024లోనే ట్వీట్ చేసింది. '2025లో ఏవియేషన్ వృద్ధి అద్భుతంగా ఉంటుంది. కాకపోతే సేఫ్టీ, సెక్యూరిటీ పరంగా ఇబ్బందులు ఉంటాయి. అలాగే, విమానం కూలింది అనే బ్రేకింగ్ వార్తలు మనల్ని కలిచి వేస్తాయి'. అని ఆ మహిళ 6 నెలలకు ముందే అంచనా వేసి చెప్పింది. అలాగే జూన్ 5, 2025న కూడా ఇదే ట్వీట్‌ను రీ-ట్వీట్ చేస్తూ.. 'ఓ విమాన ప్రమాదం జరుగుతుందని.. అది విమానయాన సంస్థను 2025లో నాశనం చేస్తుందని గట్టిగా అంచనా వేస్తున్నట్టు మళ్లీ చెప్పుకొచ్చింది'. ప్రస్తుతం ఆ మహిళ ట్వీట్లు వైరలవుతున్నాయి.

## జగన్ వర్సెస్ లోకేశ్ సోషల్ మీడియా వార్

విజయవాడ, జూన్ 13,

సీనియర్ జర్నలిస్టు కొమ్మినేని శ్రీనివాసరావును పోలీసులు అరెస్టు చేయడం పట్ల ఏపీ మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ ఓ ట్వీట్ చేశారు. సీఎం చంద్రబాబు, మంత్రి నారా లోకేశ్, ఎమ్మెల్యే బాలకృష్ణకు సంబంధించిన వీడియోలను ఆయన పోస్ట్ చేశారు. గతంలో చంద్రబాబు, బాలకృష్ణ చేసిన కామెంట్లు ఇందులో ఉన్నాయి. అలాగే, నారా లోకేశ్ పలువురు అమ్మాయిలతో దిగిన ఫొటోలను కూడా వీడియో రూపంలో జగన్ పోస్ట్ చేశారు.వైసీపీ ప్రభుత్వ హయాంలో పారదదర్శకంగా పాలన కొనసాగిందని, ఇప్పుడు చంద్రబాబు ప్రభుత్వం పూర్తిగా మోసపూరితంగా వ్యవహరిస్తోందని అన్నారు. ఏపీలో రెడ్ బుక్ పాలన నడుస్తోందని చెప్పారు. సీనియర్ జర్నలిస్ట్ కొమ్మినేని శ్రీనివాసరావుని అన్యాయంగా కేసులో ఇరికించి, అరెస్టు చేశారని తెలిపారు. కూటమి పాలనలో 188 లైంగిక దాడులు జరిగాయని అన్నారు.జగన్ ట్వీట్‌పై నారా లోకేశ్ దీటుగా స్పందించారు. జగన్ సహా వైసీపీ నేతలు చేసిన కామెంట్లకు సంబంధించిన వీడియోలను ఆయన పోస్ట్ చేశారు. మహిళలంటే ఎందుకింత ద్వేషమని ప్రశ్నించారు. తనకు కాలేజీ లైఫ్ ఉందని, జగన్‌కు జైలు జీవితం ఉందని తెలిపారు. తనకు క్లాస్‌మేట్స్ ఉన్నారని, జగన్‌కు జైల్‌మేట్స్ ఉన్నారని అన్నారు.మహిళలను గౌరవించడాన్ని తాను చిన్నప్పటినుంచు నేర్చుకున్నానని, జగన్ మాత్రం కన్న తల్లితో పాటు సొంత చెల్లిని ఇంటి నుంచి గెంటేశారని, న్యాయస్థానానికి లాగారని అన్నారు. వారిపై మీడియాతో పాటు సోషల్ మీడియాలో దుష్ప్రచారం చేయిస్తున్నారని ఆరోపించారు. ఏపీలో జగన్ ఐదేళ్ల పాలన ఒక చీకటి అధ్యాయమని విమర్శించారు.

## తెలంగాణ అభివృద్ధి చెందిన దేశాలతో పోటీపడుతుంది

హైదరాబాద్

తెలంగాణ రైజింగ్.. తెలంగాణ రాష్ట్రం ఈ దేశంలోని ఇతర రాష్ట్రాలతో కాదు ప్రపంచంలో అభివృద్ధి చెందిన దేశాలతో పోటీ పడుతుందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు అన్నారు. గురువారం ఇనిస్ట్యూట్ ఆఫ్ చార్టెడ్ అకౌంట్స్ ఇండియా(ఎఅంఎ), హైదరాబాద్ శాఖల ఆధ్వర్యంలో శిల్పకళా వేదికలో ఏర్పాటుచేసిన సీయే విద్యార్థుల జాతీయస్థాయి సదస్సులో డిప్యూటీ సీఎం ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. ఫ్యూచర్ సిటీ, మూసి పునర్జీవం, రీజినల్ రింగ్ రోడ్డు తో పాటు అనేక పరిశ్రమలకు కేంద్రంగా తెలంగాణ మారిందని అన్నారు.

ఐటీ, ఫార్మా, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, టెక్స్ టైల్ పార్క్ వంటి వాటితో అభివృద్ధిలో ప్రపంచ పటంలో సుస్థిర స్థానాన్ని ఏర్పరచుకుందని వివరించారు. శర వేగంగా అభివృద్ధి చెందుతున్న తెలంగాణ దేశవ్యాప్తంగా బయటికి వస్తున్న సీయే విద్యార్థులకు కూడా వేదికగా మీ ముందు ఉందని అన్నారు. సీయే కోర్స్ పూర్తి చేసుకుని వస్తున్న విద్యార్థులకు తెలంగాణ రాష్ట్రంలో అవకాశాలు పుష్కలంగా ఉన్నాయని భరోసా ఇచ్చారు.

భారతదేశ ఆర్థిక, ధన, వినియోగ నైతికతకు మూల స్తంభంగా ఇనిస్ట్యూట్ ఆఫ్ చార్టెడ్ అకౌంట్స్ ఇండియా (ఎఅంఎ) నిలుస్తుంది అన్నారు.

చార్టెడ్ అకౌంట్ టెంట్లు నైతికతకు కట్టుబడి ఉండాలని, టెక్నాలజీ ఆటోమేషన్ శరవేగంగా పెరుగుతున్న ఈ యుగంలో మీ నిజాయితీయే మీకు అత్యంత విలువైన ఆస్తి, మీ పని ఎల్లప్పుడూ నిజాయితీ, సమన్యాయం బాధ్యతను ప్రతిబింబించాలని డిప్యూటీ సీఎం ఆకాంక్షించారు.

ఐసీఏఐ ? ప్రజల నమ్మకానికి నిలువెత్తు నిదర్శనం

1949 లో పార్లమెంటు చట్టంతో స్థాపించబడిన ఇనిస్ట్యూట్ ఆఫ్ చార్టర్ అకౌంటెంట్స్ ఆఫ్ ఇండియన్ హృదయపూర్వకంగా అభినందిస్తున్నానని తెలిపారు. ఈ సంస్థ ఆర్థిక క్రమశిక్షణ, వృత్తిపరమైన విలువలు, ప్రజల నమ్మకానికి ఒక నిలువెత్తు నిదర్శనం అన్నారు. దేశవ్యాప్తంగా 4.26 లక్షలకు పైగా సభ్యులు, దాదాపు పది లక్షల మంది విద్యార్థులతో మీరు ఒక బలమైన ఆర్థిక శక్తిగా మారారని డిప్యూటీ సీఎం అభివర్ణించారు.

ఇందులో హైదరాబాద్ బ్రాంచ్ పాత్ర మరింత విశిష్టమైనది 14,500 మందికి పైగా సభ్యులు, 31,000 మందికిపైగా విద్యార్థులతో ఇది ఎఅంఎ కి విలువైన ఆభరణంగా నిలిచింది మీరు కేవలం అంకెలు, సంఖ్యలు కాదు ఒక శక్తి, ఒక ఆశయం, ఒక ప్రతిభకు ప్రతీక అన్నారు.

చార్టెడ్ అకౌంటెంట్ కావడం అంటే పరీక్షలు పాస్ కావడమే కాదు ఇది నిరంతర అభ్యాసం, అనుభవం, వ్యక్తిత్వ వికాసాన్ని కలగలిపిన ఒక ప్రయాణం అని డిప్యూటీ సీఎం తెలిపారు.

ఆర్థిక మంత్రిగా మీ వృత్తిపరమైన ప్రభావాన్ని ప్రతిరోజు చూస్తుంటాను చార్టెడ్ అకౌంట్ లు కేవలం అంకెలు సంఖ్యలు చూసేందుకే పరిమితం కారు మీరు నిబంధనలకు కట్టుబడి ఉండేలా చూస్తారు ప్రమాణాలను పాటిస్తారు సంక్లిష్టతకు స్పష్టత తీసుకొస్తారని తెలిపారు.

ప్రపంచవ్యాప్తంగా సేవలందించే ప్రతిభావంతులైన వృత్తి నిపుణులను ఎఅంఎ తయారు చేయడం మనందరికీ గర్వకారణం అన్నారు.

సీఏ విద్యార్థులు కేవలం ఒక ఉద్యోగం కోసం సిద్ధం కావడం లేదు. మీరంతా భవిష్యత్తులో

వ్యాపారాలు, సంస్థలు, ప్రభుత్వాల ఆర్థిక ఆరోగ్యానికి బాధ్యత వహించేందుకు సిద్ధమవుతున్నారని తెలిపారు. ఒక చార్టెడ్ అకౌంటెంట్ బాధ్యతలు బ్యాలెన్స్ సీట్లకే పరిమితం కావు మీరు అభివృద్ధికి భాగస్వాములు, ప్రజల నమ్మకానికి రక్షకులు, నీటి నిర్వహణకు మార్గదర్శకులు అని డిప్యూటీ సీఎం పేర్కొన్నారు.

ఈరోజు భారతదేశం ఐదు ట్రిలియన్ల ఆర్థిక వ్యవస్థగా ఎదగాలని లక్ష్యంగా పెట్టుకొని ముందుకు సాగుతున్న సమయంలో చార్టెడ్ అకౌంట్ లో పాత్ర మరింత ప్రాధాన్యత సంతరించుకుంది. బిజినెస్ రిఫార్మ్స్, స్టార్టప్ లకు చేయూత, ప్రజా ఆర్థిక వ్యవస్థల బలోపేతం ఇవన్నీ సీఏ ల పాత్రతోనే ముందుకు సాగుతాయి అన్నారు.

# అమరావతిపై వైఖరి మారలేదా...

అమరావతి, జూన్ 13,

వైసీపీ అధినేత, ఆయన సన్నిహితులు మాత్రం రాజధాని మ్యాటర్‌లో తమ స్టాండ్ ఏంటో చెప్పకుండానే..అనుచిత వ్యాఖ్యలతో ఇరకాటంలో పడిపోతున్నారు.కూటమి ప్రభుత్వం వన్ ఇయర్ పాలనను పూర్తి చేసుకుంది. వైసీపీ అపోజిషన్‌లోకి వచ్చి ఏడాది అవుతుంది. ఈ సంవత్సర కాలంలో పోరాడి నిలబడాల్సిన వైసీపీ ఇంకా అయోమయంలో పడిందా అంటే అవుననే టాక్ వినిపిస్తోంది. ఆ పార్టీ తప్పుల మీద తప్పులు చేస్తుందన్న అభిప్రాయం వ్యక్తం అవుతుంది.ఎప్పుడు నిరసనలు చేయాలో..ఏ విషయంలో ఎప్పుడు ఎలా స్పందించాలో ఆలోచించకుండా..అడ్డగోలు నిర్ణయాలు, ఇష్టం వచ్చిన స్టేట్‌మెంట్లతో ఫ్యాన్ పార్టీ ఇంకా ఇరకాటంలో పడుతుందన్న ఒపీనియన్స్ వ్యక్తం అవుతున్నాయి. ఏ విషయంలో అయితే ఎక్కువగా గెలుక్కోవద్దో..అలాంటి ఇష్యూల్లోనే వైసీపీ అధినేత, ఆ పార్టీ నేతలు అవసరానికి మించి మాట్లాడుతుండటం..ఫ్యాన్ పార్టీ క్యాడర్, లీడర్లను గందరగోళంలోకి నెట్టేస్తుందట. మామూలుగా అయితే అపోజిషన్‌లోకి వచ్చాక పార్టీ బలపడటం చూస్తుంటాం.కానీ వైసీపీ మాత్రం రివర్స్ గేర్‌లో వెళ్తుందన్న టాక్ వినిపిస్తోంది. ప్రతిపక్షం నుంచి బలపడి అధికారం దిశగా ఎదగాల్సిన వైసీపీ..అమరావతి డిబేట్ ఇష్యూను సమర్థించుకునే ప్రయత్నంతో ఇంకా ఇంకా కార్నర్ అయిపోయే పరిస్థితి కనిపిస్తోంది.లేటెస్ట్ కాంట్రవర్సీ అమరావతి దేవతల రాజధాని కాదు..మరో విధమైన రాజధాని అంటూ ఓ సీనియర్ జర్నలిస్ట్ కామెంట్ చేయడం..ఆ డిస్కస్ హోస్ట్‌గా ఉన్న మరో సీనియర్ జర్నలిస్ట్ దానిని వెంటనే ఆపకపోవడం ఇప్పుడు పెద్ద ఎత్తున విమర్శలకు, కేసులకు కారణమైంది.ఆ జర్నలిస్ట్ చేసిన కామెంట్సే దుమారం లేపుతున్నాయంటే..వైసీపీ ముఖ్యనేత సజ్జల రామకృష్ణారెడ్డి చేసిన కామెంట్స్ మరింత ఇష్యూ అవుతున్నాయి. పిశాచాలు కూడా ఇలా చేయరేమో.? వారిని రాక్షసులు అని కూడా అనలేం. అందరూ కలిసి సంకరం అయినట్టుంది. ఇవన్నీ కలిసి తయారైన తెగ ఏదో ఒకటున్నట్టుంది. ఆ తెగ పూనుకుంటే మాత్రమే ఇలా చేయగలదు అంటూ సజ్జల చేసిన కామెంట్స్ దుమారం లేపుతున్నాయి.సజ్జలపై చర్యలు తీసుకోవాలని డీజీపీకి ఏపీ డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణరాజు ఫిర్యాదు చేయడంతో ఈ ఇష్యూ ఇంకా ఎటువైపు టర్న్ తీసుకుంటుందోనన్న సస్పెన్స్ అయితే కంటిన్యూ అవుతోంది. కుల వివక్షకు సంబంధించిన పదం వాడిన సజ్జలపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ సెక్షన్ల కింద కేసు పెట్టారని కోరారు. ఇది ఇలా ఉంటే ఆ సీనియర్ జర్నలిస్ట్ అరెస్ట్‌పై వైసీపీ అధినేత జగన్ ట్వీట్ చేయడం కూడా చర్చనీయాంశంగా మారింది.జరుగుతోన్న..జరగబోయే నష్టాన్ని అంచనా వేయడంలో వైసీపీ థింక్ ట్యాంక్ కచ్చితంగా ఫెయిల్ అయిందనేది ఎనలిస్టుల అభిప్రాయం. మహిళలతో ముడిపడి ఉన్న ఇష్యూ..పైగా అమరావతి రాజధానిగా ఏపీ ప్రజల సెంటిమెంట్‌గా ఉంది. అలాంటి సెన్సిటివ్ అంశాన్ని హ్యాండిల్ చేయడంలో ఫ్యాన్ పార్టీ విఫలమైందన్న టాక్ వినిపిస్తోంది. లాస్ట్‌కు ఇప్పుడు ఈ ఇష్యూలో వైసీపీ నేతలెవరూ స్పందించేందుకు మీడియా ముందుకు రాలేని పరిస్థితి.మొదటినుంచి మూడు రాజధానుల వ్యవహారంతో అమరావతి రైతులు వర్సెస్ జగనన్నట్టుగా రాజధాని ప్రాంతంలో పరిస్థితులు ఉన్నాయి. గత ఎన్నికల్లో రాజధాని అంశం వైసీపీకి ఓటమికి కారణమైవాటిల్లో ప్రధానమైంది. అమరావతి రైతుల విషయంలో జగన్ సర్కార్ వ్యవహరించిన తీరు, ఏపీకి రాజధానే లేకుండా చేశారన్న విమర్శలతో..ఎన్నికల్లో ఘోర పరాజయం కావాల్సి వచ్చింది.ఆ తర్వాత కూడా రాజధానిపై వైసీపీ తన స్టాండ్‌ను మార్చుకున్నట్లు కనిపించడం లేదు. ప్రజాస్వామ్యంలో అధికారంలో ఉన్న ప్రభుత్వం ఏదైనా మిస్టేక్స్ చేస్తే ఎలానో సరి చేసుకుంటుంటాయి. కానీ వైసీపీ మాత్రం తెగే దాక లాగుతున్నట్లు కనిపిస్తోంది. ఇక ఆ పార్టీ నేతల్లో కొందరు అయితే అమరావతి ఒక్కటే రాజధాని అని చెప్పేస్తున్నారు. ప్రజలు అంతగా తీర్పు ఇచ్చాక మళ్లీ మూడు రాజధానుల జోలికి వెళ్లబోమని కూడా అంటున్నారు.కానీ వైసీపీ అధినేత, ఆయన సన్నిహితులు మాత్రం రాజధాని మ్యాటర్‌లో తమ స్టాండ్ ఏంటో చెప్పకుండానే..అనుచిత వ్యాఖ్యలతో ఇరకాటంలో పడిపోతున్నారు. లేటెస్ట్ ఎపిసోడ్ వైసీపీకి తీవ్ర నష్టం చేసేదే. సదరు జర్నలిస్ట్ అలాంటి వ్యాఖ్యలు చేయగానే దానికి సరైన వివరణ ఇస్తే వివాదం అంతటితో ముగిసిపోయే అవకాశం ఉండేది. కానీ సమర్థించుకునే ప్రయత్నం చేస్తుండటంతో వైసీపీపై నెగెటివ్ ఇంపాక్ట్ పడుతుంది. ఇలా ఫ్యాన్ పార్టీ వ్యూహాత్మక పొరపాటు టీడీపీకి అస్త్రంగా మారుతుంది. జరుగుతున్న పరిణామాలను ఎమోషన్‌తో కాకుండా ఎనలైజ్ చేసుకుని ముందుకు వెళ్తేనే వైసీపీకి మంచిదన్న అభిప్రాయం వినిపిస్తోంది.

# ట్రబుల్ షూటర్‌కి ట్రబుల్స్...

విజయవాడ, జూన్ 13,

ఇటీవల పేర్ని నాని కూటమి ప్రభుత్వంపై రెచ్చిపోతున్నారు. గతంలో మాదిరిగా దూకుడుగా వ్యవహరిస్తున్నారు. మరోవైపు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో ట్రబుల్ షూటర్ గా అవతారం ఎత్తారు. పార్టీ శ్రేణులు, కేసుల బాధితుల విషయంలో జగన్మోహన్ రెడ్డి నానికి బాధ్యతలు అప్పగిస్తున్నారు.మాజీ మంత్రి పేర్ని నాని చుట్టూ ఉచ్చు బిగుస్తోందా? ఆయన అరెస్టు తప్పదా? ఆయనతో పాటు కుమారుడు కిట్టు అరెస్టు అవుతారా? అందుకే పేర్ని నాని పార్టీ శ్రేణులతో అత్యవసర సమావేశం నిర్వహించారా? అంటే అవుననే సమాధానం వినిపిస్తోంది. కూటమి అధికారంలోకి వచ్చిన వెంటనే పేర్ని నానిపై ఫుల్ ఫోకస్ పెట్టింది. ముఖ్యంగా రేషన్ బియ్యం పక్కదారి విషయంలో నాని భార్యపై కేసు నమోదు అయింది. వారికి చెందిన గోదాముల నుంచి పౌరసరఫరాల శాఖకు చెందిన బియ్యం పెద్ద ఎత్తున మాయం అయ్యింది. అప్పట్లో భార్య పేరిట కేసు నమోదు కావడంతో ఓ 15 రోజులపాటు అజ్ఞాతంలోకి వెళ్లిపోయారు పేర్ని నాని కుటుంబ సభ్యులు. అప్పట్లో కోర్టులో ముందస్తు బెయిల్ పిటిషన్ దాఖలు చేయడం.. న్యాయస్థానం మంజూరు చేయడం తరువాత బయటకు కనిపించారు.అయితే ఇటీవల పేర్ని నాని కూటమి ప్రభుత్వంపై రెచ్చిపోతున్నారు. గతంలో మాదిరిగా దూకుడుగా వ్యవహరిస్తున్నారు. మరోవైపు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో ట్రబుల్ షూటర్ గా అవతారం ఎత్తారు. పార్టీ శ్రేణులు, కేసుల బాధితుల విషయంలో జగన్మోహన్ రెడ్డి నానికి బాధ్యతలు అప్పగిస్తున్నారు. ఆయన సైతం పాత విధానంలో మాదిరిగా కీలక వ్యాఖ్యలు చేస్తున్నారు. కూటమి నేతలకు సవాల్ విసురుతున్నారు. దీనిని ఎంత మాత్రం జీర్ణించుకోలేకపోతున్నారు టిడిపి, జనసేన శ్రేణులు. పేర్ని నాని విషయంలో అంత ఉదాసీనత ఎందుకని కూటమి నాయకత్వాన్ని ప్రశ్నిస్తున్నారు. ఇటువంటి తరుణంలో పేర్ని నాని చుట్టూ నకిలీ ఇళ్ల పట్టాల కేసు బిగుసుకుంటున్నట్లు సమాచారం.2024 సార్వత్రిక ఎన్నికలకుముందు రాజకీయ లబ్ధి పొందేందుకు పేర్ని నాని నకిలీ ఇళ్ల పట్టాలు సృష్టించారన్నది ప్రధాన ఆరోపణ. 2024 ఎన్నికల్లో తాను తప్పుకున్నారు. తన కుమారుడు కిట్టుకు అవకాశం ఇచ్చారు. అయితే అక్కడ రాజకీయ ప్రత్యర్థిగా సీనియర్ నేత కొల్లు రవీంద్ర ఉన్నారు. ఈ నేపథ్యంలో కుమారుడిని గెలిపించుకునేందుకు నియోజకవర్గంలో నకిలీ ఇళ్ల పట్టాలు వేలాదిగా అందించారని ఆరోపణలు ఉన్నాయి. అయితే ఇప్పుడు ఆ కేసును తెరపైకి తెస్తోంది కూటమి ప్రభుత్వం. రాజకీయ లబ్ధి కోసం వేలాది మందిని మోసం చేశారని అభియోగాలు మోపుతోంది. అందుకే మాజీమంత్రి పేర్ని నానితో పాటు ఆయన కుమారుడు కిట్టు సైతం అరెస్టు అవుతారని ప్రచారం నడుస్తోంది.మరోవైపు సొంత నియోజకవర్గంలో పార్టీ శ్రేణులతో అత్యవసర సమావేశం నిర్వహించారు మాజీమంత్రి పేర్ని నాని. తన విషయంలో కూటమి ప్రభుత్వం దారుణంగా వ్యవహరిస్తోందని చెప్పుకొచ్చారు. తన భార్యను జైల్లో పెడతారని భావించి 15 రోజులపాటు అజ్ఞాతంలోకి వెళ్లిపోయానని చెప్పుకొచ్చారు. ఇటువంటి పరిస్థితి ఇంకో నాయకుడికి రాకూడదని అభిప్రాయపడ్డారు. ఒకానొక దశలో రాజకీయాలనుంచి తప్పుకుంటే మేలు అన్న నిర్ణయానికి వచ్చినట్లు కూడా చెప్పారు. అయితే ఇంతకు పదింతలు అనుభవించే రోజులు మున్ముందు ఉన్నాయని హెచ్చరించారు. మొత్తానికి అయితే అరెస్టుల జాబితాలో మరో మాజీ మంత్రి చేరడం విశేషం.

# ఇంకో రెండు మున్సిపాల్టీలు... గాయబ్...

ఒంగోలు, జూన్ 13,

ఏపీలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి ఒకేరోజు రెండు షాక్ లు తగిలాయి. రెండు మున్సిపాలిటీలు ఆ పార్టీ నుంచి చేజారిపోయాయి. విజయనగరం జిల్లా బొబ్బిలి మున్సిపాలిటీలో వైస్ చైర్మన్ గొలగాన రమాదేవి పై కౌన్సిలర్లు పెట్టిన అవిశ్వాసం నెగ్గింది. మరోవైపు ప్రకాశం జిల్లా మార్కాపురం మున్సిపల్ చైర్మన్ బాలమురళీకృష్ణరావుపై కూడా అవిశ్వాసం నెగ్గింది. దీంతో ఆ రెండు మున్సిపాలిటీలు కూటమి కైవసం చేసుకుంది. 2021 మున్సిపల్ ఎన్నికల్లో ఈ రెండు చోట్ల వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఘన విజయం సాధించింది. అయితే సార్వత్రిక ఎన్నికల్లో కూటమి అధికారంలోకి రావడంతో సీన్ మారింది. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్లు కూటమి వైపు మొగ్గు చూపడంతో.. ఈ రెండు మున్సిపాలిటీల్లో టిడిపి పాగా వేసింది.బొబ్బిలిలో మొత్తం 30 మంది కౌన్సిలర్లు ఉన్నారు. వైస్ చైర్ పర్సన్ పై ప్రవేశపెట్టిన అవిశ్వాసానికి మద్దతుగా 22 మంది కౌన్సిలర్లు నిలిచారు. మార్కాపురంలో 35 మంది కౌన్సిలర్లకు గాను 19 మంది అవిశ్వాసానికి అనుకూలంగా ఓటు వేశారు. దీంతో ఈ రెండు చోట్ల వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఓటమి చవిచూసింది. బొబ్బిలి మున్సిపాలిటీ వైస్ చైర్మన్ రమాదేవి పై అవిశ్వాసం ఏకపక్షంగా నెగ్గింది. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి చెందిన పదిమంది, టిడిపికి చెందిన పదిమంది కౌన్సిలర్లు, ఒక స్వతంత్ర కౌన్సిలర్, ఆపై ఎమ్మెల్యే బేబీ నాయనా రమాదేవికి వ్యతిరేకంగా ఓటు వేశారు. 22 మంది మద్దతుతో అవిశ్వాసం నెగ్గినట్లు ఎన్నికల అధికారి ప్రకటించారు. అయితే రమాదేవి పై పెట్టిన అవిశ్వాసానికి అదే పార్టీకి చెందిన మున్సిపల్ వైస్ చైర్మన్ 2 చెలికాని మురళీకృష్ణ రావు మద్దతు పలికి షాక్ ఇచ్చారు. ఇటీవల బొబ్బిలి మున్సిపల్ చైర్మన్ సాగు వెంకట మురళీకృష్ణరావుపై కూడా అవిశ్వాసం పెట్టడంతో ఆయన పదవి కోల్పోయారు. టిడిపికి చెందిన శరత్ బాబు చైర్మన్ గా ఎన్నికయ్యారు. ఇప్పుడు వైస్ చైర్మన్ పదవి పోవడంతో నోటిఫికేషన్ జారీ కానుంది.ప్రకాశం జిల్లా మార్కాపురం మున్సిపల్ చైర్మన్ బాలమురళీకృష్ణరావుపై కూడా అవిశ్వాసం నెగ్గింది. త్వరలో ఈ పదవి టిడిపికి దక్కనుంది. మొత్తం 35 మంది కౌన్సిలర్లు ఉంటే వైసిపి 30, టిడిపి ఐదు స్థానాలను గెలుచుకుంది. అయితే మున్సిపల్ చైర్మన్ పని తీరు నచ్చక 12 మంది వైసీపీ కౌన్సిలర్లు టిడిపిలో చేరారు. అనంతరం 24 మంది కౌన్సిలర్లు అవిశ్వాసానికి ప్రతిపాదన పెట్టారు. అవిశ్వాస తీర్మాన సమావేశాన్ని నిర్వహించారు. 23 మంది కౌన్సిల్ సభ్యులతో పాటు ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి హాజరయ్యారు. అవిశ్వాస తీర్మానానికి అనుకూలంగా 19 మంది ఓటు వేశారు. దీంతో చైర్మన్ పై ప్రవేశపెట్టిన అవిశ్వాసం నెగ్గింది. ఈ పదవి సైతం టిడిపి ఖాతాలో చేరనుంది.

## తాగు నీరు పైపు లైన్ ప్రారంభించిన ఎమ్మెల్యే శ్రీ గణేష్

సికింద్రాబాద్ కంటోన్మెంట్‌కంటోన్మెంట్ వార్డు 6, బాపూజి నగర్ సెంటర్ పాయింట్ అడ్డా వద్ద డ్రింకింగ్ వాటర్ పైప్ లైన్ ను ఎమ్మెల్యే శ్రీగణేష్ ప్రారంభించారు. బాపూజి నగర్ పరిసర ప్రాంతాల్లో నీటి కొరతను తీర్చడానికి 45 లక్షల రూపాయలతో 300 మిమి డిఐ మెయిన్ ఫీడర్ పైప్లైన్ ఏర్పాటు చేస్తున్నట్టు ఎమ్మెల్యే తెలిపారు.ఈ కొత్త పైప్ లైన్ నిర్మాణం నెల రోజుల వ్యవధిలో పూర్తవుతుందని బాపూజి నగర్ పరిసర ప్రాంతాల్లోని ప్రజలకు ఈ పైప్ లైన్ ద్వారా నీటి సరఫరా పెరిగి వారి కష్టాలు తీరుతాయని ఎమ్మెల్యే అన్నారు.ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేతో పాటు కంటోన్మెంట్ బోర్డు మాజీ వైస్ ప్రెసిడెంట్ జంపన ప్రతాప్, కాంగ్రెస్ నాయకులు ముప్పిడి మధుకర్, బల్వంత్ రెడ్డి, మారుతి తదితరులు పాల్గొన్నారు.

## నా పోరాటం ఇక్కడితో ఆగదు.. ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి ఆసక్తికర పోస్ట్

హైదరాబాబ్, జూన్ 13

తెలంగాణ కాంగ్రెస్ పార్టీలోని కీలకమైన నేతల్లో కోమటిరెడ్డి బ్రదర్స్ కూడా ఉన్నారు. వీరిలో ఇప్పటికే ఒకరు మంత్రి వర్గంలో ఉండగా మరొకరు ఎమ్మెల్యేగా ఉన్నారు. గత ఎన్నికల సమయంలో బీజేపీ నుంచి కాంగ్రెస్ పార్టీలోకి వచ్చిన ఈయన అసెంబ్లీ ఎన్నికల్లో భారీ విజయం సాధించి కాంగ్రెస్ నుంచి ఎమ్మెల్యేగా గెలిచారు. ఆయనకు ఉన్న పలుకుబడి, ప్రజాదరణతో ఎంపీ ఎన్నికల్లో పార్టీ ఇచ్చిన బాధ్యతలను విజయవంతం చేసిన ఆయన మంత్రి పదవిపై అనేక ఆశలు పెట్టుకున్నారు. కానీ సామాజిక సమీకరణల నేపథ్యంలో ఇటీవల జరిగిన కేబినెట్ విస్తరణలో ఆయనకు చోటు దక్కకపోవడంతో రాజగోపాల్ రెడ్డి తీవ్ర అసంతృప్తికి లోనయ్యారు. దీంతో పార్టీ పెద్దలు ఆయన ఇంటికి వెళ్లి బుజ్జగించారు.అయితే, సామాజిక సమీకరణల నేపథ్యంలో కేబినెట్‌లో చోటును కోల్పోయిన ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ఇవాళ ఎక్స్ వేదికగా ఓ ఆసక్తికర పోస్ట్ చేశారు. తెలంగాణ కేబినెట్‌లో నూతనంగా నియమితులైన వారికి ఎమ్మెల్యే రాజ గోపాల్ రెడ్డి శుభాకాంక్షలు తెలిపారు. ప్రజలకు సేవ చేయడంలో వారికి సంపూర్ణ విజయం చేకూరాలని కోరుకుంటున్నానని పేర్కొన్నారు. తనకు రాజకీయాలు అంటే పదవులు గానీ, అధికారాలు గానీ కాదని.. ప్రజల పట్ల తన నిబద్ధత, తెలంగాణ పునర్నిర్మాణం పట్ల తన కలలే తనకు ప్రేరణగా నిలిచాయని అన్నారు. అదే కారణంగా తాను తిరిగి కాంగ్రెస్ పార్టీకి వచ్చానని రాసుకొచ్చారు. తాను మంత్రిగా లేకపోయినా, పార్టీని బలపరిచే ప్రయత్నాల్లో, ప్రజల మద్దతుతో ముందుకు సాగుతానని తెలిపారు. ప్రజల సమస్యలు వినడంలో, వారి హక్కుల కోసం పోరాడడంలో, వారి గొంతుకను ప్రభుత్వం వరకు తీసుకెళ్లడంలో తాను ఎప్పటికీ ముందుంటానని రాజగోపాల్ రెడ్డి తెలిపారు. తన రాజకీయ ప్రయాణం ఇక్కడితో ఆగదని? కొన్నిసార్లు, పదవి లేకుండానే ప్రజల మధ్య పనిచేసే అవకాశం ఎంతో శక్తివంతంగా మారుతుందని.. తాను కూడా అదే మార్గాన్ని ఎంచుకున్నాని రాజగోపాల్ రెడ్డి తాను చేసిన పోస్ట్‌లో రాసుకొచ్చారు.

## ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారం అసిస్టెంట్ ప్రొఫెసర్ (వైద్యులు) జీతాలు పెంచాలి:

విశాఖపట్నం

విశాఖ వైద్య విజ్ఞాన సంస్థలో అసిస్టెంట్ ప్రొఫెసర్ గా విధులు నిర్వహిస్తున్న వైద్యులకు జీతాలు పెంచడం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు

విశాఖపట్నం విమ్స్ హాస్పిటల్ లో గురువారం ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 11 గంటల వరకు తమ మౌన నిరసన తెలియజేశారు. అసిస్టెంట్ ప్రొఫెసర్ గా విధుల్లో చేరి మూడేళ్లు దాటిన 92,000 జీతానికే విధులు నిర్వహిస్తున్నామని, కాంట్రాక్టర్ పద్ధతిలో ఆంధ్రప్రదేశ్లో పలాస కిడ్నీ హాస్పిటల్ లో విధులు నిర్వహిస్తున్న వైద్యులకు దాదాపు లక్ష 60,000 ఇస్తున్నారని అదే క్యాడర్ కు చెందిన తమకు మాత్రం 92000 ప్రభుత్వం ఇస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇక పీజీ స్టూడెంట్స్ టైఫండ్ మాకంటే ఎక్కువ వస్తుంది అని అన్నారు మూడేళ్లు దాటినప్పటికీ రెన్యువల్ చేయలేదని భవిష్యత్తులో పెంచిన జీతాలతో కాంట్రాక్టు రెన్యూ చేయాలని విమ్స్ అసిస్టెంట్ ప్రొఫెసర్ కోరారు కోరారు. అయితే కేవలం ప్రభుత్వ దృష్టికి తెచ్చేందుకు మాత్రమే రెండు గంటల పాటు నిరసన వ్యక్తం చేస్తున్నామని 11 గంటలకు యధావిధిగా విధులు నిర్వహిస్తామని తెలియజేశారు. రోగులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా విధులు నిర్వహిస్తున్నామని తెలిపారు.

మా ఆవేదనను రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ వైద్యశాఖ మంత్రులు అర్థం చేసుకొని తమకు న్యాయం చేస్తారని ప్రభుత్వాన్ని కోరినట్లు విశాఖ వైద్య విజ్ఞాన సంస్థ వైద్యులు తెలిపారు.

## తెలంగాణలో రాగల ఐదురోజులు భారీ వర్షాలు

హైదరాబాద్ జూన్ 12;తెలంగాణలో రాగల ఐదురోజులు భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణశాఖ పేర్కొంది. గురువారం జయశంకర్ భూపాలపల్లి, ములుగు, కొత్తగూడెం, ఖమ్మం, మహబూబాబాద్, వరంగల్, హన్మకొండ, వికారాబాద్, సంగారెడ్డి, కామారెడ్డి, మహబూబ్‌నగర్, నాగర్ కర్నూల్, వనపర్తి జిల్లాల్లో భారీ వర్షాలు కురుస్తాయని చెప్పింది. శుక్రవారం భూపాలపల్లి, ములుగు, భద్రాద్రి కొత్తగూడెం, మహబూబాబాద్, వరంగల్, హన్మకొండ జిల్లాల్లో ఉరుములు, మెరుపులు, గంటకు 40–50 కిలోమీటర్ల వేగంతో భారీ వర్షాలు కురుస్తాయని చెప్పింది. శనివారం భూపాలపల్లి, ములుగు, కొత్తగూడెం, ఖమ్మం, మహబూబాబాద్, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి జిల్లాల్లో అక్కడక్కడ భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణశాఖ చెప్పింది. ఈ క్రమంలో ఆయా జిల్లాలకు వాతావరణశాఖ ఎల్లో హెచ్చరికలు జారీ చేసింది. అలాగే, సోమ, మంగళవారాల్లోనూ ఉరుములు, మెరుపులు, ఈదురుగాలులతో కూడిన వర్షాలు కొనసాగుతాయని చెప్పింది. ఉత్తర తెలంగాణ జిల్లాలతో పాటు పలు జిల్లాల్లో వర్షాలు పడుతాయని వివరించింది.

# కొండను తవ్వి ఎలుకను పట్టిన కేబినెట్ విస్తరణ

హైదరాబాద్, జూన్ 13

తెలంగాణలో ఏడాదిన్నర తర్వాత మంత్రివర్గ విస్తరణ జరిగింది. కొత్తగా ముగ్గురు మంత్రులను సీఎం రేవంత్‌రెడ్డి తన కేబినెట్‌లోకి తీసుకున్నారు. అయితే వారికి శాఖల కేటాయింపునకు మూడు రోజుల సమయం పట్టింది. ఇందుకోసం అధిష్టానం.. క్షీరసాగర మధనం చేసినంత బిల్డప్ ఇచ్చింది. కానీ చివరకు కొండను తవ్వి ఎలుకను పట్టిన చందంగా శాఖలు కేటాయించింది.తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి.. కాంగ్రెస్ అధిష్టానం ఆదేశాలతో జూన్ 8న మంత్రివర్గ విస్తరణ చేశారు. ఏడాదిన్నర పాలనలో మంత్రివర్గ విస్తరణ అనేకమార్లు వాయిదా పడింది. చివరకు అధిష్టాన్ గ్రీన్ సిగ్నల్‌తో ఆరు ఖాళీల్లో మూడు భర్తీ చేశారు. ఇద్దరు ఎస్సీలు, ఒక బీసీకి పదవి ఇచ్చారు. అయితే వారికి శాఖల కేటాయింపునకు సీఎం రేవంత్ మళ్లీ ఢిల్లీ వెళ్లాల్సి వచ్చింది. అధిష్టానం కూడా ముగ్గురికి పదవులు ఇచ్చేందుకు మూడు రోజులు మేధో మథనం చేసింది. చివరకు కొండను తవ్వి ఎలుకను పట్టినట్లు ఎలాంటి మార్పులు లేకుండా ముగ్గురికి శాఖలు కేటాయించింది. దీంతో ముగ్గురు కొత్త మంత్రులకు శాఖలను కేటాయిస్తూ రాష్ట్ర ప్రభుత్వం అధికారిక ఉత్తర్వులను జారీ చేసింది. ఈ కేటాయంపు ప్రక్రియలో కాంగ్రెస్ అధిష్టానం సీనియారిటీ, అనుభవం, పార్టీ లోయల్టీని దష్టిలో ఉంచుకొని నిర్ణయాలు తీసుకుంది.

కొత్త మంత్రులకు కేటాయించిన శాఖలు ఇవీ..

ప్రభుత్వం జారీ చేసిన ఉత్తర్వుల ప్రకారం, కొత్త మంత్రులకు కేటాయించిన శాఖల వివరాలు ఇలా ఉన్నాయి.

గడ్డం వివేక్: కార్మిక, మైనింగ్ శాఖలు

వాకిటి శ్రీహరి: పశుసంవర్ధక, క్రీడలు, యువజన శాఖలు

అడ్లూరి లక్ష్మణ్: ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ సంక్షేమ శాఖ

శాఖల కేటాయింపుపై పార్టీలో హాట్ టాపిక్

కొత్త మంత్రులకు శాఖల కేటాయింపు అంశం కాంగ్రెస్ పార్టీ వర్గాల్లో హాట్ టాపిక్‌గా మారిన సంగతి తెలిసిందే. ఈ ప్రక్రియలో ఎవరికి ఏ శాఖ దక్కుతుందనే చర్చలు రాష్ట్ర రాజకీయాల్లో ఆసక్తిని రేకెత్తించాయి. పార్టీ అధిష్టానం ఈ కేటాయంపులపై లోతైన చర్చలు జరిపి, సమతుల్యతను కాపాడేలా నిర్ణయాలు తీసుకుంది.శాఖల కేటాయింపు విషయంలో సమగ్ర చర్చల కోసం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సోమవారం ఢిల్లీకి వెళ్లారు. మంగళవారం ఏఐసీసీ ప్రధాన కార్యాలయం ఇందిరా భవన్‌లో ఆయన పార్టీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, ప్రధాన ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ, పార్టీ సంస్థాగత వ్యవహారాల కార్యదర్శి కేసీ వేణుగోపాల్‌తో సమావేశమయ్యారు. సుమారు గంటన్నర పాటు జరిగిన ఈ సమావేశంలో శాఖల కేటాయింపుపై విస్తతంగా చర్చించి, అంతిమ నిర్ణయానికి వచ్చారు.కాంగ్రెస్ అధిష్టానం ఈ శాఖల కేటాయింపు విషయంలో సీనియారిటీ, అనుభవం, ప్రాంతీయ సమతుల్యతను దృష్టిలో ఉంచుకొని నిర్ణయాలు తీసుకుంది. ఈ కేటాయంపులు పార్టీలో ఐక్యతను, రాష్ట్రంలో పరిపాలనా సామర్థ్యాన్ని మరింత బలోపేతం చేస్తాయని పార్టీ వర్గాలు భావిస్తున్నాయి.తెలంగాణ కేబినెట్ విస్తరణ తర్వాత ప్రస్తుతం ఉన మంత్రుల శాఖలు కూడా మారుతాయని అంతా భావించరు. ఈమేరకు అధిష్టానం కూడా.. డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, నీటిపారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డిని ఢిల్లీకి పిలిపించింది. దీంతో చాలా మంది శాఖలు మారుతాయన్న సంకేతాలు వెలువడ్డాయి. కానీ అధిష్టానం మాత్రం పెద్ద హైప్ తీసుకొచ్చి.. తుస్సుమనిపించింది. ప్రస్తుత మంత్రుల శాఖలు మార్చకుండా.. కొత్తవారికి శాఖలు కేటాయించింది.కొత్త మంత్రులకు శాఖల కేటాయింపుతో తెలంగాణ రాష్ట్ర రాజకీయాల్లో కొత్త అధ్యాయం ప్రారంభమైంది. ఈ నిర్ణయం రాష్ట్ర ప్రభుత్వ పరిపాలనలో సమర్థవంతమైనితీరుకు దోహదపడుతుందని భావిస్తున్నారు.

## ప్రమాద బాధితులను ఆదుకుంటాం మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి.

విజయవాడ

కర్ణాటక హోస్కోట వద్ద జరిగిన ఘోర రోడ్డు ప్రమాదం లో లారీ, రెండు చిత్తూరు ఆర్టీసీ బస్సులు పరస్పరం ఢీ కొన్న ఘటనపై చిత్తూరు జిల్లా ఇన్చార్జ్ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి స్పందించారు. చిత్తూరుకు చెందిన వారి మృతి బాధాకరమన్నారు. మృతుల కుటుంబాలకు మంత్రి మండిపల్లి సంతాపం తెలిపారు. పరిస్థితిపై అధికారులు నుండి సమాచారం తెలుసుకున్నారు. బాధిత కుటుంబాలకు ప్రభుత్వం నుంచి సహాయం అందేలా చూస్తామన్నారు. బాధితులకు తక్షణ వైద్యం సహాయం కల్పించాలని అధికారులను ఆదేశించారు.

## భార్యను హతమార్చి.. ఆత్మహత్య చేసుకున్న భర్త

విశాఖ

రెడ్డికంచరపాలెం లో విషాదం జరిగింది. కుటుంబ కలహాల కారణంగా భార్యను భర్త డంబుల్ తో కొట్టి హత్య చేసాడు. తరువాత తాను కూడా ఉరివేసుకొని మృతి చెందాడు. దాంతో ఇద్దరు పిల్లలు అనాధలయ్యారు.నందిగామ గోపీనాథ్ (42), పెయింటింగ్ పనులు చేస్తాడు. గురువారం రాత్రి తన భార్య వెంకటలక్ష్మి (39) తనపై పెట్టిన పోలీస్ స్టేషన్ కేసును వెనక్కి తీసుకోవాలని ఒత్తిడి చేసాడు. దానికి ఆమె తిరస్కరించింది. ఇద్దరికి మధ్య వివాదం రాత్రి 2:30 వరకు కొనసాగింది. భార్య వెంకటలక్ష్మిను ఇంట్లో ఉన్న డంబుల్ తో తల మీద కొట్టి చంపివేసాడు. తరుఆవాత మధ్య గదిలో గడియ పెట్టుకొని గోపీనాథ్ కూడా ఫ్యాన్ కు చీరతో ఉరి వేసుకుని మృతి చెందాడు. కంచలపాలెం పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

## గెడ్డపాలెం ఏరువాక కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి అనిత

అనకాపల్లి

పాయకరావుపేట నియోజకవర్గంలో హోం మంత్రి వంగలపూడి అనిత పర్యటించారు. యస్ రాయవరం మండలం గెడ్డపాలెం గ్రామంలో ఏరువాక కార్యక్రమంలో హోం మంత్రి పాల్గొన్నారు. ఏరువాక కార్యక్రమంలో భాగంగా భూమి పూజ చేసి, కాడెడ్లతో నాగలి పట్టుకొని పొలం దున్నారు. తరువాత రైతులకు రాయితీ పై విత్తనాలు పంపిణి చేసారు.

వసాయ యాంత్రీకరణలో భాగంగా 80 శాతం రాయితీ పై డ్రోన్ ప్రారంభించారుర.

హోం మంత్రి మాట్లాడుతూ రైతులకు ఏరువాక పౌర్ణమి శుభాకాంక్షలు. రైతు దేశానికి వెన్నుముక. రైతులకు ఎన్డీయే ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తుంది. టెక్నాలజీకి అనుగుణంగా ఆధునీకరణ పరికరాలు కూడా రైతులకు అందజేస్తున్నాం.నేడు డ్రోన్ ఉపయోగించి,రైతులు వ్యవసాయం చేస్తున్నారు.80 శాతం రాయితీపై రైతులకు డ్రోన్ లు ఇస్తున్నాం.పాడిపంటలతో రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని కోరుతున్నానని అన్నారు.

## సింహాచలంలో వైభవంగా నిత్య కళ్యాణం

విశాఖపట్నం

ఉత్తరాంధ్ర ఆరాధ్య దైవం ప్రముఖ పుణ్యక్షేత్రముగా విరాజిల్లుతున్న సింహాచలం శ్రీ వరాహ లక్ష్మీనరసింహస్వామి వారి నిత్య కల్యాణం అత్యంత వైభవం గా జరిగింది. ఆర్జిత సేవల్లో భాగం గా అర్చక స్వాములు ఉత్సవమూ ర్తి గోవిందరాజస్వామిని ఉభయ దేవేరులతో మండపంలో అధిష్టిం పజేశారు.నిత్య కళ్యాణములో పాల్గొన్న భక్తుల, గోత్రనామా లతో సంకల్పం చెప్పి పాంచరాత్రాగమ శాస్త్రం విధానంలో విశ్వక్సేనారాధన, పుణ్యాహవచనాలతో కార్యక్రమాని కి శ్రీకారం చుట్టారు. కంకణధారణ, నూతన యజ్ఞోపవీత సమర్పణ, జీలకర్ర, బెల్లం, మాంగళ్య ధారణ, తలంబ్రాల ప్రక్రియలను కమనీయం గా జరిపించారు. మంత్రపుష్పం, మంగళాశాసనాల తర్వాత భక్తులకు వేదాశీర్వచనాలు, శేషవస్త్రాలు, స్వామివారి ప్రసాదాలను అందజేశారు. అనంతరముస్వామివారి అంతరాలయ దర్శనం కల్పించారు.

## వృత్తి నిపుణు సదస్సులో పాల్గొన్న కేంద్ర మంత్రి భూపతిరాజు

కాకినాడ

2047 నాటికి వికసిత భారత్ లక్ష్యంగా కేంద్రంలోని నరేంద్ర మోడీ నాయకత్వంలో బీజేపీ ప్రభుత్వం లక్ష్యంగా పనిచేస్తోందని కేంద్ర ఉక్కు, భారీ పరిశ్రమల శాఖ సహాయ మంత్రి భూపతి రాజు శ్రీనివాస వర్మ పేర్కొన్నారు... కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వానికి 11 ఏళ్లు పూర్తయిన సందర్భంగా కాకినాడలో ఏర్పాటు చేసిన వృత్తి నిపుణుల సదస్సుకు ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈసదస్సుకు కాకినాడ జిల్లా బీజేపీ అధ్యక్షుడు బిక్కిన విశ్వేశ్వరరావు అధ్యక్షత వహించగా మంత్రి ముఖ్య అతిథిగా హాజరయ్యారు ఈసందర్భంగా..మంత్రి శ్రీనివాస్ వర్మ మీడియాతో మాట్లాడుతూ కేంద్రంలో బిజెపి ప్రభుత్వం ఏర్పడి 11 ఏళ్లు అవుతుందని ఈకాలంలో చేసిన కార్యక్రమాలు ప్రజల్లోకి తీసుకెళుతున్నట్టు చెప్పారు. కేంద్రంలో తొలిసారి 2014 లో బీజేపీ ప్రభుత్వం ఏర్పాటు అయినప్పుడు 11వ స్థానంలో ఉన్న ఆర్థిక వ్యవస్థ ప్రస్తుతం నాలుగవ స్థానం చేరడం అభినందనీయమన్నారు.18 వేల గ్రామాలకు విద్యుత్ సౌకర్యం కల్పించామని, ఇంకా రోడ్డులు, జాతీయ రహదారి వంటివి నిర్మించామని చెప్పారు.

# కాళేశ్వరం విచారణ పూర్తి

## 115 మందిని ఎంక్వయిరీ చేసిన పీసీఘోష్

హైదరాబాద్, జూన్ 13,

కేసీఆర్ మాత్రమే కాదు.. అప్పట్లో సీనియర్ ఎన్టీఆర్ కూడా బీఆర్కే భవన్ కు వెళ్లారు.. ఒకసారి వాయిదా పడిన తర్వాత.. ఎట్టకేలకు కాలేశ్వరం విచారణ కమిషన్ ఎదుట తెలంగాణ మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ హాజరయ్యారు. కమిషన్ అడిగిన ప్రశ్నలకు సమాధానం చెప్పారు. ఆ తర్వాత పార్టీ కార్యకర్తలకు అభివాదం చేసుకుంటూ వెళ్లిపోయారు.కాలేశ్వరం ఎత్తిపోతల పథకంలో కమిషన్ కు తప్పు అనిపించిన విషయాలను ప్రశ్నల రూపంలో కేసీఆర్ ఎదుట సంధించింది. దానికి ఆయన సమాధానం చెప్పారు. కొన్ని దస్త్రాలు కూడా అందించారు. ఒక పుస్తకాన్ని కూడా కమిషన్ సభ్యులకు ఇచ్చారు. మధ్యాహ్నం 12 గంటలకు మొదలైన విచారణ దాదాపు 50 నిమిషాల పాటు సాగింది. విచారణ పూర్తయిన తర్వాత ఎర్రవల్లి ప్రాంతంలోని తన వ్యవసాయ క్షేత్రానికి కేసీఆర్ వెళ్లిపోయారు. కాలేశ్వరం కమిషన్ లో జస్టిస్ ఘోష్, కమిషన్ సెక్రటరీ మురళీధర్ కెసిఆర్ ను ప్రశ్నించినట్టు తెలుస్తోంది.. విచారణ నేపథ్యంలో బిఆర్కె భవన్ మొత్తాన్ని పోలీసులు తమ ఆధీనంలోకి తీసుకున్నారు. పకడ్బందీగా భద్రత ఏర్పాటు చేశారు. అక్కడికి మీడియా ప్రతినిధులను రాకుండా కట్టుదిట్టంగా చర్యలు తీసుకున్నారు. ఇక గులాబీ కార్యకర్తలను చాలా దూరం నుంచే పోలీసులు నిలువరించారు. గులాబీ పార్టీకి సంబంధించిన ఎమ్మెల్యేలు, మాజీ మంత్రులును విచారించారు, సీనియర్ నాబి ఆర్ కే భవన్ లో విచారణకు హాజరైంది కేసీఆర్ మాత్రమే కాదు. గతంలో సీనియర్ ఎన్టీఆర్ కూడా ఈ భవనంలో జరిగిన విచారణకు హాజరయ్యారు. మొత్తంగా ఈ భవనంలో అధికారులు నిర్వహించిన విచారణకు హాజరైన రెండవ మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్. గతంలో మల్లెల బాబ్జి పై హత్యాయత్నం జరిగినప్పుడు సీనియర్ ఎన్టీఆర్ ఆరోపణలు ఎదుర్కొన్నారు. ఆ కేసులో ఆయన విచారణకు హాజరు కావాల్సి వచ్చింది.. మాజీ ముఖ్యమంత్రి హోదాలో సీనియర్ ఎన్టీఆర్ తర్వాత బిఆర్కే భవన్లో విచారణ ఎదుర్కొన్న రెండవ మాజీ ముఖ్యమంత్రిగా కేసీఆర్ గెలిచారు.. వాస్తవానికి ఓపెన్ కోర్టులో విచారణ జరుగుతుందని భావించారు. కమిషన్ కూడా మీడియాకు ఇదేవిధంగా లీకులు ఇచ్చింది. కానీ తనకు ఆరోగ్యం బాగా లేకపోవడంతో కెసిఆర్ వన్ టు వన్ విచారణను కోరారు. ఆయన విజ్ఞప్తిని అంగీకారంలోకి తీసుకున్న ఘోష్.. లోపలికి 9 మందిని అనుమతించింది. అందులోకి వెళ్ళిన వారిలో హరీష్ రావు, పద్మారావు గౌడ్, బండారు లక్ష్మారెడ్డి, ప్రశాంత్ రెడ్డి, ఎమ్మెల్సీ మధుసూదనా చారి, వద్దిరాజు రామచంద్రను లోపలికి అనుమతించారు. అయితే ఈలోగా బయట ఉన్న కేటీఆర్ మీడియా సమక్షంలో సంచలన వ్యాఖ్యలు చేశారు. కెసిఆర్ పై బిజెపి, కాంగ్రెస్ సంయుక్తంగా కుట్రలు చేస్తున్నాయని ఆరోపించారు. కమిషన్ చేసిన విచారణలో నిజాలు మొత్తం బయటపడతాయని కేటీఆర్ ఆశాభావం వ్యక్తం చేశారు. కాంగ్రెస్, బిజెపికి తగిన బుద్ధి చెబుతామని స్పష్టం చేశారు. ఇక ఇప్పటివరకు అధికారులు మొత్తం 114 మందిని విచారించింది. 115వ వ్యక్తిగా కేసీఆర్ ను విచారించింది. కేసీఆర్ ను విచారించడం ద్వారా.. కమిషన్ తుది ఘట్టాన్ని పూర్తి చేసింది.

# కేపీహెచ్ బీలో గజం 3 లక్షలా...

హైదరాబాద్, జూన్ 13,

హైదరాబాద్ కూకట్‌పల్లి హౌసింగ్ బోర్డు కాలనీలోని ప్రభుత్వ ఖాళీ స్థలాలను అధికారులు వేలం వేశారు. ఈ వేలంలో స్థలాలు రికార్డు స్థాయి ధర పలికాయి. వేలంలో గజం ధర భారీగా పలకడం ఇటీవలి కాలంలో ఇదే తొలిసారి అని హౌజింగ్ బోర్డు అధికారులు చెబుతున్నారు. ముఖ్యంగా కేపీహెచ్‌బీ–హైటెక్ సిటీ ప్రధాన రహదారికి ఆనుకుని ఉన్న ఖాళీ స్థలాలకు భారీ డిమాండ్ ఏర్పడింది.కాలనీ ఫేజ్–7లో ఖాళీగా ఉన్న 18ప్లాట్లకు స్థానిక కమ్యూనిటీ హాల్ లో బుధవారం అధికారులు బహిరంగ వేలం నిర్వహించారు. ఇందులో జేఎన్టీయూ నుంచి హైటెక్ సిటీకి వెళ్లే రోడ్డులో హైటెక్ ఆర్వోబీ సమీపంలోని 151.92 గజాల 10వ నంబర్ ప్లాట్ గజం రూ.2.98లక్షలకు అమ్ముడుపోయింది. మొత్తం 18 ప్లాట్లలో 13ప్లాట్లు గజం రూ.2లక్షలకుపైగా పలకగా.. ఐదు ప్లాట్లు గజం రూ.2లక్షలలోపు ధర పలికాయి.18వ నంబర్ ప్లాట్ అత్యల్పంగా రూ.1.14లక్షలకు అమ్ముడుపోగా.. 10 నెంబర్ ప్లాట్ అత్యధికంగా రూ. 2.98లక్షలు పలికింది. మొత్తం ప్లాట్లలో 17ప్లాట్లు కాలనీ ఏడో ఫేజ్ లోనివి కాగా.. ఒక్క ప్లాట్ మాత్రం కైత్లాపూర్ లో ఉంది. అయితే, మొత్తం ప్లాట్ల విస్తీర్ణం 6,236.33 గజాలు కాగా.. వాటి వేలం ద్వారా ప్రభుత్వానికి మొత్తం రూ. 141,36,89,100 ఆదాయం సమకూరింది.ప్లాట్ల వేలంలో మొత్తం 84 మంది పాల్గొన్నారు. ప్రభుత్వం నిర్వహించిన ప్లాట్ల వేలానికి ఈ స్థాయిలో డిమాండ్ రావటం ఇటీవల కాలంలో ఇదే మొదటిసారి అని అధికారులు వెల్లడించారు. ఇది హైదరాబాద్‌లో రియల్ ఎస్టేట్ రంగానికి డిమాండ్ పెరుగుతున్నట్లు సూచిస్తుందని చెప్పారు. మరోవైపు కేపీహెచ్‌బీ ప్రాంతంలో స్థిరాస్తి విలువ ఎంతగా పెరిగాయో బుధవారం జరిగిన ప్రభుత్వం వేలంలో స్పష్టమైందని వ్యాపారులు పేర్కొంటున్నారు.

## పేకాట స్థావరం పై గోదావరిఖని వన్ టౌన్ పోలీసుల ఆకస్మిక దాడి.

గోదావరిఖని :

గోదావరిఖని వన్ టౌన్ ఇన్స్పెక్టర్ ఇంద్రసేనారెడ్డి కి వచ్చిన నమ్మదగిన సమాచారం మేరకు గోదావరిఖని వన్ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధి బాపూజి నగర్ లోని ఒక ఇంట్లో నిర్వహిస్తున్న పేకాట స్థావరం పై దాడి చేసి, పేకాట ఆడుతున్న ఏడుగురు జూదరులను, మరియు నిర్వాహకుడు శ్రీనివాస్ ని అదుపులోకి తీసుకొని వారి వద్ద నుండి 21,460/- రూపాయల నగదు, 04 సెల్ ఫోన్ లు, ఒక బైక్, పేక ముక్కలు స్వాధీనం చేసుకొని తదుపరి విచారణ నిమిత్తం గోదావరిఖని 1 టౌన్ పోలీస్ స్టేషన్ తరలించి కేసు నమోదు చేయడం జరిగింది.

నిందితుల వివరాలు కాకినాడ శ్రీనివాస్,బాపూజీ నగర్ గోదావరిఖని ..బైరి అనిల్ కుమార్, బాపూజీ నగర్, గోదావరిఖని.. గడ్డం శ్రీధర్, గాంధీనగర్ గోదావరిఖని.. అటక పురం శ్రీకాంత్,బాపూజీ నగర్ గోదావరిఖని.. నడిగోట్టు దేవేందర్, బాపూజీ నగర్ గోదావరిఖని.. దాగేటి రాజేంద్రప్రసాద్, బాపూజీ నగర్, గోదావరిఖని..కాకినాడ కుమారస్వామి బాపూజీ నగర్ గోదావరిఖని.ఉన్నారని తెలిపారు.

పేకాట ఆడి జీవితాన్ని నాశనం చేసుకోవద్దు.

కుటుంబాలకు దూరం కావొద్దు.

ఆర్థిక ఇబ్బందులకు గురి కావద్దు

ఖని వన్ టౌన్ సిఐ ఇంద్రసేనారెడ్డి.

జూదం వ్యసనం లాంటిది, యువత జూదం ఆడడం కారణంగా జీవితం నాశనం కావడంతో పాటు కుటుంబ సభ్యులకు భార్య పిల్లలకు దూరమవుతూ ఆర్థిక ఇబ్బందులతో అప్పుల పాలై కుటుంబానికి దూరం అవుతారని గోదావరిఖని వన్ టౌన్ సీఐ ఇంద్రసేనారెడ్డి అన్నారు. గోదావరిఖని పారిశ్రామిక ప్రాంతంలో జూదం ఆడిన, జూదం ఆడించడానికి షెల్టర్లు కల్పించిన ఎవరినైనా ఉపేక్షించేది లేదని ఎంతటి వారినైనా కఠినంగా శిక్షించగక తప్పదని వన్ టౌన్ సి ఐ ఇంద్రసేనారెడ్డి తెలిపారు. జూదం వ్యసనం లాంటిది జూదం ఆడడం వల్ల కుటుంబ సభ్యులకు దూరమవ్వవడమే కాకుండా ఆర్థిక ఇబ్బందులకు గురవుతారని . అన్నారు. నేటి యువత చెడు వ్యసనాలకు అలవాటు పడి తమ జీవితాలను నాశనం చేసుకుంటున్నారని తెలిపారు. ఎవరైనా జూదము, ఆన్లైన్ బెట్టింగ్ లాంటి ఆటలు ఆడిన వారిపై కఠినమైన చర్యలు తీసుకోబడునని గోదావరిఖని వన్ టౌన్ సిఐ ఇంద్రసేనారెడ్డి తెలిపారు.

## చిన్నారుల చదువుకు తాళం.. పంజాగుట్ట ప్రతాప్ నగర్ లో వివాదం..

హైదరాబాద్

జీహెచ్ఎంసి కమ్యూనిటీ హాల్ లో ఉచిత స్కూలు నడిపేందుకు వీల్లేదంటూ బస్తీ నేతలు తాళాలు వేసారు. పంజాగుట్ల ప్రతాప్ నగర్ లో సుశీలాదేవి మెమోరియల్ ట్రస్టు 1982 నుండి పేద చిన్నారులకు ఉచితంగా చదువు చెబుతోంది. స్థానికంగా ఉన్న జీ హెచ్ ఎం సి కమ్యూనిటీ హాల్ లో ఎల్ కే జీ నుంచి 4 వ తరగతి వరకు పాఠాలు నేర్పిస్తారు. సీనియర్ జర్నలిస్ట్ వామన రావు ఆధ్వర్యంలో పేదలకు ఉచిత విద్య అందిస్తున్నారు. 2018 లో వామన్రావు మృతి చెందగా అమెరికాలో ఉండే కుమార్తె సహకారంతో స్కూలు నడుస్తోంది. అయితే హాల్ లో స్కూల్ నడిపేందుకు వీలు లేదంటూ గబస్తీ కమిటీ నేతలు తాళాలు వేసారు. దీంతో స్కూల్ బయట పిల్లలకు పాఠాలు చెబుతున్నారు. పోలీసులు ఘటనా స్థలానికి చేరుకున్నారు.

## సంకల్ప క్లినిక్ ను ప్రారంభించిన కేటీఆర్

హైదరాబాద్

మాదాపూర్ లో అవిక, అమృత సంకల్ప క్లినిక్ ను మాజీ మంత్రి బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజంలో మానసిక ఆరోగ్యం పట్ల ప్రజల్లో అవగాహన కల్పించాల్సిన ఆవశ్యకత ఉందన్నారు. మనిషికి శారిరక చికిత్స ఎంత అవసరం మానసిక చికిత్స అంతే అవసరం అన్నారు. సమాజంలో రోజు రోజుకు విపరిత ధోరణి ఎదురు అవుతుందని..చిన్న పిల్లోడి నుంచి తల్లి ఫోన్ లాక్కొంటి ఆత్మహత్య చేసుకోవడం..మార్కులు తక్కువ వస్తే ఆత్మహత్య చేసుకోవడం వంటివి జరుగుతున్నాయని వాటిని నిర్మించడానికి మానసిక చికిత్స అవసరం అన్నారు.

# దోస్త్ చేద్దామా! ఖని ప్రభుత్వ డిగ్రీ కళాశాలతో నాణ్యమైన విద్య, ప్రశాంతమైన వాతావరణం, విశాలమైన భవనం.

**అనుభవమైన అధ్యాపకులతో విద్యా బోధన.**

**దోస్త్ అడ్మిషన్తో ప్రభుత్వ డిగ్రీ కాలేజీలో చేరండి.**

**కళాశాల ప్రిన్సిపల్ జై కిసాన్ ఓజో.**

గోదావరిఖని :గోదావరిఖనిలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల నగర నడిబొడ్డులో బస్టాండుకు సమీపంలో చుట్టుపక్క గ్రామాల విద్యార్థులకు అందుబాటులో ఉన్న మన ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఎంతోమంది మేధావులుగా ప్రభుత్వ ఉద్యోగులుగా, రాజకీయ నాయకులుగా , న్యాయవాదులుగా జర్నలిస్టులుగా, దేశ సేవలో సైతం ఈ ప్రభుత్వ కళాశాలలో చదువుకున్న వారు ఉండడం ఎంతో గర్వంగా ఉందని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ జై కిషన్ ఓజో అన్నారు. ఇలాంటి కళాశాలలో ఈ ప్రాంత విద్యార్థులే కాక చుట్టుపక్క గ్రామాల విద్యార్థులు దోస్త్ ద్వారా కళాశాలలో అడ్మిషన్ తీసుకోవాలని తెలిపారు.నాణ్యమైన విద్య, విశాలమైన భవనం.ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అనుభవజ్ఞులైన ప్రభుత్వ అధ్యాపకులచే నాణ్యమైన విద్యతోపాటు, విశాలమైన భవనంలో, పచ్చని వాతావరణంలో విద్యార్థినీ విద్యార్థులకు విద్యతోపాటు సంస్కారము, క్రమశిక్షణ పతి విద్యార్థికి అందించబడును.ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రత్యేకతలు.బిఏ, బీకాం, కంప్యూటర్ కోర్సుల తో పాటు సైన్స్ కంప్యూటర్ కోర్సులు విశాలమైన కంప్యూటర్ ల్యాబ్స్, అధునాతమైన పరికరాలతో సైన్స్ పరికరాలతో విద్యను అందించబడునని, అంతేకాకుండా కళాశాలలో విద్యార్థులకు సామాజిక సేవ అందించబడునని వాటి కొరకు ప్రత్యేకంగా మ కళాశాలలో న్. సి. సి,(ఔఅఅ ) న్. స్, స్, (ఔూూ)మరియు జె.కే. సి.ఏఐఅ, సాంస్కృతిక కార్యక్రమాలు, క్విజ్ పోటీ పోటీలతో వివిధ కోర్సులతో విద్యార్థిని విద్యార్థులకు అందించబడును, ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో చదువుకున్న వారు ఎంతోమంది విద్యార్థిని విద్యార్థులు దేశ సేవలో ఉన్నారని తెలిపారు.నిఘా నేత్రాల మధ్య విద్యార్థుల పర్యవేక్షణ, విద్యా అందించబడును.విద్యార్థినీ విద్యార్థులకు కళాశాల భవనంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా నిఘా నేత్రాల మధ్య విద్యను అందించడమే కాకుండా ప్రతి ఒక్క విద్యార్థినిల పై ప్రత్యేక శ్రద్ధ వహించడానికి మహిళా అధ్యాపకులచే ప్రతిరోజు పర్యవేక్షణ చేయబడును. కళాశాలలో జాబ్ మేళా!ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో చదువుకున్న విద్యార్థినీ విద్యార్థులకు ఎంతో మంది విద్యార్థులకు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో హైదరాబాద్, బెంగళూరు, మద్రాస్, ప్రముఖ కంపెనీ నుండి జాబ్ మేలను ఏర్పాటు చేసి ఉద్యోగ అవకాశాలు కల్పించిన చరిత్ర ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు ఉందని కళాశాల ప్రిన్సిపాల్ తెలిపారు.ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో చేరండి.ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్జై కిషన్ ఓజో.గోదావరిఖని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో దోస్త్ అడ్మిషన్ తో విద్యార్థులు అడ్మిషన్ తీసుకోవాలని కళాశాల ప్రిన్సిపల్ జై కిషన్ ఓజో తెలిపారు. విద్యార్థులకు నాణ్యమైన, విద్యతోపాటు క్రమశిక్షణ మరియు విద్యార్థిని విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ ఉంటుందని తెలిపారు. మిగతా వివరాలకు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో సంప్రదించగలరని తెలిపారు.

# 100 రోజుల ప్రణాళికలో భాగంగా 12 రోజు కార్యక్రమం..

### - బడంగ్ పేట్ మున్సిపల్ కార్యాలయంలోకమీషనర్ పీ. సరస్వతి ఆధ్వర్యంలో కార్యక్రమం నిర్వహణ..



బడంగ్పేట్, భారత శక్తి ప్రతినిధి, జూన్ 13:కమీషనర్ అండ్ డైరెక్టర్ ఆఫ్ మునిసిపల్ అడ్మినిస్ట్రేషన్ ఆదేశాల మేరకు 100 రోజుల ప్రణాళికలో భాగంగా శుక్రవారం రోజు బడంగ్ పేట్ మున్సిపల్ కార్యాలయంలో కమీషనర్ పి. సరస్వతి అధ్వర్యంలో 12వ రోజు కార్యక్రమం నిర్వహించారు. అందులో భాగంగా అల్మాస్ గూడ, మల్లాపూర్ లోని మలేరియా, డెంగ్యూలపై కమీషనర్ మాట్లడాతూ డెంగ్యూ జ్వరం అనేది బాధకరమైన, బలహీనపరిచే దోమల ద్వారా సంక్రమించే వ్యాధి, రెండవ సారి డెంగ్యూ వైరస్ సోకిన వ్యక్తులు తీవ్రమైన వ్యాధిని అభివృద్ధి చేసే ప్రమాదం చాలా తక్కువ. డెంగ్యూ జ్వరం యొక్క లక్షణాలు అధిక జ్వరం, దద్దర్లు, తల నొప్పి, కండరాలు, కీళ్ల నొప్పులు,కొన్ని తీవ్రమైన కేసుల్లో షాక్ కు దారితీస్తాయని ఇది ప్రాణాంతకం అని అవగాహన కల్పించారు. అలాగే బడంగ్ పేట్ మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ కమీషనర్ తో సమావేశం నిర్వహించి వీధి విక్రతేల సాధారణ ఆసక్తిగల సమూహాలు కొత్త స్వయం సహాయక సంఘాల ఏర్పాటు గురించి సమావేశం నిర్వహించారు.ఇట్టి కార్యక్రమంలో ఏఎంసీ శ్యామ్ సుందర్, డీఈ వెంకన్న, ఆర్.ఓ. వేణుగోపాల్ రెడ్డి, మేనేజర్ నగేశ్వరరావు, ఎస్.ఐ. వంకాయల యాదగిరి, టి.ఎం.సి. శంకర్, ఈఈ మౌనిక, వార్డు ఆఫీసర్లు, సానిటేషన్ సిబ్బంది, ఆర్.పీ.లు, ఎస్.హెచ్.జీ. మహిళలు పాల్గొన్నారు.

## జూన్ 21న జరిగే అంతర్జాతీయ యోగా దినోత్సవానికి సన్నద్ధతలో భాగంగా, విజయవాడలోని ఆల్ ఇండియా రేడియోలో యోగా కార్యక్రమం





విజయవాడ , భారత శక్తి ప్రతినిధి, జూన్ 13:జూన్ 21న జరిగే అంతర్జాతీయ యోగా దినోత్సవానికి సన్నద్ధతలో భాగంగా, విజయవాడలోని ఆల్ ఇండియా రేడియో ప్రాంగణంలో ఒక ఉత్సాహభరితమైన యోగా కార్యక్రమాన్ని నిర్వహించారు. శుక్రవారం తెల్లవారుజామున జరిగిన ఈ కార్యక్రమంలో సమాచార మరియు ప్రసార మంత్రిత్వ శాఖకు చెందిన ఆకాశవాణి, దూరదర్శన్, ప్రెస్ ఇన్ఫర్మేషన్ బ్యూరో (పిఐబీ), మరియు సెంట్రల్ బ్యూరో ఆఫ్ కమ్యూనికేషన్ (సిబిసి)తో సహా వివిధ మీడియా విభాగాలకు చెందిన 150 మందికి పైగా సిబ్బంది ఉత్సాహంగా పాల్గొన్నారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై కీలకోపన్యాసం చేస్తూ, సమతుల్య మరియు ఆరోగ్యకరమైన జీవితాన్ని సాధించడంచే పరివర్తన శక్తి యోగా కి ఉందని ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ డాక్టర్ జి. లక్ష్మీశ అన్నారు. పీఐబీ విజయవాడ అదనపు డైరెక్టర్ జనరల్ శ్రీ రాజిందర్ చౌదరి మరియు ఆల్ ఇండియా రేడియో విజయవాడ డిప్యూటీ డైరెక్టర్ జనరల్ శ్రీ ఎం. సోమేశ్వర రావు కార్యక్రమంలో గౌరవ అతిథులుగా హాజరయ్యారు. ఉత్సాహంగా యోగ సాధనలో పాల్గొన్న సిబ్బందిని వారు ప్రశంసించారు. యోగా ద్వారా ఆరోగ్యాన్ని స్వీకరించడంలో మీడియా సిబ్బంది చురుకైన భాగస్వామ్యాన్ని ప్రశంసించారు.ఉదయం 6:00 గంటలకు శిక్షణ పొందిన బోధకుల నేతృత్వంలో వివిధ యోగా ఆసనాల ప్రదర్శనతో సెషన్ ప్రారంభమైంది. ప్రభుత్వ సిబ్బందిలో సమగ్ర శ్రేయస్సు పట్ల పెరుగుతున్న అవగాహన మరియు నిబద్ధతను ప్రతిబింబిస్తూ, పాల్గొన్నవారు గొప్ప ఉత్సాహం మరియు శక్తిని ప్రదర్శించారు.ఈ సంవత్సరం ప్రత్యేక ప్రాముఖ్యతతో జరుపుకునే అంతర్జాతీయ యోగా దినోత్సవానికి ముందు దేశవ్యాప్తంగా జరుగుతున్న కార్యక్రమాల శ్రేణిలో ఈ కార్యక్రమం భాగం. జూన్ 21న విశాఖపట్నంలో జరిగే ప్రధాన కార్యక్రమానికి ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ హాజరవుతారు. విశాఖ యోగ కార్యక్రమానికి ఐదు లక్షలకు పైగా పాల్గొంటారని భావిస్తున్నారు. యోగాను ప్రజా ఉద్యమంగా మార్చడానికి మరియు శారీరక, మానసిక మరియు ఆధ్యాత్మిక ఆరోగ్యానికి దాని ప్రయోజనాలను ప్రోత్సహించడానికి భారత ప్రభుత్వం యొక్క నిరంతర నిబద్ధతను వాడవాడలా జరుగుతున్న సన్నాహక కార్యక్రమాలు ప్రతిబింబిస్తాయి.

# ఔట్సోర్సింగ్ ఉద్యోగుల పిల్లలకి తల్లికి వందనం నగదు అందించాలి

### -ఎన్నికల హామీ ప్రకారం అన్ని ప్రభుత్వ పథకాలన్నీ వర్తింపచేయాలి.



విజయవాడ, భారత శక్తి ప్రతినిధి, జూన్ 13: రాష్ట్రంలోని ప్రభుత్వ శాఖలలో పని చేస్తున్న పొరుగు సేవలు ఉద్యోగుల పిల్లలకు కూడా ప్రభుత్వం అందించే తల్లి వందనం నగదు అందజేయాలని గవర్నమెంట్ ఔట్సోర్సింగ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షులు పాణ్యం వేణు, ప్రధాన కార్యదర్శి అల్లం సురేష్ బాబు, కోశాధికారి పిబి బాలసుబ్రమణ్యం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అలాగే కూటమి ప్రభుత్వాన్ని కోరారు. తాజాగా తల్లికి వందనం పథకంలో ఔట్సోర్సింగ్ అందరిని అనర్హులుగా చూపడంతో అసోసియేషన్ రాష్ట్ర కమిటీ శుక్రవారం విజయవాడలో పత్రికా ప్రకటన విడుదల చేశారు.ఔట్సోర్సింగ్ ఉద్యోగులకు ఆప్కాస్ వ్యవస్థ వచ్చినప్పటినుండి సి ఎఫ్ ఎం ఎస్ కు ఆధార్ జత చేయడంతో ఆన్లైన్లో ప్రభుత్వ ఉద్యోగిగా చూపిస్తుంది. దీంతో ప్రభుత్వ పథకాలన్నీ ఔట్సోర్సింగ్ ఉద్యోగులు కోల్పోవడం జరిగింది. తాజాగా తల్లికి వందనం పథకం ఔట్సోర్సింగ్ ఉద్యోగి పిల్లలకు వర్తింపజేయక వీరిని అనర్హులుగా గుర్తించారు. రేషన్ కార్డులు, తల్లికి వందనం పాటు ప్రభుత్వ పథకాలకు అర్హత కల్పించి న్యాయం చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని గవర్నమెంట్ ఔట్సోర్సింగ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కమిటీ కోరింది.ప్రజలు మెచ్చిన కూటమి ప్రభుత్వం అధికారంలోనికి రాకముందు ఎన్నికల వాగ్దానంలో భాగంగా రాష్ట్రంలోని ఔట్సోర్సింగ్ ఉద్యోగులందరికీ అన్ని ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందిస్తామని ప్రకటించింది. ఎన్నికల మేనిఫెస్టోలో చూపిన విధంగా రాష్ట్రంలోని ఔట్సోర్సింగ్ ఉద్యోగులందరికీ తల్లికి వందనం తో పాటు అన్ని సంక్షేమ పథకాలు వర్తింప చేస్తూ ప్రభుత్వ ఉత్తర్వులు ఇవ్వాలని గవర్నమెంట్ ఔట్సోర్సింగ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ తరపున ప్రభుత్వాన్ని కోరారు. చాలీచాలని వేతనాలతో అంకితభావంతో కష్టపడి ప్రభుత్వ లక్ష్యాలను నెరవేరుస్తుండగా ప్రభుత్వ పథకాలు నిలిపివేసిన కారణంగా ఆర్థిక భారం ఏర్పడి నష్టపోవాల్సి వస్తుందన్నారు. కూటమి ప్రభుత్వం రాష్ట్రంలోని ఔట్సోర్సింగ్ ఉద్యోగుల బాధలను ఆలకించి ప్రస్తుతం అందరితో పాటు ఔట్సోర్సింగ్ ఉద్యోగులకు కూడా తల్లికి వందనం నగదు మంజూరు చేస్తూ అన్ని ప్రభుత్వ సంక్షేమ పథకాలు వర్తించేలా అర్హత కల్పించి ప్రభుత్వం వెంటనే ఉత్తర్వులు ఇవ్వాలని గవర్నమెంట్ ఔట్సోర్సింగ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరింది. ఈమేరకు గవర్నమెంట్ ఔట్సోర్సింగ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ ఆంధ్రప్రదేశ్ వారు తల్లికి వందనం ముఖ్యమంత్రి కి, ఇతర మంత్రులకు వినతి పత్రాలు సమర్పించారు.

# జర్నలిస్టులకు అండగా టిడబ్ల్యూజేఎఫ్

### - ఘనంగా టిడబ్ల్యూజేఎఫ్ తృతీయ మహాసభలు
### -ఏకగ్రీవంగా హనుమకొండ జిల్లా నూతన కమిటీ ఎన్నిక
### -అధ్యక్ష కార్యదర్శులుగా టీవీ రాజు గౌడ్, అంతడుపుల శ్రీనివాస్.





ఉమ్మడి వరంగల్ బ్యూరో(భారత శక్తి)జూన్13: తెలంగాణ రాష్ట్రంలో వర్కింగ్ జర్నలిస్టులందరికీ తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ టిడబ్ల్యూజేఎఫ్ అండగా ఉంటుందని టిడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర అధ్యక్షు కార్యదర్శులు మామిడి సోమయ్య బి బసవు అన్నారు. శుక్రవారం హనుమకొండ బాలసముద్రంలోనే గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్ లో తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ మూడవ మహాసభలు జరిగింది. ఈ సభకు హనుమకొండ టీ డబ్ల్యూ హనుమకొండ జిల్లా అధ్యక్షులు టీవీ రాజు గౌడ్ అధ్యక్షత వహించగా ముఖ్య అతిథులుగా రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు మామిడి సోమయ్య, బి బసవ పున్నయ్య హాజరయ్యారు. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షులు మామిడి సోమయ్య మాట్లాడుతూ రాష్ట్రంలోని జర్నలిస్టులకు సంక్షేమం కోసం పాటుపడుతున్న ఒకే ఒక్క ఫెడరేషన్ టిడబ్ల్యూజేఎఫ్ మాత్రమేనని అన్నారు. రాష్ట్రంలో ఉన్న మిగతా రెండు యూనియన్ల కన్నా మా టిడబ్ల్యూజేఎఫ్ యూనియన్ బలపడుతుందని ధీమా వ్యక్తం చేశారు. కొందరు యూనియన్ నాయకులు మా యూనియన్ బలపడుతుందని ఈర్షతో మాపై అనుచిత వ్యాఖ్యలు చేస్తున్నారు ఆ రెండు యూనియన్ల గత ప్రభుత్వానికి వంతపడితే ప్రస్తుత ప్రభుత్వానికి మరొక యూనియన్ వంత పాడుతుందని ఎద్దేవా చేశారు. జిల్లాలోని టీ డబ్బులు జేఏఫ్ యూనియన్ బలోపాతం చేస్తున్న జిల్లా నాయకులకు అభినందించారు. టిడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బి బసవ పున్నయ్య మాట్లాడుతూ జర్నలిస్టులకు గత ప్రభుత్వం నుండి ఎలాంటి సంక్షేమ పథకాలు చేపట్టలేదని జర్నలిస్టులకు అనేక సౌకర్యాలు కల్పిస్తామని అధికారంలోకి వచ్చిన ప్రస్తుత ప్రభుత్వం కూడా జర్నలిస్టులకు మొండి చేయి చూపిందని అన్నారు. కనీసానికి వర్కింగ్ జర్నలిస్టులకు కొత్తగా అక్రిడేషన్ ఇవ్వకుండా మూడు నెలలకు ఒకసారి స్టిక్కర్ల పేరుతో కాలాపన చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పటికైనా జర్నలిస్టుల సంక్షేమం గురించి ఆలోచించి వారికి న్యాయం చేయాలని కోరారు అదేవిధంగా వెంటనే జర్నలిస్టులకు నూతన అక్రిడేషన్లు జారీ చేసి హెల్త్ కార్డులు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. టిడబ్ల్యూజే జాతీయ కార్యదర్శి ఆనందం మాట్లాడుతూ రాష్ట్రంలోని వర్కింగ్ జర్నలిస్టులకు అందరికీ 20 వేల రూపాయల పెన్షన్ ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. టి డబ్బులు జేయఫ్ రాష్ట్ర కార్యదర్శి బొక్క దయాసాగర్ మాట్లాడుతూ టిడబ్ల్యూజేఎఫ్ యూనియన్ పై అనుచిత వ్యాఖ్యలు చేసిన వివిధ సంఘం నాయకులు వెంటనే క్షమాపణ చెప్పాలని హెచ్చరించారు.తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ హనుమకొండ జిల్లా కమిటీ అధ్యక్షులు టీ.వీ.రాజు,కార్యదర్శి అంతడుపుల శ్రీనివాస్, కోశాధికారి ఈసంపల్లి రమేష్, ఉపాధ్యక్షులు దామెర రాజేందర్, సంయుక్త కార్యదర్శి మంద రాజేష్,ఈర్ల తిలక్, కార్యవర్గ సభ్యులు కొంద్రు దయాకర్, ఎల్లంకి జగపతిరావు, మారుపట్ల శంకర్, కే. ప్రవీణ్, డి. రవీందర్, ఏకు రవికుమార్, ఎం. ఎస్. రావు, సయ్యద్ అలీ, బొల్లపల్లి రాజు ఏకగ్రీవంగా నియమించారు. దీనితోపాటుగా నేషనల్ కౌన్సిల్ సభ్యులు చుంచు ఐలయ్య, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు బొక్క దయ సాగర్, పోలమారి గోపాల్, జిల్లా ఎలక్ట్రానిక్ మీడియా కమిటీ అధ్యక్షులు గూడెల్లి నాగేందర్, కార్యదర్శి దాసరి విజయ్ కుమార్, కోశాధికారి బానోత్ దేవేందర్, వరంగల్ పశ్చిమ నియోజకవర్గం కమిటీ అధ్యక్షులుగా గిరెడ్డి అనిల్ రెడ్డి, కార్యదర్శి దామర వెంకటేష్, కోశాధికారి గూగులోతు హుస్సేన్ నాయక్ లను నియమించినట్లు రాష్ట్ర అధ్యక్షులు మామిడి సోమయ్య, ప్రధాన కార్యదర్శి బి. బసవ పున్నయ్య లు ప్రకటించారు.

# పేద విద్యార్థులకు కార్పొరేట్ స్థాయిలో విద్యను అందించడమే ప్రభుత్వ లక్ష్యం

### బడి బాట కార్యక్రమంలో ప్రభుత్వ విప్ ఆది.



వేములవాడ,జూన్ 13 (భారత శక్తి) : ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులకు కార్పొరేట్ స్థాయి విద్య అందించడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యమని ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ అన్నారు. శుక్రవారం వేములవాడ పట్టణంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ బడి బాట కార్యక్రమంలో పాల్గొని విద్యార్థిని విద్యార్థులకు పాఠశాల దుస్తులు, పాఠ్యపుస్తకాలను పంపిణీ చేశారు.అనంతరం అంగన్వాడీ విద్యార్థులకు అక్షరఅభ్యాసం నిర్వహించారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రిగా రేవంత్ రెడ్డి పేద విద్యార్థులకు మెరుగైన వసతులు అందించడమే లక్ష్యంగా ముందుకు వెళుతున్నారని పేర్కొన్నారు. ఇప్పటికే రాష్ట్రంలోని గురుకులాల్లో డైట్ చార్జీలు 40%, కాస్మోటిక్ చార్జీలు 200% పెంచారని గుర్తు చేశారు.రాష్ట్రంలోనే విద్యార్థులందరికీ ఒకే రకమైన నాణ్యమైన రుచికరమైన పౌష్టిక ఆహారం అందించడానికి ఒకే మెను తయారుచేసి అందిస్తున్నామని వివరించారు.ఉపాధ్యాయులు చెప్పేది వింటూ తల్లిదండ్రుల నమ్మకాన్ని వమ్ము చేయకుండా ముందుకు పోవాలని పిలుపు ఇచ్చారు.ప్రభుత్వం నాణ్యమైన ఉపాధ్యాయులతో విద్యా బోధన చేస్తుందని తెలిపారు.విద్యా రంగానికి పెద్ద పీట వేస్తూ ప్రజా ప్రభుత్వంలో డీఎస్సీ ద్వారా ఉపాధ్యాయ నియామకాలను చేపట్టిరన అన్నారు.విద్యార్థులు ఉపాధ్యాయులు చెప్పేది సద్వినియోగం చేసుకొని ఉత్తమ ఫలితాలు సాధించాలని ఆకాంక్షించారు.రాష్ట్రంలోని ప్రతి పెద విద్యార్థికి కాంగ్రెస్ ప్రభుత్వం అండగా ఉంటుందని అన్నారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వేములవాడ నియోజకవర్గంలో ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్లో నిర్మాణం కోసం 200 కొట్లు ప్రభుత్వం మంజూరు చేశారని పేర్కొన్నారు.రాష్ట్రంలోని ఎస్సి, ఎస్టీ, బీసీ విద్యార్థులకు సైతం ఇంటర్నేషనల్ స్థాయిలో విద్య అందిస్తున్నామన్నారు. అలాగే రుద్రంగి మండల కేంద్రంలో అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్స్ మంజూరు చేయడం జరిగిందని తెలిపారు.విద్యార్థులు సమయాన్ని వృధా చేయకుండా కష్టపడి చదివి జీవితంలో ఉన్నత స్థానానికి ఎదగి తల్లిదండ్రుల ఆశాయలను నెరవేర్చాలన్నారు.రాష్ట్రంలో విద్య సంవత్సరం మొదలు కాక ముందే రాష్ట్రంలోని ఆయా పాఠశాలల్లో విద్యార్థులకు దుస్తులు, పాఠ్యపుస్తకాలు అందుబాటులో ఉంచడం జరిగిందని తెలిపారు. అమ్మ ఆదర్శ పాఠశాలల క్రింద రాష్ట్రంలోని పాఠశాలల్లో అనేక కోట్లతో మౌలిక వసతుల కల్పించడం జరిగిందని తెలిపారు. అంతేకాకుండా ఉపాధ్యాయలు ఎన్నో ఏళుల్గా ఎదురుచూస్తున్న టీచర్లు ఒక చక్కటి వేదిక బదిలీలు ప్రజా ప్రభుత్వంలో చేయడం జరిగిందన్నారు.వేసవి కాలంలో రాష్ట్ర ప్రభుత్వం టీచర్ల కు ప్రత్యేక శిక్షణ శిబిరాలను ఏర్పాటు చేసుకోవడం జరిగిందన్నారు. త్వరలోనే నియోజకవర్గ పరిధిలోని పాఠశాలలోని ఉపాధ్యాయునీ ఉపాధ్యాయులతో ఒక ప్రత్యేక సమావేశం ఏర్పాటు ఎర్పాటు చేయాలని అధికారులకు సూచించారు.ఈ సమావేశం పాఠశాల బలేపోతం,పాఠశాలల్లో సమస్యల పరిష్కారానికి వేదికగా నిలుస్తుందని పేర్కొన్నారు.

# ప్రజల ఆకాంక్షలను నెరవేర్చడమే లక్ష్యంగా సీఎం కృషి: మాజీ ఎమ్మెల్యే ఎస్ సి వి

రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ప్రజల ఆకాంక్ష మేరకు పని చేస్తూ రాష్ట్రాన్ని ఆర్థికంగా బలోపేతం చేస్తూ అభివృద్ధి సంక్షేమ ఫలాలను ప్రజలకు అందించడంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కృషి ఎనలేనిదని శ్రీకాళహస్తి మాజీ ఎమ్మెల్యే ఎస్ సి వి నాయుడు అన్నారు. గాడి తప్పిన రాష్ట్రాన్ని రాత్రింబవళ్లు కష్టపడి అభివృద్ధి పథంలో నడిపిస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబు ను అభినందించాల్సిన మాజీ సీఎం జగన్మోహన్ రెడ్డి ఆయన అనుచరులు అర్థరహిత విమర్శలతో ప్రజలు మరింత ఛీ కొట్టించుకునే విధంగా వ్యవహరిస్తున్నారని దుయ్యబట్టారు. ఇప్పటికైనా బుద్ధి తెచ్చుకుని జగన్ రాష్ట్ర అభివృద్ధికి సహకరించాలని ఎస్సివి నాయుడు కోరారు. అమరావతి మహిళలను అవమానపరిస్తే రాష్ట్రంలోని మహిళలందరినీ అవమానపరిచినట్లేనని అనేది వైసిపి నాయకులు గుర్తించుకోవాలన్నారు.

రాష్ట్రంలో కూటమి ప్రభుత్వము వచ్చి ఏడాది పూర్తయిన సందర్భంగా శ్రీ కాళహస్తిలో మాజీ ఎమ్మెల్యే ఎస్సీవీ నాయుడు ఆధ్వర్యంలో కూటమి నాయకులు ఆనందోత్సవం జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఎస్ సి వి నాయుడు మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాయకత్వంలో టిడిపి జనసేన బీజేపీ ఉమ్మడిగా ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసి రాష్ట్రాన్ని అక్షర క్రమంలోనే కాకుండా ఆర్థికంగాను, అభివృద్ధి పరంగాను అగ్రగామిగా తీర్చిదిద్దడం లో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు చేస్తున్న కృషి అమోఘం అన్నారు.ఏడాది పూర్తయిన సందర్భంగా ప్రజలకు ఇచ్చిన మాట ప్రకారం అమ్మ కు వందనం సంక్షేమ పథకానికి శ్రీకారం చుట్టడం హర్షనియమన్నారు. ఆగస్టు 15న మహిళలకు ఉచిత బస్సులు పథకాన్ని అమలు చేయనున్నారని, ఈనెల 20వ తేదీన రైతులకు అన్నదాత సుఖీభవ పథకాన్ని అమలు చేయనున్నారని, అన్ని వర్గాల ప్రజల ఆకాంక్షలను నెరవేర్చే దిశగా కూటమి ప్రభుత్వం పని చేస్తుందన్నారు.

# యోగాతో సంపూర్ణ ఆరోగ్యం: జిల్లా రెవెన్యూ అధికారి విశ్వేశ్వర నాయుడు

### -యోగాంధ్ర మాసోత్సవాల్లో భాగంగా.. కడప శిల్పారామంలో యోగాసనాలు



కడప, జూన్ 13(భారత శక్తి) : యోగా మన దైనందిన జీవితంలో.ఒక భాగంగా మారితే.. సంపూర్ణ ఆరోగ్యం మన సొంతం అవుతుందని జిల్లా రెవెన్యూ అధికారి విశ్వేశ్వర నాయుడు పేర్కొన్నారు.యోగాంధ్ర మాసోత్సవాల్లో భాగంగా కడప శిల్పారామంలో.. కడప నగరపాలక సంస్థ, జిల్లా పర్యాటక శాఖ ఆధ్వర్యంలో నగర ప్రజలు, అన్ని శాఖల అధికారులకు యోగా మాస్టర్ ట్రైనర్లు యోగాసనాలు వేయించారు.ఈ కార్యక్రమంలో యోగాసనాలపై అవగాహన, శిక్షణ ఇవ్వడం జరిగింది జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా రెవెన్యూ అధికారి విశ్వేశ్వర నాయుడు హాజరై యోగాసనాలు వేసి అందరిలో స్ఫూర్తిగా నింపారు.

లిలి ఈ సందర్భంగా డిఆర్వో మాట్లాడుతూ.. జూన్ 21న 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకుని నిర్వహించిన ఈ యోగా కార్యక్రమానికి విశేష స్పందన లభించిందన్నారు. యోగా సాధనతో మానసిక సమస్యలకు, శారీరక రుగ్మతల నుండి విముక్తి లభిస్తుందన్నారు. మంచి ఫలితాలు ఇస్తుందన్నారు. యోగా దినోత్సవం సందర్భంగా ప్రతి ఒక్కరూ యోగాసనాలపై అవగాహన పెంచుకోవాలన్నారు. యోగా ఆసనాలు వేయడం ద్వారా.. క్రమశిక్షణ, మెరుగైన జీవన విధానం అలవడుతుందన్నారు. ప్రతి ఒక్కరూ యోగాని నిత్యజీవితంలో భాగం చేసుకోవాలని, జిల్లా యంత్రాంగం, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఏర్పాటు చేసిన కార్యక్రమాల్లో విస్తృతంగా పాల్గొనాలని కోరారు. ఈ కార్యక్రమంలో కడప అదనపు మునిసిపల్ కమిషనర్ రాకేష్ చంద్, జిల్లా పర్యాటక అధికారి సురేష్ కుమార్, మెప్మా ప్రాజెక్ట్ డైరెక్టర్ కిరణ్ కుమార్, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ రంగస్వామి, డిఎమ్ హెచ్ఓ డా.నాగరాజు, డిఎస్డిఒ జగన్నాథ రెడ్డి, ఆయుష్ నోడల్ అధికారులు, పలువురు ఉద్యోగులు, ఎన్జీవో ప్రతినిధులు, మహిళా సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

# కార్పొరేటర్ మరుపిళ్ళ రాజేష్ శ్రీ అన్నపూర్ణాదేవి హై స్కూల్ విద్యార్థులకు టెక్స్ట్ బుక్ లు, నోట్ బుక్స్ లు పంపిణీ



విజయవాడ, భారత శక్తి ప్రతినిధి, జూన్ 13:ఈరోజు 51 వ డివిజన్లోని శ్రీ అన్నపూర్ణాదేవి హై స్కూల్ నందు 51 డివిజన్ కార్పొరేటర్ మరుపిళ్ళ రాజేష్ స్కూల్ విద్యార్థులకు టెక్స్ట్ బుక్ లు, నోట్ బుక్స్ లు పంపిణీ చేశారు.

ఈ సందర్భంగా కార్పొరేటర్ మరుపిళ్ళ రాజేష్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబునాయుడు, ఉప ముఖ్యమంత్రి శ్రీ కొణిదెల పవన్ కళ్యాణ్, విద్యాశాఖ మంత్రి శ్రీ నారా లోకేష్ ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన విద్యా కానుకలను శాసనసభ్యులు శ్రీ యలమంచిలి సత్యనారాయణ చౌదరి (సుజనా) చొరవతో స్కూల్స్ ప్రారంభమైన రోజునే విద్యార్థులకు పుస్తకాలు పంపిణీ జరగాలని అధికారులకు సూచించి ఈరోజు పిల్లలందరికీ పుస్తకాలను మరియు నోట్ పుస్తకాలను అందించడం జరిగిందని తెలియజేశారు.

అలాగే ప్రభుత్వం పేద మధ్యతరగతి వారి పిల్లలు చదువుకు దూరం కాకూడదని, వారికి అన్ని సదుపాయాలు అందిస్తూ పాఠ్య పుస్తకాలు నోట్ పుస్తకాలు అలాగే యూనిఫామ్, బూట్లు అందిస్తూ మరియు పిల్లల ఆరోగ్యం పైగా శ్రద్ధ వహిస్తూ, వారికి మధ్యాహ్న భోజనం పథకం కింద పౌష్టికాహారం అందిస్తూ పిల్లల ఉజ్వల భవిష్యత్తుకు శ్రీకారం చుట్టారని తెలిపారు.

ఈ కార్యక్రమంలో అన్నపూర్ణాదేవి హై స్కూల్ హెడ్మాస్టర్ వెంకటేశ్వరరావు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# వియత్నాం విద్యార్థులకు శిక్షణ ఇవ్వనున్న గీతం అధ్యాపకుడు

### -రెండు వారాల వర్క్ షాప్ నిర్వహణ కోసం తరలి వెళ్తున్న డాక్టర్ నిరంజన్ అప్పస్వామి



పటాన్‌చెరు, జూన్ 13 (భారత శక్తి ): గీతం స్కూల్ ఆఫ్ టెక్నాలజీలోని సీఎస్ఈ విభాగం అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ నిరంజన్ అప్పస్వామి వియత్నాం విద్యార్థులకు సైబర్ సెక్యూరిటీపై శిక్షణ ఇవ్వనున్నారు. హోచిమిన్ సిటీలోని వియెన్ డాంగ్ కళాశాల సైబర్ సెక్యూరిటీపై రెండు వారాల కార్యశాల నిర్వహించడానికి ఆయనను అధికారికంగా ఆహ్వానించింది. దీనిని జూన్ 16 నుంచి జూలై 1, 2025 మధ్య నిర్వహించనున్నారు. డాక్టర్ నిరంజన్ అంకితభావంతో కూడిన విద్యావేత్త, పరిశోధకుడు, సైబర్ సెక్యూరిటీ విద్య, అభ్యాసాన్ని అభివృద్ధి చేయడంలో బలమైన నిబద్ధత కలిగి ఉన్నారు. ఆన్ లైన్ సైబర్ దాడులకు వ్యతిరేకంగా వినియోగదారుల రక్షణ కోసం ఆయన పరిశోధన చేశారు. దాదాపు 21 పాఠ్య పుస్తకాలతో పాటు సీ, సీ++, జావా, పైథాన్, డేటా స్ట్రక్చర్స్, నెట్ వర్క్ సెక్యూరిటీ వంటి సంక్లిష్ట విషయాలను సరళీకరించి, అభ్యాసకులకు అందుబాటులోకి తెచ్చారు.డాక్టర్ నిరంజన్ ఇప్పటివరకు 12 పరిశోధనా పత్రాలను (నాలుగు వెబ్ ఆఫ్ సైన్స్ లో, ఎనిమిది స్కోపస్ లో) ప్రచురించారు. మెషిన్ లెర్నింగ్, సైబర్ సెక్యూరిటీ, అసాధారణ గుర్తింపు (అనామలీ డిటెక్షన్), గోప్యతను (ఫిషింగ్) దొంగిలించకుండా నివారించడం, సురక్షిత పంపిణీ (సెక్యూర్ కీ డిస్ట్రిబ్యూషన్) వంటివాటిలో ఆయన నైపుణ్యం సాధించారు. డాక్టర్ నిరంజన్ కు విద్య పట్ల ఉన్న అంకితభావం తరగతి గదిని దాటి విస్తరించి, 'ప్రోగ్రామింగ్ విత్ నిరంజన్' పేరిట యూట్యూబ్ ఛానెల్ ద్వారా పలువురికి నాణ్యమైన విద్యా విషయాలను అందిస్తున్నారు. సాంకేతిక సమాజంపై ఆయన గణనీయమైన ప్రభావాన్ని గుర్తించి, ఆయన చేసిన కృషికి గుర్తింపుగా ఐ ట్రిపుల్ ఈలో సీనియర్ సభ్యత్వంతో పాటు ఐఈటీఈ ఇండియా ఫెలోషిప్ ను కూడా ఇచ్చి సత్కరించారు. కోర్ జావా, ఫ్లట్టర్ ప్రోగ్రామింగ్, కృత్రిమ మేధస్సు (ఏఐ) వినియోగంపై డాక్టర్ నిరంజన్ అనేక అంతర్జాతీయ కార్యశాలలను నిర్వహించి, కంప్యూటింగ్, సైబర్ సెక్యూరిటీలో జ్ఞాన అంతరాలను తగ్గించేందుకు యత్నించారు.వియత్నాంలో శిక్షణతో పాటు బోధించే అవకాశం అందుకున్న డాక్టర్ నిరంజన్ ను గీతం ఉన్నతాధికారులు అభినందించి, అంతర్జాతీయ విద్యా కార్యకలాపాలలో ఆయన విజయం కొనసాగాలని అభిలషించారు.

# భైంసా పోలీస్ డేగ కన్ను.


### భైంసాలో పీడీఎస్ బియ్యం పట్టివేత



భారత శక్తి ఉమ్మడి అదిలాబాద్ జిల్లా బ్యూరో, జూన్ 13: నిర్మల్ జిల్లా భైంసాలోని గాంధీ గంజ్ ప్రాంతం నుంచి బస్టాండ్ వెళ్లే మార్గంలోని చౌరస్తా వద్ద అక్రమంగా తరలిస్తున్న రేషన్ బియ్యాన్ని పట్టుకున్నట్లు పోలీసులు తెలిపారు. బొలెరోలో అక్రమంగా తరలిస్తుండగా 25 క్వింటాళ్ల బియ్యాన్ని స్వాధీనం చేసుకున్నారు. బియ్యంతో పాటు వాహనాన్ని పోలీస్ స్టేషన్ కు తరలించారు. అనంతరం సివిల్ సప్లయ్స్ అధికారులకు వారిని అప్పగించినట్లు పోలీసులు వెల్లడించారు.

# ఒక మనిషి జీవితాన్ని కాపాడటమంటే మొత్తం మానవాళి నే కాపాడినట్లు!

### -రక్తానికి మరొక ప్రత్యామ్నాయం లేదు
### -భారత దేశంలో ప్రతి 3 సెకండ్లకు ఒకరికి రక్త మార్పిడి అవసరం
### -ఒక్కసారి రక్తం ఇస్తే అది ముగ్గురికి ఉపయోగం
### జూన్ 14న ప్రపంచ రక్తదాతల దినోత్సవం పురస్కరించుకొని సామాజిక కార్యకర్త, రక్తదాత పుట్టా రామకృష్ణ పై ప్రత్యేక కథనం.




విజయవాడ, భారతశక్తి ప్రతినిధి,జూన్ 13:ఒక మనిషి జీవితాన్ని కాపాడటమంటే మొత్తం మానవాళి నే కాపాడినట్లని మన పెద్దలు చెప్పారు. దీనికి ప్రత్యక్ష ఉదాహరణ మనం చేసే రక్తదానమే. అత్యవసర సమయాల్లో రక్తదానం చేసిన వారు సాక్షాత్తు భగవంతుడితో సమానం. ప్రమాదాలలో తీవ్ర గాయాలపాలైన వారికి అవసరమైన రక్తం ఎక్కించడం ద్వారా ప్రాణాలు నిలుస్తున్నాయి. కొన్ని రకాల వ్యాధుల బారిన పడిన వారికి తరుచూ రక్తం ఎక్కించాల్సి ఉంటుంది. అవసరమైన సమయంలో ఆరోగ్యవంతులు ఇచ్చే రక్తం విలువ వెలకట్టలేనిది. ఎవరైనా నిజాయితీగా రక్తదానం చేయాలి. ఎందుకంటే రక్తదానం చేసేవారిలో ఉన్న కొన్ని రకాల జబ్బులు వారికి తెలియకుండానే ఇతరులకు సంక్రమించే అవకాశం ఉంది. అనారోగ్యం తో బాధపడేవారు, ప్రమాదాలలో గాయపడిన వారికి రక్తం అవసరం ఉంటుంది. వారికి రక్తం ఇవ్వడానికి గతంలో అనేక భయాందోళనలు వ్యక్తమవగా రానురాను పరిస్థితిలో మార్పు వచ్చింది. యువత పెద్ద ఎత్తున స్వచ్ఛందంగా రక్తదానం చేసేందుకు ముందుకు వస్తున్నారు. ఈ కోవలోకే వస్తారు సీడప్ లో పనిచేస్తున్న సామాజిక కార్యకర్త పుట్టా రామకృష్ణ. ప్రపంచ రక్తదాతల వారోత్సవాలు పురస్కరించుకొని రక్తదాత పుట్టా రామకృష్ణ గురించి తెలుసుకోవాల్సిన అవసరం వుంది. అనకాపల్లి జిల్లా మాడుగుల కు చెందిన రామకృష్ణ గత కొన్నేళ్లుగా ఉపాధి కల్పన %ఓ% వ్యవస్థాపన అభివృద్ధి సంస్థ లో పని చేస్తూ తీరిక వేళ్లల్లో తెలుగు రాష్ట్రాలలో రక్తదానం పై అవగాహన కల్పిస్తున్నారు. సామాజిక వేత్త పుట్టా రామకృష్ణ ఇప్పటివరకు 59 సార్లు రక్తదానం చేయడం ద్వారా పలువురి మన్ననలను పొందుతూ, యువతకు ఆదర్శప్రాయమవుతున్నారు. రక్తదానం పై రామకృష్ణ తో మాట్లాడగా రక్తానికి మరొక ప్రత్యామ్నాయం లేదని, భారత దేశంలో ప్రతి 3 సెకండ్లకు ఒకరికి రక్త మార్పిడి అవసరం ఉందని, మనం ఒక్కసారి రక్తం ఇస్తే అది ముగ్గురికి ఉపయోగ పడుతుందని పేర్కొన్నారు. దాతలు దానం చేసిన రక్తాన్ని 3 రూపాల్లో విభజిస్తారన, అవి రెడ్ సెల్స్, ప్లాస్మా , ప్లేట్లెట్స్ గా మూడు రకాలని ముగ్గురికి వారి వారి అవసరాలను బట్టి అందిస్తారని తెలిపారు. రక్తాన్ని సేకరించడంతోపాటు తాను ముందుండి రక్తదానం చేయడం ద్వారా ఆదర్శంగా నిలుస్తున్నారు రామకృష్ణ. రక్తదానం అంటే ఒక పిచ్చి అనుకోవాలి. రక్తదానం చెయ్యడమే కాకుండా ఎందరిచేతో రక్తదానం చేయించడం జరిగింది. రక్తదానం గత 26 ఏళ్లగా చేస్తున్నప్పటికీ ఉదోగారిత్యా హైదరాబాద్ వెళ్లిన తర్వాత 18 ఏళ్లగా చేస్తున్న రక్తదానం మాత్రం 59 సార్లు చేసినట్టుగా తెలుస్తుంది. రామకృష్ణ ఎక్కువుగా యువత తో మొదటిసారిగా రక్తదానం చేయించడానికే ప్రోత్సహిస్తారు. తలసీమియా వ్యాధిగ్రస్తులకు ప్రత్యేక రక్తదాన శిబిరాలు ఏర్పాటు చెయ్యడం పరిపాటిగా పేర్కోవచ్చు. తెలుగు రాష్ట్రాల్లో రామకృష్ణ ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరాల్లో అప్పటి హోమ్ శాఖ ప్రిన్సిపాల్ సెక్రటరీ రాజీవ్ త్రివేది, పలువురు ఐఏఎస్, ఐపీఎస్ అధికారులు, సినీ ప్రముఖులు హాజరైన సందర్భలున్నాయి. రామకృష్ణ సేవలకు అలహాబాద్ అప్పటి చీఫ్ జస్టిస్, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ఇండియన్ రెడ్ క్రాస్ చైర్మన్ అంబటి లక్ష్మణ రావు మెచ్చుకొని రెడ్ క్రాస్ లో వివిధ బాధ్యతలు అప్పగించారు. తీరికి వేళల్లో యువతకు, కళాశాల విద్యార్థులకు రక్తదానం పై, సామాజిక భాధ్యతగాపై అవగాహనా కల్పిస్తూ మొదటి సారి రక్తదానం చేసేటట్టు ప్రోత్సాహం ఇచ్చేవారు. రక్తదానం కోసం సామాజిక మాధ్యమాల్లో అవగాహన కల్పిస్తూ దాతల సహకారం తో ఇప్పటికి సుమారు 1400 మందికి పైగా కొత్తవారిని ప్రోత్సహించి రక్తదానం చేయించడం జరిగింది. వాట్సాప్ గ్రూపులు ఏర్పాటు చేసి అత్యవసర పరిస్థితుల్లో హాస్పిటలలో చికిత్స పొందుతున్నవారికి ఏడాది కి సుమారు 400 నుండి 600 మందితో నేరుగా హాస్పిటల్ కు వెళ్లి రక్తం ఇప్పించడం జరుగుతుంది. రామకృష్ణ పిలుపు కు దాతలు కూడా సకాలం లో రక్తాన్ని అందిస్తున్నారు. భారత దేశంలో ప్రతి 3 సెకండ్లకు ఒకరికి రక్త మార్పిడి అవసరమని, రక్తదానం ద్వారా కేన్సర్ బారిన పడే అవకాశాల్ని తగ్గించి నివారించవచ్చని వైద్యులు పేర్కొన్నట్టు రామకృష్ణ తెలిపారు.ప్రతి 3 నెలలకు మగవారు, ప్రతి 4 నెలలకు మహిళలు రక్తదానం చెయ్యవచ్చని తెలిపారు. తాను ప్రతి మూడు నెలలకొకసారి రక్తదానం చేస్తానని, ప్రతి ఒక్కరు రక్తదానం చెయ్యడానికి ముందుకు రావాలని కోరారు. రక్తదానం పై అవగాహన కు ఇప్పటివరకు మూడు సార్లు ఆంధ్రప్రదేశ్, తెలంగాణ గవర్నర్ల చేతులమీదుగా ఉత్తమ మోటివేటర్ గా, ఉత్తమ సేవ అవార్డు తో పాటు రెండు బంగారు పథకాలు, ఒక సిల్వర్ పతాకం రామకృష్ణ అందుకున్నారు. రక్తదానం చేయడానికి ఆసక్తి ఉన్న వాళ్ళు ఎవ్వరైనా ఎప్పుడైనా తనని సంప్రదించవచ్చని ఇటీవల సామాజిక మాధ్యమాల ద్వారా తెలియజేసారు.

# అభివృద్ధి పనుల్లో ఖమ్మంను ఆదర్శంగా తీర్చిదిద్దుతా!

### -రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, చేనేత జౌళి శాఖల మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు
### -నాట్ల కంటే ముందే రైతుల బ్యాంకు ఖాతాలో రైతు భరోసా జమ
### -గ్రామాలను పరిశుభ్రంగా ఉంచుకుంటే మనకు రోగాలు రావు



ఖమ్మం ప్రతినిది (భారత శక్తి న్యూస్ ), జూన్ 13:అభివృద్ధి పనుల్లో ఆదర్శంగా ఖమ్మంను తీర్చిదిద్దుతామని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, చేనేత జౌళి శాఖల మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వర రావు అన్నారు.శుక్రవారం మంత్రివర్యులు రఘునాథపాలెం మండలంలో పర్యటించి రోడ్డు, డ్రైన్ నిర్మాణ పనులకు శంకుస్థాపన, ప్రారంభోత్సవాలు చేశారు.రేగులచలక గ్రామం ఎస్సీ కాలనీలో 20 లక్షలతో నిర్మించనున్న అంతర్గత సీసీ రోడ్లు, డ్రైన్ నిర్మాణ పనులకు మంత్రి శంకుస్థాపన, రేగులచలకలో 22 లక్షల 50 వేలతో నిర్మించిన అంతర్గత రోడ్లను ప్రారంభోత్సవం చేసారు.కోయచలక గ్రామం ఎస్సీ కాలనీలో 20 లక్షలతో నిర్మించనున్న అంతర్గత సీసీ రోడ్లు, డ్రైన్ నిర్మాణ పనులకు, కోయచలక నుండి కామాంచికల్ వరకు 2 కోట్ల 50 లక్షలతో నిర్మించనున్న బి.టి. రోడ్డు నిర్మాణ పనులకు మంత్రి శంకుస్థాపన, కోయచలకలో 16 లక్షలతో నిర్మించిన అంతర్గత సీసీ రోడ్లను ప్రారంభోత్సవం చేసారు. కోయచలక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో ఏర్పాటు చేసిన సభలో మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ సంక్షేమ కార్యక్రమాలను కొనసాగిస్తూ ప్రజలకు అవసరమైన అభివృద్ధి పనులు చేపట్టడం జరుగుతున్నదని అన్నారు. గ్రామ అభివృద్ధి కోసం అందరూ ప్రశాంతంగా, కలిసి మెలిసి పని చేసుకోవాలని ఆయన సూచించారు. రాష్ట్రంలో గత పాలకులు ప్రజలకు అందించిన సంక్షేమ పథకాలను కొనసాగిస్తూ అదనంగా వేల కోట్ల రూపాయలను ఖర్చు చేసి మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్ సరఫరా, 200 యూనిట్ల ఉచిత విద్యుత్ వంటి అనేక సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తున్నామని అన్నారు. ప్రజా పాలనకు ప్రకృతి కూడా సహకరిస్తుందని, సమృద్ధిగా వర్షాలు పడుతున్నాయని రైతులు నాట్లు వేసేందుకు సిద్ధమయ్యారని, నాట్ల కంటే ముందే రైతుల బ్యాంకు ఖాతాలో రైతు భరోసా నిధులు జమ చేయడం జరుగుతుందని అన్నారు. గ్రామాలలో రోడ్లు ఇరుగ్గా ఉన్నాయని, భవిష్యత్తులో ప్రజలకు ఇబ్బందులు వస్తాయని, గ్రామస్తులు చర్చించుకుని రోడ్డు విస్తరణ పనులు చేసేందుకు సహకరించాలని, ప్రజలు ఒప్పుకుంటే డబుల్ రోడ్డు వేస్తామని అన్నారు. మన గ్రామాలను పరిశుభ్రంగా పెట్టుకుంటే రోగాలు రావని, మన డబ్బులు మన చేతిలో ఉంటాయని, పిల్లలను ఉన్నత చదువులు చదివించుకొని సుఖంగా ఉండవచ్చని అన్నారు. అపరిశుభ్రత వల్ల కుటుంబాలు నాశనం అవుతాయని అన్నారు. అభివృద్ధి కార్యక్రమాలను పూర్తి చేసిన తర్వాత వాటి నిర్వహణ కూడా పకడ్బందీగా జరగాలని అన్నారు. రాష్ట్రంలో ఖమ్మం జిల్లాకు మంచి పేరు ఉందని, అభివృద్ధి పనుల కోసం ముఖ్యమంత్రిని ఒప్పించి మరో వంద కోట్లు తీసుకుని వచ్చిన వాటిని పూర్తి స్థాయిలో సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తూనే అభివృద్ధి పనులను సమాంతరంగా చేపడుతున్నామని అన్నారు.కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ హన్మంత రావు మాట్లాడుతూ గత ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలతో పాటు అదనంగా ఆర్టిసి బస్సుల్లో మహిళలకు ప్రయాణం, సన్న బియ్యం, 200 యూనిట్ల ఉచిత విద్యుత్ వంటి సంక్షేమ కార్యక్రమాల అమలుతో పాటు అభివృద్ధి పనుల్లో రాష్ట్రంలోని మిగిలిన నియోజకవర్గాల కంటే మెరుగ్గా ఖమ్మంను మంత్రి అభివృద్ధి చేస్తున్నారని అన్నారు.రైతులకు మంత్రి అన్ని రకాలుగా అండగా ఉంటూ సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తున్నారని, రఘునాథపాలెం మండలంలో మంచుకొండ ఎత్తిపోతల పథకం నిర్మించి చెరువులలో నీళ్లు నింపడం జరిగిందని అన్నారు. ఖమ్మం నగరంలో వైద్య కళాశాల, యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్ వంటి అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేస్తున్నారని తెలిపారు. అనంతరం మంత్రి, లబ్ధిదారులకు రేషన్ కార్డులను, కోయచలక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థిని, విద్యార్థులకు పాఠ్య పుస్తకాలు, స్కూల్ యూనిఫాంలను అందజేశారు. చిన్నపిల్లలకు అక్షరాభ్యాసం చేయించారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, డి.సి.సి.బి. చైర్మన్ దొండపాటి వెంకటేశ్వర రావు, జెడ్పీ సిఈఓ దీక్షా రైనా, వ్యవసాయ శాఖ జిల్లా అధికారి డి. పుల్లయ్య, ఖమ్మం ఆర్డీఓ నరసింహారావు, ప్రజాప్రతినిధులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# అధిక ఫీజులు వసూలు చేస్తున్న ప్రవేటు పాఠశాలల పై చర్యలు తీసుకోండి: నవభారత్ నిర్మాన్ యువసేన వ్యవస్థాపక అధ్యక్షుడు మెట్టుశ్రీధర్

పటాన్‌చెరు, జూన్ 13 (భారత శక్తి):మండల పరిధిలో అధిక ఫీజులు వసూలు చేస్తూ నిబంధనలకు విరుద్ధంగా నడుస్తున్న ప్రవేటు పాఠశాలల పై చర్యలు తీసుకోవాలని నవభారత్ నిర్మాన్ యువసేన వ్యవస్థాపక అధ్యక్షుడు మెట్టుశ్రీధర్ మండల విద్యాశాఖాధికారి నాగేశ్వర్ నాయక్ కి వినతి పత్రం ఇచ్చారు. అలాగే 2009 విద్యాహక్కు చట్టాన్ని పకడ్బంధీగా అమలు చేయాలని, అడ్మిషన్ డొనేషన్ ఫీజు పేరుతో తల్లిదండ్రులపై అధిక భారాన్ని మోపుతున్నారని యూనిఫాం మరియు పుస్తకాలు అధికరేట్లకు అమ్ముతూ నిబంధనలకు తూట్లు పొడుస్తున్నారని మెట్టుశ్రీధర్ ఆవేదన వ్యక్తం చేశారు. పై విషయాలన్ని ఎం.ఈ ఓ గారి దృష్టికి



తీసుకెళ్ళిన మెట్టుశ్రీధర్ వాటి పై కఠిన చర్యలు తీసుకోవాలని మరియు ప్రభుత్వ పాఠశాలల్లో విద్యను బలోపేతం చేయాలని మెట్టుశ్రీధర్ కోరారు.

# సంగారెడ్డి జిల్లా నూతన కలెక్టర్ గా పి.ప్రావీణ్య బాధ్యతల స్వీకరణ



సంగారెడ్డి, భారత శక్తి ప్రతినిధి, జూన్ 13: సంగారెడ్డి ఐ బి గెస్ట్ హౌస్ కి చేరుకున్న నూతన జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య కి అదనపు కలెక్టర్ చంద్రశేఖర్, ఆర్ డి ఓ రవీంధర్ రెడ్డి మొక్కలు అందజేసి స్వాగతం పలికారు.అనంతరం కలెక్టరేట్ కార్యాలయ సముదాయంలోని కలెక్టర్ ఛాంబర్ లో నూతన జిల్లా కలెక్టర్ గా పి. ప్రావీణ్య, ఐఏఎస్, శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. 2016 బ్యాచ్ ఐఏఎస్ అధికారైన పి. ప్రావీణ్య గతంలో హనుమకొండ జిల్లా కలెక్టర్‌గా, అలాగే గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్‌గా, జిహెచ్ఎంసి అదనపు కమిషనర్‌గా అనేక పరిపాలనాత్మక బాధ్యతలు నిర్వహించారు.

# తల్లిదండ్రులు పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్చడానికి ముందుకు రావాలి : కామారెడ్డి శాసన సభ్యులు కాటిపల్లి వెంకట రమణ రెడ్డి

(భారత శక్తి ప్రతినిధి) కామారెడ్డి, జూన్ 13: కామారెడ్డి మండలం ఉగ్రవాయి గ్రామ ప్రాథమికోన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన సామూహిక అక్షరాభ్యాస కార్యక్రమం సందర్భంగా ముఖ్య అతిథిగా కామారెడ్డి శాసన సభ్యులు కాటిపల్లి వెంకట రమణా రెడ్డి హాజరు కావడం జరిగింది. ఈ సందర్భంగా శాసన సభ్యులు కాటిపల్లి వెంకట రమణ రెడ్డి మాట్లాడుతూ, ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులకు అన్ని రకాల సౌకర్యాలు అందజేస్తామని ఇందుకు ప్రభుత్వ ఉపాధ్యాయులు, గ్రామ పెద్దలు, అధికారులు అందరూ కలిసి విద్యార్థులకు సమస్యలు రాకుండా చూస్తామని అన్నారు. పాఠశాల ఆవరణలో మౌలిక సదుపాయాలు అయిన త్రాగునీరు, మూత్రశాలలు, మరుగుదొడ్ల విషయంలో సౌకర్యాల కల్పనకి కృషి చేస్తానని అన్నారు. ప్రభుత్వ పాఠశాలలో అక్షర అభ్యాసం కార్యక్రమం పెట్టడం సంతోషం అని అన్నారు. తల్లిదండ్రులు పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్చడానికి ముందుకు రావాలని విజ్ఞప్తి చేశారు.



# ప్రైవేటుకు దీటుగా ప్రభుత్వ కళాశాలలు:ప్రభుత్వ జూనియర్ కాలేజ్ ప్రిన్సిపల్ శోభారాణి



సంగారెడ్డి,భారతశక్తి ప్రతినిధి, జూన్ 13:ప్రైవేట్ కళాశాలలకు దీటుగా ప్రభుత్వ కళాశాలలు పోటీపడి విద్యాబోధన చేస్తున్నాయని ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ శోభారాణి అన్నారు. శుక్రవారం కళాశాలలో ఆమె మాట్లాడుతూ... ఇంటర్ మొదటి సంవత్సరం లో 100 అడ్మిషన్లు, ద్వితీయ సంవత్సరంలో 198 అడ్మిషన్లు జరిగినట్లు తెలిపారు. ఎంపీసీ బైపిసి సిఇసి హెచ్ఈసి గ్రూపుల్లో తెలుగు ఆంగ్ల మాధ్యమంలో బోధన జరుగుతున్నట్లు తెలిపారు. ఇప్పటికే ప్రథమాద్వితీయ సంవత్సరాల విద్యార్థులకు నోటు పుస్తకాలు ఏకరూప దుస్తులు పంపిణీ చేయడం జరిగిందన్నారు. అనుభవజ్ఞులైన అధ్యాపకులచే బోధన జరుగుతుందన్నారు. గ్రామ గ్రామానికి వెళ్లి ప్రభుత్వ కళాశాలలోనే సీటు పొందేలా అవగాహన కల్పించామన్నారు. కళాశాల ద్వారా ఉర్దూ ఏఐటి ఒకేషనల్ కోర్సు తో పాటు ఎలక్ట్రానిక్ ఆటోమొబైల్ కంప్యూటర్ వంటి కోర్సులను అందిస్తున్నట్లు తెలిపారు. కళాశాల అభివృద్ధిలో దాతలు సహకరించాలని ప్రిన్సిపాల్ శోభారాణి విజ్ఞప్తి చేశారు.

# భూభారతి రెవెన్యూ సదస్సుల ద్వారా స్వీకరించిన అన్ని అర్జీలను క్షుణ్ణంగా పరిశీలించి పరిష్కరించాలి: జిల్లా కలెక్టర్ ఆశీష్ సాంగ్వాన్

(భారత శక్తి ప్రతినిధి) కామారెడ్డి, జూన్ 13: భూభారతి రెవెన్యూ సదస్సుల ద్వారా స్వీకరించిన అన్ని అర్జీలను క్షుణ్ణంగా పరిశీలించి పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ ఆశీష్ సాంగ్వాన్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం పాల్వంచ మండలం



ఫర్దిపేట్ గ్రామంలో నిర్వహించిన భూభారతి రెవిన్యూ సదస్సును జిల్లా కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా రిజిస్ట్రేషన్ చేసుకుంటున్నా రైతులతో మాట్లాడి వారి సమస్యలు తెలుసున్నారు. భూ సమస్యల పరిష్కారానికి ఒక చక్కని వేదిక భూభారతి ఆర్ఓఆర్ చట్టం అని, ఎలాంటి భూ సమస్యలు ఉన్న రెవెన్యూ సదస్సులలో దరఖాస్తు పెట్టుకొంటె ప్రభుత్వ అధికారులు వాటి పరిష్కారానికి చర్యలు తీసుకుంటారని సూచించారు. దరఖాస్తుల పరిష్కారానికి రెవెన్యూ సిబ్బంది చేస్తున్న కసరత్తును పరిశీలించి తమ సమస్యలను తీరుస్తారనే నమ్మకంతో రెవెన్యూ సదస్సులలో రైతులు భూ సంబంధ సమస్యలపై దరఖాస్తులు పెట్టుకుంటున్నారని. వారు పెట్టుకునే ప్రతీ ఒక ప్రతి అర్జీని మరియు ఆ అర్జీకి సంబంధించిన భూ వివరాలను రెవెన్యూ రికార్డులలో క్షుణ్ణంగా పరిశీలించి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని అన్నారు. దరఖాస్తులన్నింటిని కచ్చితంగా ఆన్లైన్లో పొందుపరిచాలని, ఆలస్యం చేయకుండా అవసరమైన వారికి నోటీసులు జారీ చేసి భూమికి సంబంధించినవి త్వరగా పరిష్కారం అయ్యేలా చర్యలు తీసుకోవాలని తాసిల్దార్ హిమబిందు, రెవెన్యూ సిబ్బందిని ఆదేశించారు. అనంతరం మొక్కలకు నీరు పోశారు. అలాగే గ్రామంలో నిర్మాణంలో ఉన్న ఇందిరమ్మ ఇండ్లను క్షేత్రస్థాయిలో పరిశీలించి ఇందిరమ్మ లబ్ధిదారులు త్వరగా ఇండ్లు నిర్మించుకునేలా చూడాలని, ఇంకా ప్రారంభించని ఇండ్ల నిర్మాణం పనులు వెంటనే ప్రారంభించేలా చూడాలని ఎంపీడీవో శ్రీనివాస్ ను ఆదేశించారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి ఇసుక కొరత రాకుండా లబ్ధిదారులు ఉచితంగా ఇసుకను తీసుకువెళ్లేలా చర్యలు తీసుకోవాలని తాసిల్దార్ ను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఆర్డిఓ వీణ, మండల ప్రత్యేక అధికారి శ్రీపతి తదితరులు పాల్గొన్నారు.

# యోగాతో సంపూర్ణ ఆరోగ్యం: జిల్లా కలెక్టర్



ములుగు జిల్లా ప్రతినిధి, జూన్ 13 (భారత శక్తి) : యోగాతో సంపూర్ణమైన ఆరోగ్యాన్ని పొందవచ్చని, ప్రతి ఒక్కరు ఉదయం యోగా చేసి తమ ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని గిరిజన భవన్ లో ఈనెల 21న అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకొని ముందస్తుగా నిర్వహిస్తున్న దశాబ్దపు ఉత్సవాలలో భాగంగా కలెక్టర్ జిల్లా లోని వివిధ శాఖల అధికారులు, కలెక్టరేట్, ఇతర కార్యాలయ సిబ్బందికి జిల్లా ఆయుష్ శాఖ అధ్వర్యంలో యోగా శిక్షకుల చే శిక్షణ నిర్వహించారు. కలెక్టర్ దివాకర, జిల్లా అధికారులు, సిబ్బందితో కలిసి యోగాసనాలు వేశారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ నిత్య జీవితంలో ప్రజలు, అధికారులందరూ పనుల్లో బిజీగా ఉన్నప్పటికీ తమ ఆరోగ్యం కోసం తప్పకుండా కొంత సమయాన్ని కేటాయించి యోగా చేస్తూ ఆరోగ్యంగా ఉండాలని కోరారు. ప్రతిరోజు యోగా చేయడం వలన బీపీ, షుగర్ వ్యాధులను అదుపులో ఉంచుకోవచ్చన్నారు. యోగా చేయడం వలన మానసిక ఒత్తిడి నుండి విముక్తి పొందవచ్చని తెలిపారు. అధికారులను ప్రతిరోజు యోగా చేసి పని ఒత్తిడిని తగ్గించుకుంటూ, ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని సూచించారు. ఈనెల 21న అంతర్జాతీయ యోగా దినోత్సవానికి ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని, ఆరోగ్యానికి సంబంధించిన మెలుకువలు తెలుసుకోవాలని కలెక్టర్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా, మండల స్థాయి అధికారులు, వివిధ శాఖల సిబ్బంది జిల్లా ప్రోగ్రాం మేనేజర్ డాక్టర్ లీ చంద్ర, డాక్టర్ సంధ్య (జిల్లా ఇన్చార్జ్) యోగ ఇన్స్ట్రక్టర్ శ్రీ గురు శివ కృష్ణ, హరిత, మానస, లయ, ప్రియాంక, గిరివర్ధన్ లు తదితరులు ఎంతో ఉత్సాహంగా పాల్గొన్నారు.

# మున్సిపల్ కార్యాలయంలో సమావేశం లో పాల్గొన్న అదనపు కలెక్టర్ చంద్రశేఖర్

సంగారెడ్డి, భారత శక్తి ప్రతినిధి, జూన్ 13 :ప్రభుత్వం ప్రవేశపెట్టిన 100 రోజుల కార్యక్రమంలో భాగంగా మున్సిపల్ కార్యాలయంలో కార్మికులకు హెల్త్ చెక్ అఫ్ నిర్వహించారు. అలాగే సంగారెడ్డి మున్సిపాలిటీలో 8వ మరియు 28వ వార్డులలో తడి చెత్త పొడి చెత్త వేరు చేయడంపై మహిళా సంఘాల వారికి అవగాహన కల్పించారు. మున్సిపల్ కార్యాలయంలో 50 ఎస్ హెచ్ జి గ్రూపులకు ఒక కోటి రూపాయల బ్యాంకు లింక్ ఏడి ద్వారా అడిషనల్ కలెక్టర్ చే డిస్ట్రిబ్యూషన్ చేశారు. అలాగే మెప్మా వారి ఆధ్వర్యంలో దీన్ దయాల్ అజీవిక యోజన షహరి మరియు సీట్ వెండర్ స్వనిధి సమృద్ధి మున్సిపల్ కార్యక్రమంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ సిడిఎంఏ హైదరాబాద్ స్పెషల్ ఆఫీసర్ జిల్లా వైద్యాధికారి మరియు మున్సిపల్



కమిషనర్ మేనేజర్ టి ఎంసీ మరియు టీఎంసీ సిబ్బంది పాల్గొన్నారు.

# మక్తల్ శాసనసభ్యులు వాకిటి శ్రీహరి మంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన సందర్భంగా శుభాకాంక్షలు తెలిపి సన్మానించిన జిల్లా డిసిసి అధ్యక్షులు కైలాస్ శ్రీనివాస్ రావ్



(భారత శక్తి ప్రతినిధి) కామారెడ్డి, జూన్ 13: హైదరాబాద్ మినిస్టర్ క్వార్టర్స్ లో మిత్రులు నారాయణ్పేట్ డీసీసీ అధ్యక్షులు మక్తల్ శాసనసభ్యులు వాకిటి శ్రీహరి ముదిరాజ్ మంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన సందర్భంగా కామారెడ్డి డీసీసీ అధ్యక్షులు, మాజీ మున్సిపల్ చైర్మన్, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కైలాస్ శ్రీనివాస్ రావ్ ఆయనకు శుభాకాంక్షలు తెలిపి సన్మానించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న పెన్సిల్వార్ శ్రీకాంత్, కైలాస్ కార్తిక్ పాల్గొన్నారు.

# భూ భారతి చట్టం ద్వారా భూ సమస్యల పరిష్కారం:అదనపు కలెక్టర్ శ్రీనివాస రెడ్డి

ఖమ్మం ప్రతినిది (భారత శక్తి న్యూస్ ), జూన్ 13:ప్రభుత్వం రూపొందించిన నూతన భూ భారతి చట్టం ద్వారా ప్రజల భూ సమస్యల పరిష్కారానికి  మార్గం లభిస్తుందని అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి అన్నారు. శుక్రవారం అదనపు కలెక్టర్, డిసిసిబి చైర్మన్ దొండపాటి వెంకటేశ్వర రావు తో కలిసి కలెక్టరెట్ లోని సమావేశ మందిరంలో సహకార శాఖ ఆధ్వర్యంలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల అధ్యక్ష, కార్యదర్శులకు, కో ఆపరేటివ్ అధికారులకు భూ భారతి చట్టంపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ ధరణి స్థానంలో కొత్త భూమి హక్కుల రికార్డు భూ భారతి చట్టం తీసుకుని వచ్చారని, దీని ద్వారా భూ సమస్యలు సత్వర పరిష్కార మవుతాయనీ, భూ సమస్యలపై అధికారులు అందించిన ఆర్డర్లపై ప్రజలకు అభ్యంతరం ఉంటే అప్పీల్ చేసుకునే అవకాశం భూ భారతి చట్టం కల్పించిందని, తహసిల్దార్ నుంచి సిసిఎల్ఏ వరకు అప్పీల్ చేసుకోవచ్చని, గతంలో కేవలం సివిల్ కోర్టుల ద్వారా మాత్రమే లభించే పరిష్కారం నేడు రెవెన్యూ వ్యవస్థ దగ్గర అందుబాటులో ఉంటుందని అన్నారు. వారసత్వం లేదా వీలునామా ద్వారా భూమిపై హక్కులు సంక్రమిస్తే తహసిల్దార్ విచారణ జరిపి హక్కుల రికార్డులో మ్యుటేషన్ చేస్తారని, తహసిల్దార్ నిర్ణీత వ్యవధి



30 రోజుల లోగా విచారణ జరిపి నిర్ణయం తీసుకుంటారని అన్నారు. పెండింగ్ సాదా బైనామా సమస్యల పరిష్కారం కోసం భూ భారతి చట్టంలో ప్రభుత్వం అవకాశం కల్పించిందని అన్నారు. అనంతరం అదనపు కలెక్టర్ భూభారతి చట్టంపై ఉన్న సందేహాలను నివృత్తి చేశారు. ఈ సమావేశంలో జిల్లా సహకార అధికారి గంగాధర్, డిసిసిబి సీఈఓ వెంకట ఆదిత్య, వరంగల్ తెలంగాణ కో ఆపరేటివ్ యూనియన్ వైస్ ప్రిన్సిపల్ రాజయ్య, కో ఆపరేటివ్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# నిధులు లేక నీరసంగా పంచాయితీలు

మహబూబ్ నగర్, జూన్ 13,

గ్రామ పంచాయతీల్లో పరిశుభ్రతే లక్ష్యంగా చెత్త సేకరణ నిమి త్తం గత ప్రభుత్వ హయాంలో ట్రాక్టర్లను కొనుగోలు చేశారు. గ్రామాల్లో జనాభాకు అనుగుణంగా ట్రాక్టర్లతో పాటు ట్రక్కు, ట్యాంకర్ లను తీసుకున్నారు. వాటితో చెత్త సేకరణతో పాటు మొక్కలకు నీటిని సరఫరా చేశారు. పాలకవర్గాలు ఉన్న సమయంలో ట్రాక్టర్ కిస్తీలతో పాటు నిర్వహణ సక్రమం గా ఉండేది. ప్రత్యేక పాలన వచ్చిన తర్వాత పంచాయతీలకు నిధులు రాకపోవడంతో వాటి నిర్వహణ అస్తవ్యస్తంగా మారింది. ట్రా క్టర్లు మరమ్మతు చేయించలేక అధికారులు చేతులెత్తేస్తున్నారు. పెద్ద పంచాయతీల్లో కొన్ని నెలలుగా చెత్త సేకరణ నత్తనడకన సాగుతుండగా, చిన్న పంచాయతీల్లో పూర్తి గా నిలిచిపోయింది. కిస్తీలు చెల్లించలేక, మరమ్మతులు చేయించలేని పరిస్థితి ఉండడంతో పల్లెల్లో అపరిశుభ్రత తాండవిస్తోంది. దీంతో పంచాయతీ కార్యదర్శులు ట్రాక్టర్ల తాళాలను అధికారులకు అప్పగించి చేతులు దులుపుకుంటున్నారు. జిల్లాలో 469 పంచాయతీలుండగా అన్ని చోట్ల చెత్త సేకరణ కోసం ట్రాక్టర్లను కొనుగోలు చేశారు. వాటికి సంబంధించిన కిస్తీ లు ప్రతినెల రూ.6 వేల నుంచి రూ.12 వేల వరకు చెల్లించాల్సి ఉండగా పంచాయతీల్లో నిధులు లేక ఏడాదిన్నర కాలంగా పెండింగ్లో ఉన్నా యి. పంచాయతీల్లో ఉన్న కొద్ది నిధులు పారిశుద్ధ్య పనులకే సరిపోతుండగా మిగతా పనులకు ఆటంకంగా మారింది. ట్రాక్టర్లు తీసుకుని ఐదేళ్ల దాటడంతో తరచూ మరమ్మతులకు గురవుతున్నాయి. వాటిని బాగు చేయించాలంటే రూ.30 వేల వరకు ఖర్చవుతుండడం తో పంచాయతీలకు భారంగా మారింది. కనీసం డీజీల్కు డబ్బులు లేక కొన్ని పల్లెల్లో వారానికి ఓసారి మాత్రమే చెత్త సేకరణ చేస్తున్నారు. పెద్ద పంచాయతీల్లో డీజిల్, కిస్తీలకు సంబంధించిన నగదు సర్దుబాటు చేస్తున్నా..చిన్న పంచాయతీల్లో మాత్రం ట్రాక్టర్లు తిప్పలేని పరిస్థితి ఉంది. జిల్లాలోని చాలా మండలాల్లోని చిన్న పంచాయతీల్లో పన్నుల రూపంలో వచ్చే ఆదాయం సుమారు రూ.50 వేల లోపే ఉంటుంది. ఇప్పటికే విద్యుత్ దీపాలు, బ్లీచింగ్, సభలు నిర్వహించిన సందర్భాల్లో షామియానాలు, భోజనా ల ఖర్చులకు అప్పులు చేస్తున్నారు. నిధులు కొరతతో ట్రాక్టర్లకు డీజిల్ ఖర్చులెందుకని ప్రకృతి వనాలకు నీళ్లు పో యడం కూడా విస్మరిస్తున్నారు.



# పోస్టు పెయిడ్.. ప్రీ పెయిడ్.. ఏదైనా 30 రోజుల్లోనే మారిపోవచ్చు

మొబైల్ యూజర్ల కోసం టెలికమ్యూనికేషన్ విభాగం (%ణశీ అవష తీబశ్రీవ%) కొత్త నిబంధనల్ని తీసుకొచ్చింది. వన్ టైమ్ పాస్‌వర్డ్ (%ూఔ%)ఆధారిత ప్రక్రియ ద్వారా ప్రీపెయిడ్ నుంచి పోస్ట్‌పెయిడ్‌కు లేదా పోస్ట్‌పెయిడ్ నుంచి ప్రీపెయిడ్‌కు మారే ప్రక్రియను సులభతరం చేసింది. దీంతో వినియోగదారులు కేవలం 30 రోజుల్లోనే తమకు నచ్చిన ప్లాన్‌కు మార్చుకోవచ్చు.

యూజర్లు తమ అవసరాలకు అనుగుణంగా పోస్టు పెయిడ్ నుంచి ప్రీ పెయిడ్ లేదా ప్రీ పెయిడ్ నుంచి పోస్ట్ పెయిడ్‌కు మారుతుంటారు. అయితే ఇలా మారాలంటే కూలింగ్ ఆఫ్ పీరియడ్ 90 రోజులు వేచి ఉండాల్సి వచ్చేది. జూన్ 10, 2025న ఇచ్చిన నూతన మార్గదర్శకాల ప్రకారం.. ఈ కాలాన్ని టెలికాం శాఖ 30 రోజులకు తగ్గించింది. అంటే ఇకపై కేవలం 30 రోజుల్లోనే తమకు నచ్చిన ప్లాన్‌కు మారొచ్చు. ఓటీపీ ఆధారిత కేవైసీ ద్వారా ఈ నూతన సేవలు అందుబాటులోకి వచ్చాయి.

వినియోగదారులు తమ టెలికాం ప్రొవైడర్ ఔట్‌లెట్‌లను సందర్శించి, ఓటీపీ ఆధారిత కేవైసీ ప్రక్రియను పూర్తి చేయాలి. ఈ విషయాన్ని డాట్ తన అధికారిక 'ఎక్స్' ఖాతాలో తెలిపింది. అయితే మొదటిసారిగా తమ ప్లాన్ మార్చుకోవాలనుకొనే వారికి మాత్రమే ఈ సౌలభ్యం ఉంటుంది. ఒకవేళ మరోసారి మారాలంటే 90 రోజులు వేచి ఉండాల్సిందే. ఈ కొత్త నిబంధనతో యూజర్ల సమయం ఆదా అవుతుంది.

# భారత్‌లో ఏఐ జోరు

, హైదరాబాద్ కృత్రిమ మేధ(ఏఐ) సాంకేతిక పరిజ్ఞానం మన దేశంలో బహుముఖంగా విస్తరించబోతోంది. ఏఐ ఆవిష్కరణ, అమలు వల్ల ఈ రంగంలో నిపుణుల సంఖ్య భారీగా పెరగనుంది. ప్రస్తుతం భారత్‌లో 6 లక్షల మంది ఏఐ నిపుణులు ఉండగా, రెండేళ్లలో ఈ సంఖ్య రెట్టింపునకు మించి 12.5 లక్షలకు చేరుకుంటుందని బోస్టన్ కన్సల్టింగ్ గ్రూపు(బీసీజీ) తాజా నివేదికలో పేర్కొంది.




ఏఐతోనే విస్తరించిన కంపెనీలివీ..

ఏఐ సాంకేతికను వినియోగిస్తూ తమ సేవలను శరవేగంగా విస్తరిస్తున్న సంస్థలు ఎన్నో ఉన్నాయి. కానీ కొన్ని సంస్థల ప్రస్థానం ఎంతో ఆసక్తికరంగా ఉంది.

రేజర్‌పే: ఈ కంపెనీ ఏఐ అసిస్టెంట్లు వ్యాపారుల ఆన్‌బోర్డింగ్ విధానాన్ని సులభతరం చేస్తున్నాయి. కస్టమర్ సపోర్ట్‌లో 80% పని ఏఐతో పూర్తవుతోంది.

లెన్స్‌కార్ట్: తమ వినియోగదార్లకు వినూత్న అనుభూతిని అందించడం కోసం ఏఐ ఆధారిత ట్రై-ఆన్స్, ఫేస్- మ్యాపింగ్ టెక్నాలజీలను వినియోగిస్తోంది.

పాకెట్ ఎఫ్ఎం: కంటెంట్ ఉత్పత్తి ఖర్చును 90% తగ్గించుకుంటోంది. దాదాపు ఒక లక్ష గంటల కంటెంట్‌ను ఏఐతో ఆవిష్కరించడం విశేషం.

నోబ్రోకర్: ఏఐ ఆధారిత ఐరిస్ పరిజ్ఞానంతో ఆస్తుల లిస్టింగ్, ఫొటోలను తనిఖీ చేయడం, ఇతర పనులను సులువుగా పూర్తి చేస్తోంది.

ఈ సంస్థలు తమ వ్యాపార విభాగాల్లోని ఇతర సంస్థలతో పోల్చితే వేగంగా విస్తరించడానికి ఏఐ సాంకేతిక పరిజ్ఞానం వీలు కల్పిస్తున్నట్లు స్పష్టమవుతోంది. 16% మంది నిపుణులు భారత్‌లోనే అమెరికా తర్వాత అత్యధిక సంఖ్యలో ఏఐ నిపుణులు ఉన్నది మన దేశంలోనే. ప్రపంచ వ్యాప్త ఏఐ నిపుణుల్లో 16 శాతం మంది ఇక్కడ ఉన్నారు.

16% మంది నిపుణులు భారత్‌లోనే

అమెరికా తర్వాత అత్యధిక సంఖ్యలో ఏఐ నిపుణులు ఉన్నది మన దేశంలోనే. ప్రపంచ వ్యాప్త ఏఐ నిపుణుల్లో 16 శాతం మంది ఇక్కడ ఉన్నారు.

ఆధార్, యూపీఐ, ఓఎన్‌డీసీ వంటి పబ్లిక్ డిజిటల్ మౌలిక వసతుల వల్ల ఏఐ సాంకేతిక పరిజ్ఞానంపై వ్యాపార సంస్థలు అధికంగా పెట్టుబడులు పెట్టడానికి వీలుకలుగుతోంది. పరిశోధన-అభివృద్ధిపై దృష్టి సారించి, ఏఐ టెక్నాలజీని విస్తరిస్తున్నాయి.

70 కోట్ల మందికి పైగా ఉన్న ఇంటర్నెట్ వినియోగదార్లు, మౌలిక సదుపాయాల విస్తరణ, ఏఐ అంకుర సంస్థలు పెరగడమూ మేలు చేస్తోంది. గత మూడేళ్లలో 2,000కు పైగా ఏఐ అంకుర సంస్థలు ఏర్పాటయ్యాయి.

ఈ కొత్త సాంకేతిక పరిజ్ఞానం వల్ల వ్యాపార సంస్థలు తమ నైపుణ్యాలను, ఉత్పాదకతను పెంచుకోవడమే కాకుండా త్వరగా నిర్ణయాలు తీసుకోవడానికి, తమ ఉత్పత్తులకు మార్కెట్‌ను విస్తరించటానికి వీలుకలుగుతోంది.

రూ.1.45 లక్షల కోట్లకు..

భారత్‌లో ఏఐ సేవల మార్కెట్ 2027 నాటికి మూడింతలై 17 బిలియన్ డాలర్ల (దాదాపు రూ.1.45 లక్షల కోట్ల)కు చేరుతుందని బీసీజీ అంచనా వేసింది. అత్యంత వేగంగా విస్తరిస్తున్న ఏఐ ఆర్థిక వ్యవస్థగా భారత్ గుర్తింపు సాధిస్తోంది. మన దేశంలో ఇప్పుడు 152 డేటా సెంటర్లు ఉన్నాయి. ఈ ఏడాదిలో కొత్తగా 45 డేటా సెంటర్లు రాబోతున్నాయి. దీనివల్ల 1,015 మెగావాట్ల అదనపు సామర్థ్యం లభించనుంది. దేశవ్యాప్తంగా ఏఐ కంప్యూట్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ కోసం కేంద్ర ప్రభుత్వం రూ.10,000 కోట్లకు పైగా ఖర్చు చేయడానికి సిద్ధంగా ఉంది. ఈ సానుకూలతల వల్ల ఇక్కడ ఏఐ మార్కెట్ వేగంగా విస్తరిస్తున్నట్లు ఈ నివేదిక విశ్లేషించింది. ప్రస్తుత పరిస్థితుల్లో వ్యాపార సంస్థలకు ఏఐ టెక్నాలజీలను అందిపుచ్చుకోవడం తప్పనిసరి అని, దీనికి ప్రత్యామ్నాయం లేదని పేర్కొంది.


# భారత్ నుంచి ఐఫోన్ల ఎగుమతి.. 97 శాతం అమెరికాకే..

: చైనాపై అమెరికా విధించిన సుంకాలను ఎదుర్కొనే ప్రక్రియలో భాగంగా యాపిల్ వ్యూహాత్మక చర్యలు చేపట్టింది. భారత్ నుంచి అమెరికాకు ఐఫోన్ ఎగుమతులను గణనీయంగా పెంచింది. ఈ ఏడాది మార్చి-మే మధ్య భారత్ నుంచి ఎగుమతి చేసిన ఐఫోన్‌లలో 97 శాతం అమెరికాకు చేరాయి. గతంలో భారత్ నుంచి నెదర్లాండ్, బ్రిటన్ వంటి దేశాలకు ఐఫోన్లు ఎక్కువగా ఎగుమతయ్యేవి. కానీ ఇప్పుడు పూర్తిగా అమెరికాపై యాపిల్ దృష్టి కేంద్రీకరించింది.



చైనా నుంచి ఎగుమతి చేసే ఐఫోన్‌లపై అధిక సుంకాలు ఉండటంతో యాపిల్ భారత్‌లో ఉత్పత్తిని వేగవంతం చేసింది. మార్చి-మే మధ్య కాలంలో భారత్ నుంచి 3.2 బిలియన్ డాలర్ల విలువైన ఐఫోన్లను అమెరికాకు ఎగుమతి చేసింది. మార్చిలో రికార్డు స్థాయిలో 1.3 బిలియన్ డాలర్లు, మేలో 1 బిలియన్ డాలర్ల విలువైన ఐఫోన్‌లను అమెరికాకు పంపింది. ఈ ఏడాది మొదటి ఐదు నెలల్లోనే 4.4 బిలియన్ డాలర్ల విలువైన ఐఫోన్‌లను ఎగుమతి చేసింది. ఇది గతేడాదిలో ఎగుమతైన 3.7 బిలియన్ డాలర్ల ఐఫోన్ల విలువ కంటే ఎక్కువ.

అమెరికా.. భారత్‌పై విధించిన అదనపు 26 శాతం సుంకాలను జులై 9 వరకు తాత్కాలికంగా నిలిపివేసిన నేపథ్యంలో అదనపు సుంకాన్ని నివారించేందుకు భారత్ చర్చలు కొనసాగిస్తోంది. ఈ 90 రోజుల వ్యవధిని ఉపయోగించుకొని ఒప్పందం కుదుర్చుకోవాలని ఇరు దేశాలు భావిస్తున్నాయి. ఇక 10 శాతం బేస్‌లైన్ సుంకం యథాతథంగా కొనసాగుతుంది. మరోవైపు చైనా, అమెరికా దేశాలు సుంకాలను తగ్గించే ఒప్పందం కోసం చర్చలు జరుపుతున్నాయి.




# ఇరాన్-ఇజ్రాయెల్ యుద్ధం.. భగ్గుమన్న చమురు ధరలు

ప్రపంచ దేశాల హెచ్చరికలను బేఖాతరు చేస్తూ ఇరాన్ రాజధాని టెహ్రాన్‌పై ఇజ్రాయెల్ () దాడులు చేసింది. దీంతో మధ్యప్రాచ్యంలో ఉద్రిక్తతలు తీవ్రరూపం దాల్చాయి. దీంతో శుక్రవారం అంతర్జాతీయ మార్కెట్‌లో చమురు ధరలు 12 శాతం పైగా పెరిగాయి. వెస్ట్ టెక్సాస్ ఇంటర్మీడియట్ బ్యారెల్ 12.6 శాతం పెరిగి 76.61 డాలర్లకు చేరుకోగా, బ్రెంట్ నార్త్ సీ క్రూడ్ 12.2 శాతం పెరిగి 77.77 డాలర్లకు చేరింది.

ఇజ్రాయెల్-ఇరాన్ మధ్య ఘర్షణ వాతావరణం చమురు ధరలపై ప్రభావం చూపుతోంది. ఈ దాడులతో హర్మోజ్ జలసంధి ద్వారా జరిగే గ్లోబల్ ఆయిల్ సరఫరాకు అంతరాయం ఏర్పడొచ్చనే ఆందోళనలు పెరిగాయి. ఈ నేపథ్యంలో చమురు రంగ షేర్లు ఒత్తిడికి లోనవుతున్నాయి. భారత్ పెట్రోలియం కార్పొరేషన్ షేర్లు 6.1 శాతం తగ్గి రూ.299.20 వద్ద ట్రేడవుతున్నాయి. ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ షేర్లు 3.9 శాతం, హిందుస్థాన్ పెట్రోలియం కార్పొరేషన్ ( షేర్లు 5.3 శాతం నష్టపోయాయి.

కీలక జలసంధి..

ఒమన్-ఇరాన్ సముద్రమార్గంలో హర్మోజ్ జలసంధి ఉంటుంది. దాదాపు 40 కి.మీ. మేర ఇరుకైన ప్రదేశం ఉండగా.. అందులో 2. కి.మీ.లు నౌకల రాకపోకల కోసం నావిగేషన్ ఛానల్ ఉంటుంది. సౌదీ అరేబియా, యూఏఈ, కువైట్, ఖతార్, ఇరాక్, ఇరాన్ దేశాల నుంచి వివిధ దేశాలకు రోజుకు 2.1 కోట్ల (21 మిలియన్) బ్యారెళ్ల చమురు ఎగుమతి అవుతుంది. ప్రపంచవ్యాప్తంగా రోజువారీ వినియోగంలో ఇది 21శాతం. అంతర్జాతీయంగా ఎల్ఎన్‌జీ వినియోగంలోనూ 20శాతం ఇక్కడినుంచే సరఫరా జరుగుతోంది.



# నష్టాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు.. నిఫ్టీ24,700

ముంబయి: దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు శుక్రవారం నష్టాల్లో ముగిశాయి. ఇజ్రాయెల్, ఇరాన్ మధ్య ఉద్రిక్తతలు మళ్లీ భగ్గుమనడంతో అంతర్జాతీయ మార్కెట్లు నష్టాల్లో ప్రారంభమయ్యాయి. ఈ ప్రభావం మన మార్కెట్లపై పడింది. దీంతో ప్రారంభంలోనే సెక్సెక్స్ 1000 పాయింట్లకు పైగా నష్టపోయింది. నిఫ్టీ 24,600 దిగువకు చేరింది. చివరకు రెండు ప్రధాన సూచీలు నష్టాల్లో ముగిశాయి.

సెన్సెక్స్ ఉదయం 80,427.81 పాయింట్ల (క్రితం ముగింపు 81,691.98) వద్ద భారీ నష్టాల్లో ప్రారంభమైంది. ఇంట్రాడేలో 80,354.59 వద్ద కనిష్ఠాన్ని తాకింది. చివరకు 573 పాయింట్ల నష్టంతో 81,118 వద్ద ముగిసింది. ఇంట్రాడేలో 24,473.00 వద్ద కనిష్ఠాన్ని తాకిన నిఫ్టీ చివరకు 169 పాయింట్ల నష్టంతో 24,718 వద్ద ముగిసింది. డాలరుతో రూపాయి మారకం విలువ 86.07 గా ఉంది.

ముడి చమురు ధరలు పెరగడం, విదేశీ సంస్థాగత మదుపర్ల అమ్మకాలు కూడా మార్కెట్ సెంటిమెంటును దెబ్బతీశాయి. ముఖ్యంగా చమురు రంగ షేర్లు ఒత్తిడికి గురయ్యాయి. సెన్సెక్స్ 30 సూచీలో అదానీ పోర్ట్స్, ఐటీసీ, ఎస్‌బీఐ, ఇండస్‌ఇండ్ బ్యాంక్, హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్, టైటాన్, కోటక్ మహీంద్రా బ్యాంక్, రిలయన్స్ ఇండస్ట్రీస్, అల్ట్రాటెక్ సిమెంట్, పవర్‌గ్రిడ్ కార్పొరేషన్, బజాజ్‌ఫిన్‌సర్వ్, ఎటర్నల్, హెచ్‌యూఎల్ షేర్లు నష్టపోయాయి. టెక్ మహీంద్రా, టీసీఎస్, సన్‌ఫార్మా, మారుతీ సుజుకీ షేర్లు మాత్రమే లాభపడ్డాయి. అంతర్జాతీయ మార్కెట్లో బ్రెంట్ క్రూడ్ బ్యారెల్ ధర 75.39 డాలర్ల వద్ద ట్రేడవుతుండగా.. బంగారం ఔన్సు 3,445 డాలర్ల వద్ద కొనసాగుతోంది.

# జులైలో రేర్ ఎర్త్ మాగ్నెట్స్ సరఫరాలు తగ్గొచ్చు: ఇక్రా

దిల్లీ: జులై మధ్యకు కొన్ని ఆటోమోటివ్ అప్లికేషన్స్‌కు రేర్ ఎర్త్ మాగ్నెట్స్ నిల్వలు తగ్గే అవకాశం ఉందని రేటింగ్ ఏజెన్సీ ఇక్రా అంచనా వేసింది. చైనా ఎగుమతి ఆంక్షలు, షిప్‌మెంట్ జాప్యాలు ఇందుకు కారణమని తెలిపింది. ఈ సమస్యను ఎదుర్కొనేందుకు వాహన పరిశ్రమ పలు ప్రత్యామ్నాయాలను చూస్తోంది. అయితే రవాణా, నియంత్రణపరంగా, ఇంజినీరింగ్ సంక్లిష్టతలు ఉండటంతో ప్రస్తుత అనిశ్చితి మరింత పెరిగే అవకాశం ఉందని ఇక్రా వెల్లడించింది. 2021-22లో తలెత్తిన సెమీకండక్టర్ కొరత సమస్య నుంచి పరిశ్రమ కోలుకోగలిగింది. అయితే మొత్తం ప్రయాణికుల వాహన ఉత్పత్తిలో 1,00,000 యూనిట్లు లేదా 4 శాతాన్ని కోల్పోయిందని, తాజాగా మరో సమస్య ఎదురైందని ఇక్రా సీనియర్ వైస్ ప్రెసిడెంట్, గ్రూప్ హెడ్(కార్పొరేట్ రేటింగ్) జితిన్ మక్కర్ పేర్కొన్నారు. కొన్ని ప్రయాణికుల వాహనాలు, ద్విచక్ర వాహన అప్లికేషన్స్‌కు కూడా రేర్ ఎర్త్ మాగ్నెట్స్ నిల్వలు జులై మధ్యకు అయిపోవచ్చన్నారు. '2024-25 ఆర్థిక సంవత్సరంలో ఆటోమోటివ్, నాన్-ఆటోమోటివ్ అప్లికేషన్స్ కోసం దాదాపు 200 మి.డాలర్ల మాగ్నెట్స్‌ను భారత్ దిగుమతి చేసుకుంది. ఇందులో దాదాపు 85 శాతం చైనా నుంచే వచ్చాయి. తాజా అనిశ్చితి వల్ల ఉత్పత్తి ప్రణాళికలపై ప్రభావం పడొచ్చు.

# 2025: వికెట్ల పండగ

లార్డ్స్ ప్రపంచ టెస్టు ఛాంపియన్‌షిప్ ఫైనల్ రవసత్తరంగా సాగుతోంది. బౌలర్లు వికెట్ల పండగ చేసుకుంటున్నారు. తొలి రోజు 14 వికెట్లు పడితే.. రెండో రోజూ అన్నే వికెట్లు కూలాయి. తొలి ఇన్నింగ్స్‌లో దక్షిణాఫ్రికాను కుప్పకూల్చి, 74 పరుగుల ఆధిక్యం సాధించిన ఆస్ట్రేలియా మ్యాచ్‌పై పట్టు బిగించింది. ఆ జట్టును రెండో ఇన్నింగ్స్‌లో కట్టడి చేసిన సఫారీ జట్టు కూడా అవకాశాన్ని సృష్టించుకుంది. కానీ బ్యాటింగ్‌కు కష్టంగా ఉన్న పిచ్‌పై ఆధిక్యం ఇప్పటికే 200 దాటిన కంగారూలను అడ్డుకోవాలంటే దక్షిణాఫ్రికా అసాధారణంగా




ఆడాల్సిందే.

ప్రపంచ టెస్టు ఛాంపియన్‌షిప్ ఫైనల్ మూడో రోజే ముగియడం ఖాయంగా కనిపిస్తోంది. పేసర్ల ఆధిపత్యం కొనసాగుతున్న ఈ మ్యాచ్‌లో ఆస్ట్రేలియా ప్రస్తుతం 218 పరుగుల ఆధిక్యంలో ఉంది. రెండో రోజు, గురువారం ఆట చివరికి ఆ జట్టు రెండో ఇన్నింగ్స్‌లో 8 వికెట్లకు 144 పరుగులు చేసింది. స్టార్క్ (16), లైయన్ (1) క్రీజులో ఉన్నారు. అలెక్స్ కేరీ (43) రాణించాడు. రబాడ (3/44), ఎంగిడి (3/35) ఆ జట్టును దెబ్బ కొట్టారు. అంతకుముందు కమిన్స్ (6/28) విజృంభించడంతో దక్షిణాఫ్రికా తొలి ఇన్నింగ్స్‌లో 138కే ఆలౌటైంది. బెడింగ్‌హామ్ (45), బవుమా (36) మాత్రమే రాణించారు. తొలి ఇన్నింగ్స్‌లో ఆసీస్ 212 పరుగులు చేసింది.

ఆసీస్ కట్టడి: దక్షిణాఫ్రికాను 150లోపే ఆలౌట్ చేసి ఆధిక్యాన్ని సొంతం చేసుకున్న ఆనందంలో ఉన్న ఆస్ట్రేలియా.. రెండో ఇన్నింగ్స్‌లో దక్షిణాఫ్రికా బౌలర్ల ధాటికి కుదేలైంది. పేస్‌కు అనుకూలిస్తున్న పిచ్‌పై వరస వికెట్లు పడగొట్టిన సఫారీ పేసర్లు మ్యాచ్ పూర్తిగా చేజారకుండా చూసుకున్నారు. రెండో ఇన్నింగ్స్‌ను 28/0తో మెరుగ్గానే ఆరంభించిన ఆసీస్.. ఆ తర్వాత తీవ్రంగా తడబడింది. ఎంగిడి, రబాడ విజృంభించడంతో కేవలం 45 పరుగుల తేడాతో 7 వికెట్లు కోల్పోయింది. ఒకే ఓవర్లో ఖవాజా (6), కామెరూన్ గ్రీన్ (0)లను ఔట్ చేసి రబాడ పతనం మొదలుపెట్టగా.. తర్వాత ఎంగిడి విజృంభించాడు. లబుషేన్ (22), స్టీవ్ స్మిత్ (13), వెబ్‌స్టర్ (9), కమిన్స్ (6)లను పెవిలియన్ చేర్చి కంగారూ వెన్ను విరిచాడు. ముల్డర్ (1/14), యాన్సెన్ (1/31) కూడా సత్తా చాటడంతో 73 పరుగులకే 7 వికెట్లు కోల్పోయిన ఆస్ట్రేలియా కనీసం 100 పరుగులైనా చేస్తుందా అనిపించింది. కానీ స్టార్క్‌తో కలిసి కేరీ వికెట్ల పతనాన్ని ఆపాడు. విలువైన పరుగులు జోడించాడు. ఎనిమిదో వికెట్ 61 పరుగుల భాగస్వామ్యం నెలకొల్పిన ఈ జంట ఆసీస్ స్కోరును 100.. మొత్తంగా ఆధిక్యాన్ని 200 పరుగులు దాటించింది. ఆట చివర్లో కేరీని రబాడ ఔట్ చేశాడు.

కమిన్స్ నిప్పులు: ఓవర్‌నైట్ స్కోరు 43/4తో తొలి ఇన్నింగ్స్ కొనసాగించిన దక్షిణాఫ్రికా పరుగుల కోసం చెమటోడ్చింది. కమిన్స్ ధాటికి తక్కువ స్కోరుకే ఆలౌటైంది. నిప్పులు చెరిగే బంతులతో విజృంభించిన ఈ ఆసీస్ కెప్టెన్.. సఫారీ జట్టు పతనంలో కీలకపాత్ర పోషించాడు. రెండోరోజు దక్షిణాఫ్రికా కోల్పోయిన 6 వికెట్లలో కమిన్స్ ఖాతాలోనే అయిదు చేరాయంటేనే అతడు ఎంత ప్రభావవంతంగా బౌలింగ్ చేశాడో అర్థం చేసుకోవచ్చు. అయితే దక్షిణాఫ్రికా మరీ అంత తక్కువకు ఆలౌట్ అవుతుందని ఎవరూ ఊహించి ఉండరు. తొలిరోజే నాలుగు వికెట్లు కోల్పోయి కష్టాల్లో పడిన సఫారీ జట్టును కెప్టెన్ బవుమా (ఓవర్‌నైట్ 3), బెడింగ్‌హామ్ (ఓవర్‌నైట్ 8) ముందుకు తీసుకెళ్లారు. ప్రత్యర్థి బౌలర్లకు ఎక్కువ అవకాశం ఇవ్వకుండా ఈ జంట వీలు చిక్కినప్పుడల్లా బంతిని బౌండరీకి తరలించింది. 94/4తో ఒక దశలో జట్టు కోలుకుంది. అయితే ఈ జోడీని విడగొట్టిన కమిన్స్.. దక్షిణాఫ్రికా పతనానికి మళ్లీ తెర తీశాడు. కమిన్స్ వేసిన ఫుల్ బంతిని డ్రైవ్ చేయబోయి బవుమా పెవిలియన్ చేరాడు. దీంతో 64 పరుగుల అయిదో వికెట్ భాగస్వామ్యానికి తెరపడింది. వెరీన్ (13)తో కలిసి బెడింగ్‌హామ్ మరో వికెట్ పడకుండా జాగ్రత్తగా ఆడాడు. లంచ్ విరామానికి దక్షిణాఫ్రికా 125/5తో నిలిచింది. విరామంలోనే వర్షం కూడా రావడంతో పరిస్థితి మొత్తం మారిపోయింది. కమిన్స్ మరింత ప్రమాదకరంగా బంతులు వేశాడు. షార్ట్ ఆఫ్ లెంగ్త్, ఫుల్ లెంగ్త్ బంతులతో విజృంభించిన అతడి బౌలింగ్‌ను ఎదుర్కోవడం సఫారీ బ్యాటర్లకు చాలా కష్టమైంది. లంచ్ తర్వాత అతడు 4.1 ఓవర్లు వేసి కేవలం 4 పరుగులే ఇచ్చి 4 వికెట్లు పడగొట్టాడు. మొత్తంగా దక్షిణాఫ్రికా 12 పరుగుల వ్యవధిలో 5 వికెట్లు కోల్పోయి 150 లోపు స్కోరుకు పరిమితమైంది. కుదురుకున్న బెడింగ్‌హామ్‌తో పాటు వెరీన్, యాన్సెన్ (0), రబాడ (1) కమిన్స్ ఖాతాలో చేరారు. కేశవ్ మహరాజ్ (7) రనౌట్ అయ్యాడు.

కమిన్స్ పడగొట్టిన టెస్టు వికెట్లు. రబాడను ఔట్ చేయడం ద్వారా అతడు ఈ మైలురాయిని అందుకున్నాడు.

ఒక ఐసీసీ టోర్నీ ఫైనల్లో 5 వికెట్ల ప్రదర్శన చేసిన తొలి సారథిగా కమిన్స్ (6/28) రికార్డు సృష్టించాడు. బెడింగ్‌హామ్‌ను ఔట్ చేసి అతడు అయిదో వికెట్‌ను ఖాతాలో వేసుకున్నాడు.

బెడింగ్‌హామ్ ఇలా చేశాడని..

లంచ్‌కు ముందు దక్షిణాఫ్రికా బ్యాటర్ డేవిడ్ బెడింగ్‌హామ్ ఔటయ్యే ప్రమాదం నుంచి గట్టెక్కాడు. పేసర్ వెబ్‌స్టర్ వేసిన షార్ట్ బంతి బెడింగ్‌హామ్ బ్యాట్ అంచుకు తాకి అతడి ప్యాడ్‌లోకి వెళ్లింది. కానీ అది ప్యాడ్‌లో పూర్తిగా ఇరుక్కోకుండా కిందకు జారే సమయంలో బెడింగ్‌హామ్ దాన్ని తీసి నేల మీదకు పడేశాడు. అప్పటికే క్యాచ్ అందుకోవడానికి వేగంగా వచ్చిన వికెట్‌కీపర్ అలెక్స్ కేరీ 'హ్యాండిల్డ్ ద బాల్ ఔట్' కోసం అప్పీల్ చేశాడు. బంతి డెడ్ అయిందని నిబంధనల ప్రకారం నాటౌట్ అని ఆ అప్పీల్‌ను అంపైర్లు తిరస్కరించారు. క్రికెట్ నియమాల ప్రకారం బంతి బ్యాటర్ ప్యాడ్లలో లేదా దుస్తుల్లో ఇరుక్కుంటే అది డెడ్ అవుతుంది. బ్యాటర్ పట్టుకున్నా నాటౌట్‌గానే పరిగణిస్తారు. అయితే తన ప్యాడ్‌లో ఇరుక్కుని కిందకు పడే సమయంలో బెడింగ్‌హామ్ బంతిని పట్టుకోవడమే వివాదం అయింది. బంతి డెడ్ అయినప్పుడు కాకుండా కదులుతూ ఉన్న సమయంలోనే అతడు పట్టుకున్నాడని అతడు ఔటేనని కొందరు వాదిస్తున్నారు.

ఆస్ట్రేలియా తొలి ఇన్నింగ్స్: 212

దక్షిణాఫ్రికా తొలి ఇన్నింగ్స్: మార్‌క్రమ్ (బి) స్టార్క్ 0బీ రికిల్‌టన్ (సి) ఖవాజా (బి) స్టార్క్ 16బీ ముల్డర్ (బి) కమిన్స్ 6బీ బవుమా (సి) లబుషేన్ (బి) కమిన్స్ 36బీ స్టబ్స్ (బి) హేజిల్‌వుడ్ 2బీ బెడింగ్‌హామ్ (సి) కేరీ (బి) కమిన్స్ 45బీ వెరీన్ ఎల్బీ (బి) కమిన్స్ 13బీ యాన్సెన్ (సి) అండ్ (బి) కమిన్స్ 0బీ కేశవ్ మహరాజ్ రనౌట్ 7బీ రబాడ (సి) వెబ్‌స్టర్ (బి) కమిన్స్ 1బీ ఎంగిడి నాటౌట్ 0బీ ఎక్స్‌ట్రాలు 12 మొత్తం: (మొత్తం 57.1 ఓవర్లలో ఆలౌట్) 138బీ వికెట్ల పతనం: 1-0బీ 2-19, 3-25, 4-30, 5-94, 6-126, 7-126, 8-135, 9-138బీ బౌలింగ్: స్టార్క్ 13-3-41-2బీ హేజిల్‌వుడ్ 15-5-27-1బీ కమిన్స్ 18.1-6-28-6బీ లైయన్ 8-3-12-0బీ వెబ్‌స్టర్ 3-0-20-0

ఆస్ట్రేలియా రెండో ఇన్నింగ్స్: లబుషేన్ (సి) వెరీన్ (బి) యాన్సెన్ 22బీ ఖవాజా (సి) వెరీన్ (బి) రబాడ 6బీ గ్రీన్ (సి) ముల్డర్ (బి) రబాడ 0బీ స్మిత్ ఎల్బీ (బి) ఎంగిడి 13బీ హెడ్ (బి) ముల్డర్ 9బీ వెబ్‌స్టర్ ఎల్బీ (బి) ఎంగిడి 9బీ కేరీ ఎల్బీ (బి) రబాడ 43బీ కమిన్స్ (బి) ఎంగిడి 6బీ స్టార్క్ బ్యాటింగ్ 16బీ లైయన్ బ్యాటింగ్ 1బీ ఎక్స్‌ట్రాలు 19 మొత్తం: (40 ఓవర్లలో 8 వికెట్లకు) 144బీ వికెట్ల పతనం: 1-28, 2-28, 3-44, 4-48, 5-64, 6-66, 7-73, 8-134బీ బౌలింగ్: రబాడ 11-0-44-3బీ యాన్సెన్ 12-3-31-1బీ ముల్డర్ 6-0-14-1బీ ఎంగిడి 9-0-35-3బీ కేశవ్ మహరాజ్ 2-0-10-0



# కెప్టెన్‌గా గిల్ మరింత బాధ్యతగా బ్యాటింగ్ చేస్తాడు: ఇంగ్లండ్ మాజీ క్రికెటర్

రోహిత్ శర్మ టెస్టు క్రికెట్‌కు రిటైర్మెంట్ ప్రకటించిన తర్వాత.. శుభ్‌మన్ గిల్ (టీమ్‌ఇండియా ( ) కెప్టెన్‌గా నియమితుడయ్యాడు. జూన్ 20 నుంచి భారత జట్టు ఇంగ్లండ్‌తో ఐదు టెస్టు మ్యాచ్‌ల సిరీస్ ఆడనుంది. ఈ నేపథ్యంలో ఇంగ్లండ్ మాజీ క్రికెటర్ మాంటీ పనేసర్ ( గిల్‌కు మద్దతుగా నిలిచాడు. టీమ్‌ఇండియా టెస్టు కెప్టెన్‌గా గిల్ ఇకపై మరింత బాధ్యతగా బ్యాటింగ్ చేస్తాడని అన్నాడు.


'నా దృష్టిలో గిల్ అద్భుత కెప్టెన్. చాలా బాధ్యతాయుతంగా బ్యాటింగ్ చేస్తాడు. రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ టీమ్‌ఇండియాలో లేకపోవడం ఇంగ్లండ్‌కు కలిసొచ్చే అంశం. వారిద్దరి అనుభవం భారత జట్టుకు ఎంతో ఉపయోగపడి ఉండేది. కానీ ఇప్పుడు అంతగా అనుభవం లేని ఆటగాళ్లు ఇంగ్లండ్‌తో తలపడనున్నారు. ఇంగ్లండ్ ఎలా ఆడుతుందో మాకు తెలుసు' అని పనేసర్ అన్నాడు.

గిల్ ఇప్పటి వరకు తన కెరీర్‌లో 32 టెస్టు మ్యాచ్‌లు ఆడాడు. 35.05 యావరేజ్‌తో 1893 పరుగులు చేశాడు. ఇందులో అయిదు సెంచరీలు, ఏడు అర్ధ సెంచరీలున్నాయి. అతడికి ఇప్పటి వరకు విదేశాల్లో మంచి రికార్డు లేదు. గతంలో ఇంగ్లండ్‌లో మూడు టెస్టులు ఆడితే కేవలం 88 పరుగులు మాత్రమే చేశాడు. అందులో 28 పరుగులు అతడి అత్యధిక స్కోరు. ఈ నేపథ్యంలో ఇంగ్లండ్ టూర్ శుభ్‌మన్ గిల్‌కు సవాలుగా మారనుంది.

# ఇంగ్లండ్ నుంచి భారత్‌కు తిరిగి రానున్న గౌతమ్ గంభీర్

టీమ్‌ఇండియా హెడ్ కోచ్ గౌతమ్ గంభీర్ ఇంగ్లండ్ నుంచి భారత్‌కు తిరిగి రానున్నట్లు తెలుస్తోంది. కుటుంబంలో అత్యవసర పరిస్థితే దీనికి కారణమని సమాచారం. భారత సీనియర్ జట్టు కంటే ముందే గంభీర్ ఇంగ్లండ్ చేరుకున్నాడు. ఇంగ్లండ్ లయన్స్‌తో ఇండియా ఏ జట్టు రెండు అనధికార టెస్టు మ్యాచ్‌లు ఆడింది. ఇండియా ఏ జట్టు ప్రదర్శనను గంభీర్ దగ్గరుండి తిలకించారు. శుక్రవారం ఇండియా ఇంట్రా స్క్వాడ్ మ్యాచ్ ఆడుతోంది.

ఈ సమయంలోనే కుటుంబంలో అత్యవసర పరిస్థితి తలెత్తడంతో గంభీర్ భారత్‌కు తిరిగి రానున్నట్లు వార్తలు వస్తున్నాయి. గతంలో బోర్డర్- గవాస్కర్ ట్రోఫీ మధ్యలోనే గంభీర్ ఆస్ట్రేలియా నుంచి స్వదేశానికి కుటుంబ కారణాలతో తిరిగి వచ్చాడు. ప్రస్తుతం మరోసారి గంభీర్ జట్టుకు దూరమవడంతో.. శుక్రవారం నుంచి నాలుగు రోజులపాటు జరగనున్న ఇంట్రా స్క్వాడ్ మ్యాచ్‌ను అసిస్టెంట్ కోచ్ ర్యాన్ టెన్ పర్యవేక్షించనున్నాడు. అతడికి బౌలింగ్ కోచ్ మోర్నే మోర్కెల్, బ్యాటింగ్



కోచ్ సితాన్షు కోటక్, ఇతర కోచింగ్ సిబ్బంది సహాయసహకారాలు అందించనున్నారు. జూన్ 20 నుంచి ఇంగ్లండ్‌తో భారత్ మొదటి టెస్ట్ మ్యాచ్ ఆడనుంది. దీనికంటే ముందే గంభీర్ తిరిగి వచ్చి జట్టుతో చేరే అవకాశం ఉంది.

# ప్రాక్టీస్ కోసం..

బెకెన్‌హామ్ (కెంట్): ఇంగ్లాండ్‌తో ఈ నెల 20న ఆరంభమయ్యే టెస్టు సిరీస్‌కు టీమ్‌ఇండియా సన్నద్ధమవుతోంది. శుక్రవారం నుంచి నాలుగురోజుల వార్మప్ మ్యాచ్ ఆడబోతోంది. అయితే ఇది టీమ్‌ఇండియానే రెండు జట్లుగా విడిపోయి ఆడే పోరు. భారత వ్యూహాలు ప్రత్యర్థి పసిగట్టకుండా బయటవారిని మ్యాచ్‌కు అనుమతించట్లేదు. ఈ ఏడాది ఆస్ట్రేలియా పర్యటన సందర్భంగా కూడా భారత్ ఇలాంటి మ్యాచ్‌లు ఆడింది. ఈ నాలుగు రోజుల వార్మప్ పోరుకు అధికారిక ఫస్ట్ క్లాస్ మ్యాచ్ గుర్తింపు లేదు. ఒక బ్యాటర్ త్వరగా ఔటైతే.. అతడికి మరో అవకాశం కూడా ఇస్తారు. రోజుకు 90 ఓవర్ల చొప్పున మ్యాచ్ జరుగుతుంది. దీంతో బౌలర్లకు సరైన బౌలింగ్ ప్రాక్టీస్ దొరుకుతుందని మేనేజ్‌మెంట్ భావిస్తోంది. స్పిన్నర్లు కుల్‌దీప్ యాదవ్ ఒక జట్టులో.. రవీంద్ర జడేజా ఇంకో జట్టులో ఆడబోతున్నారు. ఇంగ్లాండ్ పరిస్థితుల్లో ఆకాశ్‌దీప్ ఫుల్లర్ లెంగ్త్ లేదా ప్రసిద్ధ్ కృష్ణ బ్యాక్ ఆఫ్ లెంగ్త్‌లో ఏది మెరుగో కూడా ఈ వార్మప్ మ్యాచ్‌లో పరీక్షించనున్నారు. ఆరు నెలల తర్వాత ఎర్ర బంతి క్రికెట్ ఆడే అవకాశాన్ని దక్కించుకున్న పేసర్ బుమ్రా ఫిట్‌నెస్, ఫామ్‌కు ఈ మ్యాచ్ పరీక్ష. వెన్ను నొప్పి నుంచి కోలుకుని పునరాగమనం చేసిన



అతడితో ఎక్కువ స్పెల్స్ బౌలింగ్ చేయించే అవకాశాలున్నాయి.

# శుచి స్థానంలో రాధ

ముంబయి: ఇంగ్లాండ్‌లో పర్యటించనున్న భారత మహిళల జట్టులో ఎడమచేతి వాటం స్పిన్నర్ రాధ యాదవ్‌కు చోటు దక్కింది. గాయం కారణంగా జట్టుకు దూరమైన శుచి ఉపాధ్యాయ్ స్థానంలో రాధ జట్టుకు ఎంపికైంది. ఈనెల 28 నుంచి జులై 22 వరకు అయిదు టీ20లు, మూడు వన్డేల్లో ఇంగ్లాండ్‌తో భారత్ తలపడనుంది. జూన్ 28, జులై 1, 4, 9, 12వ తేదీల్లో టీ20 మ్యాచ్‌లు జరుగుతాయి. జులై 16, 19, 22వ తేదీల్లో వన్డేలు ఆడతారు. భారత టీ20 జట్టు: హర్మన్‌ప్రీత్ కౌర్ (కెప్టెన్), స్మృతి మంధాన (వైస్ కెప్టెన్), షెఫాలీ వర్మ, జెమీమా రోడ్రిగ్స్, రిచా ఘోష్ (వికెట్ కీపర్), యాస్తిక భాటియా (వికెట్ కీపర్), హర్లీన్ డియోల్, దీప్తిశర్మ, స్నేహ్ రాణా,

# వింబుల్డన్ విజేతకు రూ.34 కోట్లు

లండన్: వింబుల్డన్ ప్రైజ్‌మనీ భారీగా పెరిగింది. ఈ ఏడాది టోర్నీ నగదు బహుమతిని రూ.624 కోట్లుగా నిర్ణయించినట్లు ఆల్ ఇంగ్లాండ్ క్లబ్ అధికారులు వెల్లడించారు. గత సీజన్‌తో పోలిస్తే ఈ మొత్తం 7 శాతం అధికం కావడం విశేషం. విజేతగా నిలిచే ప్లేయర్ రూ.34 కోట్లు సొంతం చేసుకోనున్నాడు. 2024తో పోలిస్తే ఇది 11.1 శాతం ఎక్కువ. ఈ టోర్నీలో పురుషులు, మహిళల విజేతలకు సమాన నగదు బహుమతి దక్కుతుంది. తొలి రౌండ్లో నిష్క్రమించే క్రీడాకారులకు రూ.76 లక్షలు దక్కనున్నాయి. "వింబుల్డన్ ప్రైజ్‌మనీని పెంచినందుకు గర్విస్తున్నాం. గత పదేళ్ల నుంచి ఈ నగదు బహుమతి పెంచుతూ వస్తున్నాం. గతేడాదితో పోలిస్తే ఈసారి 7 శాతం పెంపుదల ఉంది" అని ఆల్ ఇంగ్లాండ్ క్లబ్ డైరెక్టర్ డెబోరా జెవాన్స్ చెప్పాడు. ఈనెల 30న వింబుల్డన్ ఆరంభం కానుంది. జులై 13 వరకు ఈ టోర్నీ జరుగుతుంది. టోర్నీ చరిత్రలోనే తొలిసారిగా లైన్ జడ్జిలకు బదులుగా ఎలక్ట్రానిక్ లైన్ కాలింగ్‌ను అమలు చేస్తున్నారు.



# థైరాయిడ్‌తో హైరానా



థైరాయిడ్ మన శరీరంలోని కీలకమైన గ్రంథుల్లో ఒకటి. ఇది మన శరీరంలో చాలా జీవక్రియలను క్రమబద్ధీకరిస్తుంది.

అంతేకాదు మనం తినే ఆహారాన్ని శక్తిగా మార్చడంలో ముఖ్యపాత్ర థైరాయిడ్‌దే. ఒకవేళ థైరాయిడ్ గ్రంథి సరిగ్గా పనిచేయలేని పరిస్థితి వచ్చిందంటే అది మన శరీరం మొత్తం మీద ప్రతికూల ప్రభావం చూపుతుంది. ప్రస్తుతం థైరాయిడ్ రుగ్మతలు చాపకింద నీరులా వ్యాపిస్తున్నాయి. వయసుతో సంబంధం లేకుండా తలెత్తే థైరాయిడ్ సమస్యలను ఏ మాత్రం నిర్లక్ష్యం చేయకూడదు.

ఆరోగ్యకరమైన జీవనశైలితో బీపీ, షుగర్ లాంటి వ్యాధులు దరిచేరకుండా జాగ్రత్తపడవచ్చు. కానీ, థైరాయిడ్ విషయంలో అలాంటి వెసులుబాటు లేదంటున్నారు వైద్యులు. ప్రజల్లో అవగాహన కొరవడటంతో రోజురోజుకూ థైరాయిడ్ బాధితుల సంఖ్య గణనీయంగా పెరిగిపోతున్నది. ఈ పరిస్థితుల్లో అసలు థైరాయిడ్ అంటే ఏంటి? థైరాయిడ్ సమస్యలు, వాటివల్ల కలిగే అనర్థాలు? చికిత్స తదితర అంశాలపట్ల అవగాహన కలిగి ఉండాలి.

థైరాయిడ్ మెడ భాగంలో సీతాకోకచిలుక ఆకారంలో ఉండే ప్రధానమైన గ్రంథి. ఈ గ్రంథి నుంచి థైరాయిడ్ హార్మోన్లు విడుదలవుతాయి. ఇవి మన శరీరం పనితీరులో కీలకపాత్ర పోషిస్తాయి. ముఖ్యంగా మనిషి పుట్టిన దగ్గర నుంచి ఎదగడానికి అంటే%శా% మెదడు అభివృద్ధికి, ఎత్తు పెరగడానికి, బాలికల్లో అయితే రజస్వల కావడానికి, స్త్రీలలో నెలసరి, గర్భం దాల్చడం ఇలా వివిధ శరీర జీవక్రియల్లో థైరాయిడ్ గ్రంథిదే కీలకపాత్ర. పిల్లలు ఎత్తు పెరగడం లేదంటే అది థైరాయిడ్ గ్రంథిలో ఏదైనా లోపం కావచ్చు. బాలికలు రజస్వల కాలేదంటే థైరాయిడ్ సమస్య కావచ్చు. లేదా మహిళలు గర్భం దాల్చడంలో అవరోధాలు ఏర్పడుతున్నాయంటే అక్కడ కూడా థైరాయిడ్ సమస్యనే ముందుండొచ్చు.

అందుకని గర్భధారణ సమస్యలు వచ్చిన స్త్రీలకు మొట్టమొదటగా థైరాయిడ్ పరీక్షలు చేయిస్తారు. ఇంతటి ప్రధానమైన థైరాయిడ్ గ్రంథిలో ఏర్పడే లోపాలు లేదా సమస్యలనే థైరాయిడ్ సమస్యలుగా లేదా వాడుక భాషలో థైరాయిడ్ ఉన్నట్టుగా పేర్కొంటారు. ప్రధానంగా థైరాయిడ్‌లో మూడు రకాల సమస్యలు తలెత్తే అవకాశాలు ఉంటాయి. ఒకటి హైపోథైరాయిడిజం, రెండోది హైపర్‌థైరాయిడిజం, మూడోది థైరాయిడ్ క్యాన్సర్. సమస్యలను సకాలంలో గుర్తించి చికిత్స తీసుకుంటే థైరాయిడ్‌ను నియంత్రణలో ఉంచవచ్చు. థైరాయిడ్ సమస్య ఉన్నవారికి ఎలాంటి పథ్యం అవసరం ఉండదు. అన్ని రకాల ఆహార పదార్థాలు నిరభ్యంతరంగా తీసుకోవచ్చు.

హైపోథైరాయిడిజం

థైరాయిడ్ గ్రంథి నుంచి వెలువడే హార్మోన్ స్థాయులు రక్తంలో సాధారణం కంటే తక్కువగా ఉంటే దాన్ని హైపోథైరాయిడిజం అంటారు. ఈ సమస్యను రక్త పరీక్ష ద్వారా నిర్ధారిస్తారు. కింది లక్షణాలు కనిపిస్తే వెంటనే థైరాయిడ్ పరీక్షలు చేయించుకోవాలి.

బరువు పెరగడం

నీరసంగా, డల్‌గా ఉండడం

వెంట్రుకలు ఊడిపోవడం

మహిళల్లో నెలసరి సక్రమంగా రాకపోవడం

గర్భధారణ సమస్యలు

మెడ దగ్గర వాపు

పిల్లల్లో

%ఎత్తు పెరగకపోవడం

రజస్వల ఆలస్యంగా కావడం లేదా త్వరగా కావడం

మెదడు అభివృద్ధి చెందకపోవడం

కొంతమందిలో థైరాయిడ్ స్థాయులు సాధారణంగానే ఉంటాయి. కాని థైరాయిడ్ గ్రంథిలో మాత్రం గడ్డలు ఏర్పడతాయి. అవి సాధారణ గడ్డలు కావచ్చు లేదా క్యాన్సర్ గడ్డలు కూడా కావచ్చు. అందుకని మెడ దగ్గర వాపులాగా అనిపిస్తే నిర్లక్ష్యం చేయకూడదు. ఎండోక్రైనాలజిస్టను సంప్రదించాలి. అతను స్క్రీనింగ్ ద్వారా సమస్యను గుర్తించి, ఒకవేళ అది థైరాయిడ్ క్యాన్సర్ అయితే తగిన చికిత్స సూచిస్తాడు.

# తిన్న వెంటనే తేన్పులా?



అన్నం తిన్న వెంటనే కొంతమందికి తేన్పులు మొదలైపోతాయి. అజీర్తి సమస్య కూడా తలెత్తుతుంది. ఇలా ఎందుకుజరుగుతుందంటే%శా% పొట్టలోని ఆమ్లం ఛాతివైపు ఎగబాకడం వల్ల పుల్లటి తేన్పులు వస్తుంటాయి. దీన్ని గ్యాస్ట్రోపేరెసిస్ అంటారు. అపసవ్యమైన ఆహారపు అలవాట్లు కూడా ఈ సమస్యకు కారణమవుతాయి. వేళాపాళా లేకుండా తినడం వల్ల తిన్న తర్వాత పొట్టలో గ్యాస్, కడుపు ఉబ్బరం ఏర్పడుతుంది. ఆ తర్వాత ఎసిడిటీ, తేన్పులు మొదలైపోతాయి. ఇలాంటి పరిస్థితిలో తిన్న తర్వాత పొట్ట ఉబ్బిపోతుంది కూడా. భోజనం తర్వాత ఈ సమస్య తలెత్తితే కొన్ని ఇంటి చిట్కాలు ఉపశమనాన్ని ఇస్తాయి.

అల్లం ముక్కలు: రాత్రి భోజనం తర్వాత అజీర్తి, కడుపు ఉబ్బరం వేధిస్తుంటే అల్లం చిన్నచిన్న ముక్కలుగా చేసుకుని తినాలి. అంతేకాదు, అల్లాన్ని సలాడ్లలో కూడా కలుపుకోవచ్చు. దీంతో తినడం సులువైపోతుంది. అల్లం అజీర్తి నుంచి ఉపశమనం కలిగిస్తుంది.

సోంపు: భోజనం తర్వాత పుల్లటి తేన్పులు, గ్యాస్ సమస్యలు తలెత్తితే సోంపు నమలడం ప్రయోజనకరంగా ఉంటుంది.

సెలెరీ నీళ్లు: కడుపు ఉబ్బరం, అజీర్ణ సమస్యల నుంచి బయటపడటానికి సెలెరీ (కొత్తిమీరను పోలిన మొక్క) నీళ్లు కూడా చాలా మంచివి. రాత్రి పడుకునే ముందు ఓ టేబుల్‌స్పూన్ సెలెరీ ఆకులను గ్లాసు నీళ్లలో వేసి మరిగించాలి. తర్వాత ఆ నీళ్లను తాగేయాలి. దీంతో వెంటనే ఉపశమనం దొరుకుతుంది.

ఈ సమస్య రావొద్దంటే

తింటున్నప్పుడు నీళ్లు తాగొద్దు. తిన్న తర్వాత రెండు మూడు గంటల విరామం తర్వాత నీళ్లు తాగాలి.

అవసరమైన దానికంటే కొంచెం తక్కువే తినాలి. కొద్దికొద్ది మొత్తాల్లో తినాలి.

తిన్న తర్వాత అరగంట నడవాలి.

రాత్రి భోజనం ఏడు ఎనిమిది గంటలకల్లా ముగించేయాలి.

బరువును అదుపులో ఉంచుకోవాలి.

# ఊ.. ఆ.. లే మాటల మూలాలు



పసిపిల్లలు ఊ ఆ అని అరవడం, గుర్రుగుర్రుమని శబ్దాలు చేయడం ముద్దుగా అనిపిస్తుంది. మరి అర్థంలేని ఈ అరుపుల అంతరార్థం ఏమైనా ఉంటుందా? అంటే శిశువు మాటలు మొదలుపెట్టడానికి ముందుగా చేసే కసరత్తే ఈ అరుపులట. పదమూడు నెలల లోపు వయసున్న 130 మంది పిల్లలను పరిశోధకులు తమ అధ్యయనం కోసం ఎంచుకున్నారు.

వారిని రెండు నెలల వయసు పెరుగుదల చొప్పున మొత్తం ఆరు వర్గాలుగా విభజించారు. వాళ్లు అరుస్తున్నప్పుడు ఇంట్లో పెద్దలకు వీడియో రికార్డు చేయమని నిర్దేశించారు. అలా సేకరించిన రికార్డుల నుంచి పిల్లల అరుపులను భాషలో అచ్చులను పోలిన ధ్వనులుగా పరిశోధకులు విశ్లేషించారు. అంతేకాకుండా%శా% మూడు నాలుగు నెలల పిల్లల్లో ఈ అరుపుల స్థాయి తక్కువగా ఉన్నట్టు, ఐదు నెలలు పైబడిన వారిలో ఎక్కువగా ఉన్నట్టు పరిశోధకులు గమనించారు. స్వరపేటిక మీద నియంత్రణ రావడమే దీనికి కారణమనే నిర్ధారణకు వచ్చారు. ఇక తల్లిదండ్రులు, పెద్దలు కూడా పిల్లల అరుపులను అనుకరించడం ద్వారా వారి గొంతు సామర్థ్యం పెరగడానికి దోహదపడతారని పరిశోధకులు వెల్లడించారు. ఇలా చేయడం పిల్లల భాషాభివృద్ధిలో సహాయకరంగా ఉంటుందని పరిశోధకులు అభిప్రాయపడ్డారు.

# జాండిస్‌కు ఆపరేషనా?




మాకు ఆరు వారాల క్రితం పాప పుట్టింది. పుట్టినప్పుడు చిన్నారి బరువు మూడు కిలోలు. కామెర్ల (జాండిస్) సమస్య వచ్చింది. ఫొటో థెరపీ పెట్టమన్నారు. లైట్ ట్రీట్‌మెంట్ ఇస్తే కొంత తగ్గింది. మూడు వారాల తర్వాత కూడా జాండిస్ పూర్తిగా తగ్గలేదు. అదే సమయంలో మోషన్ (మలం) కూడా సాధారణంగా పసుపు పచ్చగా కాకుండా తెల్లగా, సుద్దలాగా వచ్చేది. దీంతో పీడియాట్రీషియన్‌ను సంప్రదిస్తే.. స్కాన్ చేయించారు. సాధారణ కామెర్లు కాదు, డైరెక్ట్ జాండిస్ అని చెప్పారు. ఆపరేషన్ అవసరం అంటున్నారు. నవజాత శిశువులకు జాండిస్ సహజమే కదా.. అందరికీ మందులతోనే తగ్గిపోతుందని అంటారు. జాండిస్‌కు ఆపరేషన్ చేస్తారని ఎప్పుడూ వినలేదు. దయచేసి సలహా ఇవ్వండి.

మీరు చెప్పిన వివరాల ప్రకారం చూస్తే.. మీ బిడ్డకు పుట్టుకతోనే లివర్ (కాలేయం)లో ఇబ్బందిగా ఉన్నట్టు తెలుస్తున్నది. ఎర్ర రక్త కణాలు విచ్ఛిన్నమై వచ్చే రంగు పదార్థమే జాండిస్ అంటాం. ఇది కాలేయంలో ఉత్పన్నం అవుతుంది. ఈ పదార్థాన్ని 'బిలిరుబిన్' అని పిలుస్తాం. అది బైల్ (పైత్య రసం)లో కలిసి పైత్యరస నాళం ద్వారా పేగుల్లోకి స్రవించబడుతుంది. అది ప్రయాణించే మార్గం ఏదైనా కారణంగా మూసుకుపోయి పైత్య రస నాళం సరిగ్గా ఏర్పడకపోతే బిడ్డకు ఇలాంటి సమస్య వస్తుంది. ఎప్పుడైతే చేదు (పైత్యరసం) పేగుల్లోకి రావట్లేదో అప్పుడు మలం సాధారణ రంగును కోల్పోతుంది.

తెల్లగానో, చాక్‌పీస్ రంగులోనో, క్రీమ్ కలర్‌లోనో ఉండే మలం సీరియస్ జాండిస్‌కు సంకేతం. ఇది 'బిలియరీ అట్రేసియా' అనే కండిషన్ అయి ఉండవచ్చు. దీనికి ఎంత త్వరగా ఆపరేషన్ చేస్తే అంత మంచిది. అంతేకాకుండా 'కొలిడోకల్ సిస్ట్' కూడా కావొచ్చు. ఈ సమస్య ఉంటే సిస్ట్ (తిత్తి)లాగా ఏర్పడి బిలిరుబిన్ (ఎర్ర రక్త కణాల విచ్ఛిన్నంతో ఉత్పన్నమయ్యే రంగు పదార్థం)కు అడ్డుపడుతుంది. ఇది కూడా ప్రమాదకరమే. ఏదేమైనా ఈ రెండు సమస్యలకూ ఆపరేషన్ తప్పనిసరి.

# మలంలో రక్తం.. పేగు క్యాన్సర్ కావొచ్చు!

మలంలో రక్తం పడుతుంటే చాలామంది మొలల వ్యాధి (హీమరాయిడ్స్) అనుకుంటారు. కానీ అది పేగు (కొలెరెక్టల్) క్యాన్సర్‌కు సూచిక కూడా కావచ్చు. అయితే కొన్ని దశాబ్దాలుగా పేగు క్యాన్సర్ తగ్గుతూ వస్తున్నది. కానీ, యువతరంలో ఈ వ్యాధి ఎక్కువగా కనిపిస్తున్నది. మలంలో రక్తం పడటం, మలం ఆకారంలో, పరిమాణంలో మార్పులు, విసర్జనకు వెళ్లడంలో ఎక్కువ తక్కువలు లాంటివి పేగుల్లో సమస్యలకు సంకేతాలు.



ఈ లక్షణాలు కనిపించినప్పుడు వైద్యుణ్ని సంప్రదించడం ఉత్తమం. ఇక యువకులలో ఈ సమస్య ఎందుకు కనిపిస్తున్నదనే దాని గురించి పరిశోధకులు కూడా సరిగ్గా తెలుసుకోలేక పోయారు. అది ఊబకాయంతో ముడిపడి ఉన్నది కావచ్చు, ధూమపానం, ప్రాసెస్డ్ మాంసంలాంటి అధిక కొవ్వులు ఉన్న ఆహార పదార్థాలు తినడం, సోమరితనంతో కూడిన జీవనశైలితో సంబంధం ఉండటం వల్ల కూడా అయ్యుండవచ్చు.

లేదంటే పేగుల్లో ఉండే బ్యాక్టీరియా, వైరస్, ఫంగస్ అసమతుల్యత కూడా దీనికి కారణం కావచ్చంటున్నారు పరిశోధకులు. అయితే 2030 నాటికి పేగు క్యాన్సర్ 20-34 ఏండ్ల వయసు వారికి 90 % వరకు ముప్పు పొంచి ఉంటే, 35- 49 వయసు వారికి 28 % ముప్పు కారకంగా నిలవనుంది. అందుకే ఇటీవలి కాలంలో ముప్పు ఎక్కువగా ఉన్నవారికి, కుటుంబ చరిత్రలో క్యాన్సర్ ఉన్నవారికి పేగు క్యాన్సర్ నిర్ధారణకు కనీస వయసును 45గా నిర్ణయించారు.

ఎవరిని సంప్రదించాలి? గ్యాస్ట్రో ఎంటరాలజిస్టు

పరీక్షలు: కొలనోస్కోపి ద్వారా గాయాలను గుర్తిస్తారు. తద్వారా అవి క్యాన్సర్లుగా మారకముందే తీసివేస్తారు. ఇంకా పేగుల్లో, మలద్వారంలో అభివృద్ధి చెందుతున్న వ్రణాలు, ఇతర కణుతులను కూడా తొలగిస్తారు.

# వేసవిలో ఉసిరితో అద్భుత ఆరోగ్య ప్రయోజనాలివే..!



ఉసిరిగా పేరొందిన ఇండియన్ గూస్‌బెర్రీలో విటమిన్ సీ పుష్కలంగా ఉండటంతో పాటు శరీరానికి మేలు చేసే యాంటీఆక్సిడెంట్స్‌ను అత్యధికంగా కలిగిఉంది. రోగనిరోధక వ్యవస్థ బలోపేతంతో పాటు జీర్ణశక్తిని పెంపొందించడం, గుండె ఆరోగ్యానికి మేలు వంటి ఎన్నో ఆరోగ్య ప్రయోజనాలు ఉసిరితో సొంతమవుతాయి.

ప్రధానంగా వేసవిలో ఉసిరి తీసుకుంటే శరీరం డీహైడ్రేషన్ బారినపడకుండా చూసుకోవడంతో పాటు ఇందులో ఉండే శరీరాన్ని శీతలంగా ఉంచే పదార్థాలు వేడితో పోరాడతాయి. ఉసిరిలో ఉండే యాంటీఆక్సిడెంట్లు ఆక్సిడేటివ్ స్ట్రెస్, ఇన్‌ఫ్లమేషన్‌ను నివారిస్తాయి.

ఉసిరిలో జీర్ణక్రియ సాఫీగా సాగేందుకు ఉపకరించే ఫైబర్ అధికంగా ఉంటుంది. దీంతో ఉసిరిని తీసుకుంటే మలబద్ధకం సమస్య నివారించడంతో పాటు ప్రేవుల ఆరోగ్యం మెరుగవుతుంది. శరీరం పోషకాలను సవ్యంగా సంగ్రహించే శక్తిని సంతరించుకుంటుంది. ఇక ఉసిరిని ఆహారంలో భాగం చేసుకుంటే కలిగే ఆరోగ్య ప్రయోజనాలను పరిశీలిస్తే..

# బాడీ పెయిన్స్, ఇన్‌ఫెక్షన్స్..

పసుపు..! పసుపునకు ఎంతో ప్రాముఖ్యం ఉన్నది. పసుపు ప్రాముఖ్యం గురించి పెద్దవాళ్లు కూడా చెబుతుంటారు. వివిధ ఆరోగ్య సమస్యల పరిష్కారానికి పసుపు సహజ ఔషధంలా పనిచేస్తుంది. చిన్నచిన్న గాయాలైనప్పుడు ఆ గాయంపై చిటికెడు పసుపు వేస్తే సెప్టిక్ కాకుండా ఉంటుంది. గాయం త్వరగా మానిపోతుంది. ముఖ్యంగా శీతాకాలంలో వచ్చే సీజనల్ సమస్యలకు పసుపు చక్కని పరిష్కారం చూపుతుంది.

1. పసుపులో కర్కుమిన్ అనే పదార్థం ఉంటుంది. ఇది యాంటీ ఆక్సిడెంట్‌గా, యాంటీ ఇన్‌ఫ్లామెటరీగా పనిచేస్తుంది. ఈ కారకాలు మన శరీరంలో నొప్పి నివారణిలుగా పనిచేస్తాయి.

2. పసుపు యాంటీ సెప్టిక్‌గా పనిచేస్తుంది. ఎక్కువ శీతాకాలంలో వేధించే జలుబు, ఫ్లూ వంటి సీజనల్ వ్యాధుల నివారణలో మంచి ప్రయోజనకారిగా ఉంటుంది. 3. పసుపునకు వేడిని ఉత్పత్తి చేసే లక్షణం ఉంటుంది. ఈ లక్షణం కణాల పనితీరును సక్రమంగా ఉంచుతుంది. వ్యాధినిరోధక శక్తిని మెరుగుపరుస్తుంది.







# శుచి స్థానంలో రాధ

ముంబయి: ఇంగ్లాండ్‌లో పర్యటించనున్న భారత మహిళల జట్టులో ఎడమచేతి వాటం స్పిన్నర్ రాధ యాదవ్‌కు చోటు దక్కింది. గాయం కారణంగా జట్టుకు దూరమైన శుచి ఉపాధ్యాయ్ స్థానంలో రాధ జట్టుకు ఎంపికైంది. ఈనెల 28 నుంచి జులై 22 వరకు అయిదు టీ20లు, మూడు వన్డేల్లో ఇంగ్లాండ్‌తో భారత్ తలపడనుంది. జూన్ 28, జులై 1, 4, 9, 12వ తేదీల్లో టీ20 మ్యాచ్‌లు జరుగుతాయి. జులై 16, 19, 22వ తేదీల్లో వన్డేలు ఆడతారు.

భారత టీ20 జట్టు: హర్మన్‌ప్రీత్ కౌర్ (కెప్టెన్), స్మృతి మంధాన (వైస్ కెప్టెన్), షెఫాలీ వర్మ, జెమీమా రోడ్రిగ్స్, రిచా ఘోష్ (వికెట్ కీపర్), యాస్తిక భాటియా (వికెట్ కీపర్), హర్లీన్ డియోల్, దీప్తిశర్మ, స్నేహ్ రాణా, శ్రీచరణి, అమన్‌జ్యోత్ కౌర్, అరుంధతిరెడ్డి, క్రాంతి గౌడ్, సయాలి సత్‌ఘరె, రాధ యాదవ్

భారత వన్డే జట్టు: హర్మన్‌ప్రీత్ కౌర్ (కెప్టెన్), స్మృతి మంధాన (వైస్ వెప్టెన్), ప్రతిక రావల్, హర్లీన్ డియోల్, జెమీమా రోడ్రిగ్స్, రిచా ఘోష్ (వికెట్ కీపర్), యాస్తిక భాటియా (వికెట్ కీపర్), తేజల్ హసాబ్నిస్, దీప్తిశర్మ, స్నేహ్ రాణా, శ్రీచరణి, అమన్‌జ్యోత్ కౌర్, అరుంధతిరెడ్డి, క్రాంతి గౌడ్, సయాలి సత్‌ఘరె, రాధ యాదవ్

# లోకేశ్ యూనివర్స్‌లోకి అనుష్క?

%చేతిలో విజయాలున్నా... అవకాశాలు వరుస కడుతున్నా సినిమాల విషయంలో ఆచితూచే అడుగులేస్తోంది నటి అనుష్క . ఆమె ప్రస్తుతం తెలుగులో 'ఘాటి'తో అలరించేందుకు సిద్ధమవుతోంది. ఇది జులై 11న థియేటర్లలోకి రానుంది. అలాగే మలయాళంలో 'కథనార్ – ది వైల్డ్ సోర్సెరర్' అనే చిత్రాన్ని పూర్తి చేసింది. ఇది ఈ ఏడాదిలోనే తెరపైకి రానున్నట్లు తెలుస్తోంది. కానీ, వీటి తర్వాత ఆమె చేయనున్న సినిమా ఏదన్నది ఇంకా ప్రకటించలేదు. అయితే ఇప్పుడీ అంశంపై ఓ ఆసక్తికర విషయం బయటకొచ్చింది. ఆమె దర్శకుడు లోకేశ్ కనగరాజ్ సినిమాటిక్ యూనివర్స్‌లో భాగం కానున్నట్లు తెలుస్తోంది.



ప్రస్తుతం దీనిలో భాగంగానే కథానాయకుడు కార్తితో లోకేశ్ 'ఖైదీ 2'ను ( పట్టాలెక్కించనున్న సంగతి తెలిసిందే. విజయవంతమైన 'ఖైదీ' సినిమాకి ప్రీక్వెల్‌గా ముస్తాబు కానున్న ఈ చిత్రంలో అనుష్క ఓ శక్తిమంతమైన పాత్ర పోషించనుందని సమాచారం. ఇప్పటికే ఈ పాత్ర విషయమై ఆమెతో సంప్రదింపులు జరిగినట్లు తెలిసింది. ఒకవేళ ఇదే నిజమైతే కార్తితో ఆమెకిది రెండో సినిమా అవుతుంది. గతంలో వీళ్లిద్దరూ 'అలెక్స్ పాండియన్'లో జంటగా అలరించారు. దీనిపై త్వరలో స్పష్టత వచ్చే అవకాశముంది. ప్రస్తుతం పూర్వ నిర్మాణ పనుల్లో ఈ సినిమా సెప్టెంబరు నుంచి సెట్స్‌పైకి వెళ్లనున్నట్లు తెలు

# 'కూలీ'.. ఆ విజువల్ చూసి నేనేనా అనిపించింది: నాగార్జున

: రజనీకాంత్ హీరోగా నటిస్తోన్న 'కూలీ' పూర్తిస్థాయి విజిల్ మూవీ అన్నారు నటుడు నాగార్జున (%చీఖ్రుఖ్రుతీయబఋఖ%). లోకేశ్ కనగరాజ్ దర్శకత్వంలో రూపుదిద్దుకుంటున్న ఈ సినిమా ప్రేక్షకులకు ఫుల్ ఎంటర్‌టైన్‌మెంట్ ఇస్తుందని తాజాగా ఇచ్చిన ఇంటర్వ్యూలో ఆయన చెప్పారు. 'కుబేర'లో తాను పోషిస్తోన్న పాత్రకు 'కూలీ'లో తన పాత్రకు ఎలాంటి సంబంధం లేదన్నారు. లుక్స్, బాడీ లాంగ్వేజ్, భాష, స్టైల్.. ఇలా ప్రతీ విషయంలో ఎంతో వ్యత్యాసం ఉంటుందని చెప్పారు.



కుబేర ( గురించి మాట్లాడుతూ.. "తెలుగు ప్రేక్షకులకు ఇష్టమైన దర్శకుల్లో శేఖర్ కమ్ముల ఒకరు. నాక్కూడా ఆయన అంటే అభిమానం ఉంది. ఆయన రూపొందించిన చిత్రాలన్నీ చూశా. ఆయన కథల ఎంపిక చాలా విభిన్నంగా ఉంటుంది. రొటీన్ జానర్‌లలో సినిమాలు చేయరు. ఒక ప్రత్యేకమైన జానర్‌లో ఆయన సినిమాలు ఉంటాయి. 'కుబేర' కథతో ఆయన నా వద్దకు వచ్చినప్పుడు.. 'శేఖర్.. నువ్వు నిజంగానే ఈ సినిమా చేయాలనుకుంటున్నావా?' అని ప్రశ్నించాను. ఎందుకంటే ఇది ఆయన రొటీన్ స్టైల్‌కు భిన్నంగా ఉంటుంది. ప్రేక్షకులను ఆలోచింపజేసే నిజాలు ఇందులో ఉన్నాయి. శేఖర్ కమ్ముల ఎంతో రీసెర్చ్ చేసి ఈ సినిమా చేశారు. ఈ సినిమాలో ఆయన చెప్పిన కొన్ని ఆసక్తికర విషయాలు విని నేనే షాక్ అయ్యాను. న్యాయంపై ఆయనకు బలమైన నమ్మకం ఉంది. ఏదైనా ఒక స్కామ్ లేదా ఏ ఒక్కరినో ఆధారంగా చేసుకొని ఈ కథ రాయలేదు. సమాజంలో చూస్తున్న విషయాలనే ఇందులో చెప్పారు. పేద, ధనిక, మధ్యతరగతి కుటుంబాల్లో ఏం జరుగుతుందనే దాన్ని ఇందులో చూపించారు. తాను అనుకున్న కథను చాలా అందంగా స్క్రీన్ మీదకు తీసుకువచ్చారు"

ఇక 'కూలీ' విషయానికి వస్తే.. లోకేశ్ కనగరాజ్ ఒక విజిల్ ఫ్యాక్టర్. చెన్నైలో ఆయనకు ఉన్న ఫ్యాన్ ఫాలోయింగ్ చూశా. ఆ సినిమాలో నా పాత్ర ఎంతో కీలకంగా ఉండనుంది. నన్ను స్క్రీన్‌పై చూపించిన విధానానికి లోకేశ్‌కు ధన్యవాదాలు చెప్పాలి. ఫస్ట్ టైమ్ విజువల్ చూసినప్పుడు ఇది నేనేనా? అనిపించింది. ఇది పూర్తిస్థాయి విజిల్ మూవీ. లోకేశ్ సినిమాల్లో పాత్రలు ఎంతో అద్భుతంగా ఉంటాయి. నాకు 'విక్రమ్' మూవీ అంటే ఎంతో ఇష్టం. అందులో ఫహద్ ఫాజిల్, విజయ్ సేతుపతి ఇలా ఎవరి పాత్ర చూసినా చాలా అద్భుతంగా ఉంటుంది. ఈ సినిమాలోనూ ప్రతిఒక్కరి పాత్ర గుర్తుండిపోతుంది. అదే ఈ సినిమాకు ప్లస్ పాయింట్ అని చెప్పాలి" అని నాగార్జున తెలిపారు.

# దక్షిణాదిలో క్యాస్టింగ్ కౌచ్..

## నా మాటలను తప్పుగా అర్థం చేసుకున్నారు: నటి

క్యాస్టింగ్ కౌచ్‌ను ఉద్దేశించి గతంలో తాను చేసిన వ్యాఖ్యలను కొంతమంది తప్పుగా అర్థం చేసుకున్నారని 'దంగల్' నటి ఫాతిమా సనా షేక్ తెలిపారు. దక్షిణాది చిత్ర పరిశ్రమ మొత్తాన్ని తాను తప్పు పట్టలేదని ఆమె అన్నారు. ఇటీవల ఆమె ఓ ఇంటర్వ్యూలో మాట్లాడుతూ.. "నా వ్యాఖ్యలను కొంతమంది తప్పుగా అర్థం చేసుకున్నారు. దక్షిణాది చిత్ర పరిశ్రమ మొత్తం క్యాస్టింగ్ కౌచ్ ఉంటుందని నేను చెప్పలేదు. ఆ పరిశ్రమలో నాకు ఎదురైన సంఘటనలను గురించి మాత్రమే చెప్పా. నా వ్యాఖ్యల చుట్టూ అనవసర రాద్ధాంతం జరిగింది. మహిళలకు ప్రతి పరిశ్రమలో ఇలాంటి సందర్భాలు ఎదురవుతూనే ఉంటాయి. నా వ్యాఖ్యలను ఎందుకు తప్పుగా అర్థం చేసుకున్నారో తెలియడం లేదు. నన్ను ఇబ్బందిపెట్టిన వ్యక్తి ఒక చిన్నస్థాయి క్యాస్టింగ్ ఏజెంట్ లేదా నిర్మాత అయి ఉండొచ్చు. అంతేకానీ, ఆ పరిశ్రమ మొత్తాన్ని నిందించడం నా ఉద్దేశం కాదు" అని ఆమె స్పష్టతనిచ్చారు.



2015లో విడుదలైన 'నువ్వు నేను ఒకటవుదాం' అనే తెలుగు సినిమా కోసం ఫాతిమా వర్క్ చేశారు. ఈ సినిమా తర్వాత ఆమె 'దంగల్'లో భాగమై గుర్తింపు తెచ్చుకున్నారు. ఈ ఏడాది ఆరంభంలో ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న ఆమె దక్షిణాదిలో వర్క్ చేయడంపై మాట్లాడారు. ఈ పరిశ్రమలో తనకు ఎదురైన చేదు అనుభవాలను బయటపెట్టారు. "దక్షిణాదిలో సినిమాలు చేస్తున్న రోజుల్లో ఒక క్యాస్టింగ్ ఏజెంట్ నాతో ఇబ్బందికరంగా ప్రవర్తించాడు. సినిమా కోసం ఏం చేయడానికైనా సిద్ధమేనా అని అడిగాడు. అతడి మాటల్లోని ద్వంద్వార్థం మొదట నాకు అర్థం కాలేదు. పాత్ర కోసం ఎంతయినా కష్టపడతానని చెప్పా. కానీ, ఆ వ్యక్తి మాత్రం అదే మాటను పదేపదే అడిగాడు. దాంతో అతడి మాటల్లోని అర్థాన్ని గ్రహించా. హైదరాబాద్‌లో మరో సంఘటనను ఎదుర్కొన్నాను. అక్కడ కొంతమంది నిర్మాతలు హీరోయిన్స్‌తో క్యాస్టింగ్ కౌచ్ గురించి ఓపెన్‌గా మాట్లాడుతుంటారు" అని ఆమె చెప్పారు.

# భావోద్వేగాలే 'కుబేర' బలం

"కుబేర' చాలా విభిన్నమైన సినిమా. ప్రేక్షకులకు కచ్చితంగా ఓ కొత్త అనుభూతిని అందిస్తుంది" అంటున్నారు నిర్మాతలు సునీల్ నారంగ్, పుస్కర్ రామ్ మోహన్‌రావు. వీళ్లిద్దరి సంయుక్త నిర్మాణంలో ధనుష్, నాగార్జున, రష్మిక ప్రధాన పాత్రధారులుగా నటించిన చిత్రమే 'కుబేర'. శేఖర్ కమ్ముల తెరకెక్కించిన ఈ పాన్ ఇండియా సినిమా ఈనెల 20న థియేటర్లలోకి రానుంది. ఈ నేపథ్యంలోనే చిత్ర నిర్మాతలు గురువారం హైదరాబాద్‌లో విలేకర్లతో చిత్ర విశేషాలు పంచుకున్నారు.



సునీల్ నారంగ్ మాట్లాడుతూ "శేఖర్ కమ్ముల మాకెంతో ఇష్టమైన దర్శకుడు. ఆయన 'లీడర్' సినిమా ఎప్పుడు చూసినా చాలా ఫ్రెష్‌గానే అనిపిస్తుంది. ఈసారి ఆయన మరింత భారీ తారాగణంతో ఈ 'కుబేర'ను తీర్చిదిద్దారు. ఇందులో ఉండే భావోద్వేగాలు తప్పకుండా అందరికీ కనెక్ట్ అవుతాయి. ఈ చిత్రాన్ని చాలా వరకు రియల్ లొకేషన్లలోనే షూట్ చేశాం. ముంబయిలోని స్లమ్స్, డంపింగ్ యార్డుల్లో చిత్రీకరణ జరిపాం. అలాగే రద్దీగా ఉండే వీధుల్లో షూట్ చేశాం. ఇదంతా చాలా సవాల్‌గా అనిపించింది. మాకు నాగార్జునతో సినిమా చేయాలని ఎప్పట్నుంచో ఉండేది. ఈ కథలో ఆయన చేసిన పాత్రలో మరొకర్ని ఊహించుకోలేం. త్వరలో శేఖర్ కమ్ములతో మరో సినిమా చేయనున్నాం" అని చెప్పారు.

"ప్రపంచంలోనే అత్యంత ధనవంతుడైన వ్యక్తికి.. వీధుల్లో జీవించే ఓ అతి పేదవాడికి మధ్య జరిగే సంఘర్షణే ఈ చిత్ర ప్రధాన ఇతివృత్తం. ఇందులో హవాలా, మనీలాండరింగ్ తదితర అంశాలు మిళితమై ఉంటాయి. దీంట్లో నటులు ఎక్కడా కనిపించరు. కేవలం పాత్రలు మాత్రమే కనిపిస్తాయి. ఈ చిత్రాన్ని మేము ప్రపంచవ్యాప్తంగా దాదాపు 1600 స్క్రీన్లలో విడుదల చేయనున్నాం. తప్పకుండా అద్భుతమైన ఓపెనింగ్స్ వస్తాయనే నమ్మకముంది" అని చెప్పారు పుస్కర్ రామ్ మోహన్‌రావు.

# అందరికీ చేరువయ్యేలా గద్దర్ సినీ పురస్కారాల వేడుక

గద్దర్ సినీ పురస్కారాల ప్రదానోత్సవానికి చిత్ర పరిశ్రమకి చెందిన ప్రతి ఒక్కరూ హాజరై విజయవంతం చేయాలని కోరారు తెలంగాణ ఎఫ్.డి.సి ఛైర్మన్, ప్రముఖ నిర్మాత దిల్‌రాజు తెలుగు సినిమాలు ప్రపంచవ్యాప్తంగా విడుదలవుతున్నాయని, అదే తరహాలోనే ఈ నెల 14న హైదరాబాద్‌లో జరగనున్న పురస్కార వేడుక అందరికీ చేరువయ్యేలా ఏర్పాట్లు చేసినట్టు చెప్పారు. గురువారం రాత్రి హైదరాబాద్‌లో ఎఫ్.డి.సి తరఫున విలేకర్ల సమావేశం ఏర్పాటు చేశారు. తెలంగాణ రాష్ట్ర సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి హాజరు కావాల్సి ఉన్నప్పటికీ, అహ్మదాబాద్ విమాన ప్రమాద ఘటన దృష్ట్యా ఆయన ఈ కార్యక్రమాన్ని రద్దు చేసుకున్నారు. ప్రమాద ఘటనపై విచారం వ్యక్తం చేస్తూ, మృతులకు సంతాపం ప్రకటించిన అనంతరం దిల్‌రాజు గద్దర్ సినీ పురస్కారాల వేడుకవివరాల్ని వెల్లడించారు.



"తెలుగు చిత్ర పరిశ్రమలో ప్రభుత్వం తరఫున 14 ఏళ్ల తర్వాత జరుగుతున్న పురస్కార వేడుక ఇది. విజయవంతం చేయాల్సిన బాధ్యత ఎఫ్.డి.సితోపాటు, చలన చిత్ర పరిశ్రమకూ ఉంది. 14న సాయంత్రం 6 గంటలకి వేడుక ప్రారంభం అవుతుంది. సమాచార, పౌర సంబంధాల శాఖ ఆధ్వర్యంలో ప్రత్యక్ష ప్రసారానికి సంబంధించి అన్ని ఏర్పాట్లు చేశాం. 2014 నుంచి 2023 వరకూ ప్రతి ఏడాది మూడు ఉత్తమ చిత్రాల్ని ఎంపిక చేశాం. ప్రతి చిత్రానికి సంబంధించిన హీరో, హీరోయిన్, దర్శకుడు, నిర్మాత... నలుగురూ పురస్కారాలు అందుకునేలా తొలిసారి ఏర్పాట్లు చేశాం.

Printed,Published and Owned by Kesaram Penta Reddy on behalf of Sri Muktheswara Publications, Printed at Sri Muktheswara Publications, D.No. 10-1-70/A, Lingojiguda, Opp. H.P Gas Agency, Karmanghat, Saroornagar ,RangaReddy( Dist.), Hyderabad - 500035, Telangana .Published at Plot No.43,Flat No.210,Raja Rjeswari APTS,HUDA Complex,Saroornagar,Ranga Reddy(Dist),Hyderabad.500035, Telangana
Tel: 040-24044446, Fax: 040-24054446, Cell: 9440265569 Email: bharathasakti@gmail.com, RNI No. APTEL/2006/17880, Editor: Kesaram Penta Reddy